వారం
గత వారం రోజుల్లో విశేషాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-2-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 11 పేజీలు: 14 వెల: 6.50

హైడ్రోజన్ రైలు
ట్రయల్ రన్‌కు సిద్ధం

మహారాష్ట్రలో పెరిగిన
జిబిఎస్ వైరస్ కేసులు

5లో

# వాట్సప్ సేవలు సక్సెస్

- త్వరలో 500 చేసే అవకాశం
- అన్ని ప్రభుత్వ సేవలు ఇక వాట్సప్‌లోనే
- కేవలం వారం రోజుల్లో 2,64,555 లావాదేవీలు
- అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు తమ వద్దకు వచ్చినప్పుడు వారి బాధలు, సమస్యల గురించి అధికారులు, సిబ్బంది ఓపిగ్గా వినాలని అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సచివాలయంలో ప్రభుత్వ కార్యదర్శులు, మంత్రులతో సిఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో తొలి,మలి దశలుగా సమీక్షలు జరిగాయి. పబ్లిక్ పెర్‌సెప్షన్‌పై సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాంశు శుక్లా ప్రజెంటేషన్ ఇచ్చారు. దీనిపైన సిఎం స్పందిస్తూ ప్రభుత్వంలో కొంతమంది అధికారులు, సిబ్బంది ప్రజలతో ప్రవర్తించే తీరు వల్ల చెడ్డ పేరు వస్తోందన్నారు. పింఛన్ల పంపిణీకి మనం రెండు రోజులు సమయం పెట్టుకున్నామని, అయితే పింఛన్ల పంపిణీలో కొంతమంది లబ్దిదారులతో దురుసుగా ప్రవర్తించడం, దబాయించడం లాంటి ఫిర్యాదులు తమ దృష్టికి వస్తున్నాయని, దీనివల్ల మనం మంచి చేస్తున్నా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే అవకాశముందన్నారు. ముందు మన ప్రవర్తనలో మార్పు రావాలన్నారు. మనందరం ప్రజలకు జావాబుదారీ అనేది గుర్తుంచుకోవాలని తెలిపారు.

మనం ప్రజలకు సేవ చేయడానికున్నామనే భావన మనలో ఉన్నప్పుడు ప్రజలతో మనం ప్రవర్తించే తీరు ఒకలా ఉంటుందని, అలా కాకుండా ఇక్కడ నాదే పెత్తనం అనే ధోరణితో ఉంటే మన ప్రవర్తన, సమస్యల పరిష్కరించే తీరే భిన్నంగా ఉంటుందన్నారు. మన వద్దకు వచ్చిన వారు తెచ్చిన సమస్యల్లో కొన్ని మనం పరిష్కరించేవి ఉంటాయి, కొన్ని మనం పరిష్కరించలేనివి కూడా ఉంటాయి, అయితే వాటిన్నిటికంటే ముందు ముందు ప్రజలు మన వద్దకు వచ్చినప్పుడు వారి బాధలు, వారి సమస్యలను ఓపిగ్గా వినడం ప్రధానమన్నారు. అధికారుల పనితీరు అంచనా వేయడంలో వారి ప్రవర్తన కూడా చాలా కీలకంగా ఉంటుందని, దీన్ని గుర్తుంచుకుని అందరూ పనిచేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనుల పట్ల ప్రజల్లో ఉన్న సంతృప్తిని మదింపు వేయడానికి ఒక వినూత్న పద్ధతిని అమలు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో బిగ్ డేటా వచ్చాక ఏ ఫంక్షనరీ ఏ విధంగా పని చేస్తున్నారని, లోపాలు ఎక్కడున్నాయనేది మనకు ఒక అంచనా వస్తుందన్నారు. మనందరం ప్రజలకు జవాబుదారి అనేది గుర్తుంచుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా, ప్రభుత్వ సేవలన్నీ కూడా వాట్సాప్‌లోనే అందుబాటులో ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ దిశగా అన్ని శాఖలు తమ బ్యాక్ ఎండ్ మెకానిజం సమర్థవంతంగా ఉండేలా చూసుకోవాలన్నారు.

మంత్రులు, కార్యదర్శుల సదస్సులో వాట్సాప్ గవర్నెన్స్‌పై ఇచ్చిన ప్రజెంటేషన్‌పైన సీఎం మాట్లాడుతూ అధికారులకు పలు మార్గదర్శకాలు చేశారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో ప్రస్తుతం ఇస్తున్న సేవల సంఖ్య పెంచాలన్నారు. ప్రస్తుతం 161 సేవలిస్తున్నామని, రాబోయే 45 రోజుల్లో 500 సేవలు కల్పించే అవకాశాన్ని పరిశీలించాలని, అలాగే రాబోయే మూడు లేదా ఆరు నెలల్లో ప్రభుత్వానికి సంబంధించిన అన్ని >>2



# భారత్‌లో ఇక ఎఐ విప్లవం

## డిజిటల్ రంగంలో మరింత ముందడుగు

ఎఐతో కొలువుల నష్టం అపోహ మాత్రమే

నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ

ప్యారిస్ ఎఐ సదస్సులో ప్రధాని మోడీ

**ప్యారిస్, ఫిబ్రవరి 11:** మానవాళి నిత్యజీవితంలో ఇపుడు కృత్రిమమేధ (ఎఐ) కీలకభూమిక పోషిస్తోందని ఎఐతో ఉన్న ప్రయోజనాలు అనేకమని, గ్లోబల్‌సౌత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మరింతగాప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రధానిమోడీ అన్నారు. ప్యారిస్‌లో జరిగిన కృత్రిమమేధ అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. అయితే ఎఐ ద్వారా కొలువుల నష్టం ఎక్కువ ఉన్నదన్న ఆరోపణలపైనా ఆయన స్పందిస్తూ ఈ సమస్యకు కూడా సత్వర పరిష్కారాలుచూపించాలని అన్నారు. మన వనరులను ఏకీకృతంచేసి ప్రతిభ, అభివృద్ధి, ఓపెన్‌సోర్స్ వ్యవస్థలను మరింత ప్రోత్సహించి నమ్మకం, పారదర్శకతను పెంపొందించాలని, నాణ్యతా ప్రమాణాలతో డేటా బేస్‌లను ఏర్పాటుచేయాలని ఆయన అన్నారు. అలాగేభద్రత, తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్‌లను సమూలంగా కట్టడిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రపంచదేశాలు ఈదిశగా ముమ్మర కృషిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారు. కృత్రిమమేధతో మిలియన్లకొద్దీ జనాభా జీవనశైలిని ఎలా మార్చగలమో అన్న విధానాలతో ముందుకుపోవాలని, ప్రత్యేకించి హెల్త్‌కేర్, విద్య, వ్యవసాయం, సైన్స్ రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం మరింతపెరగాలన్నారు. దీనివల్ల సుస్థిర లక్ష్యాల సాధనకు మరింత సులువవుతుందని మోడీ అన్నారు.

మానవాళికి సాంకేతికత మరింత ప్రభావవంతంగాను, వినియోగించేదిగా ఉండాలని స్థానిక వాతావరణానికి అనుగుణంగా సాంకేతికత అభివృద్ధిచెందాల్సిన అవసరం ఉందన్నారు. ఇపుడు ఎఐద్వారా కొలువలకు గండం అన్న భయాలను పారద్రోలాల్సిన అవసరం ఎంతో ఉందని, అయితే టెక్నాలజీ వచ్చిందని మాన్యువల్ పని విదానం ఎప్పుడూ అదశ్యంఅవుతుందని ఎప్పుడూ చరిత్రలో చెప్పలేదన్నారు. సమయానుకూలంగా ఉపాధి దోరణులు మారతాయని కొత్త వైవిధ్యభరితమైన ఉపాధి కనిపిస్తుందని అన్నారు.

ఉద్యోగాలకు గండిపడుతుందన్నఅపోహలపై మనం ఇపుడు దృష్టిసారించాలని, ఇందుకోసం నైపుణ్యాల పెంపుపై భారీగా పెట్టుబడులు పెట్టాలని ఉద్యోగుల్లో నైపుణ్యసామర్థ్యాలను పెంచేవిధంగా కృత్రిమ మేధ ఆధారిత సాంకేతికతను వారిలో అభివృద్ధి చేయాలన్నారు. మానవ మేధస్సు కవిత్వంనుంచి సంక్లిష్టమైన గణితాన్ని కూడా నైపుణ్యం సాయంతో వెంటనే పరిష్కరించగలుగుతుందని అన్నారు. ఇపుడు భారత్‌లో ఎఐ >>2

# 'ఏరోస్పేస్'లో భారీ పెట్టుబడులు

## నాలుగు ప్రముఖ కంపెనీలతో కుదిరిన ఎంఒయు

8వేలకు పైగా ఉపాధి అవకాశాలు

మంత్రి టిజి భరత్ సమక్షంలో ఒప్పందాలు



నాలుగు ప్రముఖ ఏరోస్పేస్, డిఫెన్స్ కంపెనీలతో ఎపి ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటున్న దృశ్యం

**విజయవాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తప్రతినిధి:** 2025 ఏరోఇండియా 2025లో నాలుగు ప్రముఖ ఏరోస్పేస్, డిఫెన్స్ కంపెనీలతో ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఇది రాష్ట్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసినట్లే అనిచెప్పారు. ఈ ఒప్పందాలు సమిష్టిగా రూ.2,458.84 కోట్ల పెట్టుబడిని సూచిస్తాయన్నారు. అంతేకాకుండా 8వేలకు పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశం ఉందన్నారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాల్లోకి ప్రవేశించే కంపెనీలలో సముద్ర రక్షణ మరియు మానవరహిత ఉపరితల వాహన సాంకేతికతలలో అగ్రగామి అయిన సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, రక్షణ తయారీలో కీలకమైన హెచ్ఎఫ్‌సిఎల్, స్పేస్ టెక్నాలజీ కాంపోనెంట్స్‌లో ప్రత్యేకత కలిగిన మీడియా మ్యాట్రిక్స్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ కంపెనీ ఉందన్నారు. సోమవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత బెంగుళూరులో పరిశ్రమలు వాణిజ్యం >>2

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దారుణ హత్య

## పెళ్లిచూపులకు వచ్చి బలైపోయిన యువకుడు

తెర్లాం మండలంలో విషాదం



కొనారి ప్రసాద్ (ఫైల్)

**తెర్లాం (ఉమ్మడి విజయనగరం జిల్లా) ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఉమ్మడి విజయనగరం జిల్లా తెర్లాం మండలంలోని నెమలాం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కొనారి ప్రసాద్ (28) సోమవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన కేవలం మండలంలోనే కాకుండా జిల్లా అంతా సంచలనం సృష్టించింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ప్రసాద్ బెంగుళూరులో బి.బి.ఎం కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. పెళ్లి చూపులు నిమిత్తం ప్రసాద్ ఈనెల 7వ తేదీన స్వగ్రామం వచ్చాడు. సోమవారం తన మామయ్య ఊరైన బూరిపేట వెళ్లి వస్తుండగా దుండగులు కర్రలతో కొట్టి, రోడ్డు పక్కన ఉన్న పిల్ల కాలువలో రాయికి తలను బలంగా మోది చంపేశారు. శవాన్ని ఎస్.బూర్జవలస నెమలాం రోడ్డులో పడేశారు. సమాచారం తెలుసుకున్న డిఎస్పీ భవ్య రెడ్డి, సీఐ నారాయణ >>2



# పసిడి మరింత పైపైకి

## 10 గ్రా. రూ. 80,600; కిలో వెండి లక్షపైనే

**ముంబయి, ఫిబ్రవరి 11:** ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ 25 శాతం సుంకాన్ని ప్రకటించిన తర్వాత ప్రపంచ మార్కెట్‌లో బంగారం ధరలు భారీగాపెరిగాయి. ముఖ్యంగా భారత్‌లో గోల్డ్‌రేట్ రికార్డుస్థాయికి చేరింది. బంగారం ధరల్లో పెరుగుదల ఇప్పటికీ ఆగడంలేదు. ముందురోజు 22 క్యారెట్ల బంగారం పదిగ్రాములుపై రూ.350 పెరిగితే మంగళవారం రూ.800లు పెరిగింది. అదే సమయంలో 24 క్యారెట్ల పదిగ్రాముల బంగారంపై వరుసగా ముందురోజు రూ.390, మంగళవారం రూ.870 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల పదిగ్రాముల బంగారం ధరలు రూ.80,600గా నిలిచింది. 24 క్యారెట్ల పదిగ్రాముల >>2



సాయి మనోజ్ఞ
గుత్తికొండ (ఆంధ్రప్రదేశ్)



బని బ్రతా మజీ
(తెలంగాణ)



ఆయుస్ సింఘాల్
(రాజస్థాన్)



ఓం ప్రకాశ్ బెహెరా
(రాజస్థాన్)

# జెఇఇ మెయిన్ టాప్-14లో ఇద్దరు తెలుగు విద్యార్థులు

## మొదటి విడత ఫలితాలు ప్రకటించిన ఎన్‌టిఎ

14 మందికి 100 పర్సంటైల్

ఏప్రిల్ 1 నుంచి రెండోవిడత ఫలితాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్-2025 మొదటి విడత ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తాచాటారు. మంగళవారం ప్రకటించిన మొదటి విడత జెఇఇ మెయిన్ ఫలితాల్లో తెలంగాణ నుంచి ఒక విద్యార్థి, ఆంధ్రప్రదేశ్ నుంచి విద్యార్థిని 100 పర్సంటైల్‌ను సాధించారు. మొత్తం 14 మంది 100 పర్సంటైల్ సాధించగా.. వారిలో ఇద్దరు తెలుగు రాష్ట్రాల నుంచి ఉన్నారు. తెలంగాణ నుంచి బనీ బ్రత మజీ 100 పర్సంటైల్ సాధించగా ఏపీ నుంచి గుత్తికొండ సాయి మనోజ్ఞ 100 పర్సంటైల్ సాధించారు. 100 పర్సంటైల్ సాధించిన వారిలో 5 మంది రాజస్థాన్ విద్యార్థులు ఉండగా.. ఇద్దరు ఉత్తర్ ప్రదేశ్, మరో ఇద్దరు ఢిల్లీకి చెందిన వారు ఉన్నారు. దేశ వ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ 1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. పరీక్షలకి 13,11,544 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 12,58,136 మంది (95.93శాతం) పరీక్షలకు హాజరైనట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. జేఈఈ మెయిన్ మొదటి విడత ఫలితాలను ఎన్‌టీఏ మంగళవారం విడుదల చేసింది.

దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ (మెయిన్) -2025) తొలి సెషన్ ఫలితాల్లో 14 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోర్‌తో సత్తా చాటారు. దేశవ్యాప్తంగా 13,11,544 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 4,43,622 బాలికలు కాగా.. 8,67,920 మంది బాలురు, ఇద్దరు థర్డ్ జెండర్ విద్యార్థులున్నారు. మొత్తం 12,58,136 మంది పరీక్షలకు హాజరుకాగా.. వారిలో బాలికలు 4,24,810 మంది, బాలురు >>2

# అన్ని ధ్రువపత్రాలు వాట్సప్‌లోనే..

## ఇక క్యూఆర్ కోడ్ సహిత రేషన్ కార్డులు: మంత్రి లోకేష్

**సచివాలయం,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు కావాల్సిన అన్నిరకాల దృవపత్రాలు పొందేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటి, ఆర్టీజీ శాఖమంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రజలకు సీమ్‌లెస్ సర్వీసులు అందజేయాలన్నదే తమ ఆశయమన్నారు. మంత్రులు,కార్యదర్శుల సదస్సులో భాగంగా ఆయన వాట్సాప్ గవర్నెన్స్ గురించి మాట్లాడారు. వాట్సాప్ గవర్నెన్స్ అనేది ప్రజలకు మనం కల్పిస్తున్న ఒక మంచి వేదికఅని దాన్ని మరింత ప్రజోపయోగంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు. వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయాలంటే ఆయా శాఖల సహకారం చాలా అవసరమన్నారు. సర్టిఫికేట్ల వెరిఫికేషన్ చాలా కీలక ప్రక్రియ అన్నారు. అధికారులు తమ శాఖల్లో ఈ దిశగా సాంకేతికపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వంలో అన్ని సేవలు ఆన్‌లైన్ చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. రేషన్‌కార్డులు మొదలు అన్నీకూడా ప్రజలకు చాలా సులభంగా ఆన్‌లైన్‌లోనే అందించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పౌరులకు డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని తద్వారా పౌరులు క్యూఆర్ కోడ్‌తోనే రేషన్ పొందే సదుపాయం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని,ప్రజల సంతృప్తి శాతాలను కూడా వాట్సాప్ ద్వారానే మదింపు వేసే అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. ఒక పౌరుడు ఒక ఆలయానికి వెళ్లాలనుకుంటే వాట్సాప్‌లోనే ఆలయంలో దర్శనం,ఆర్జితసేవలు పొందడం, వసతి పొందడం, ట్రాన్స్‌పోర్టేషన్ అన్నీ కూడా వాట్సాప్‌లో అనుసంధానమవ్వాలన్నారు. ఇవన్నీ చేయాలంటే ఆయాశాఖలు తమ ఐటివిభాగాలను సాంకేతికంగా మెరుగుపరచుకొని తమకు తగిన సహకారం అందివ్వాలని సూచించారు.

# 1/70 చట్టాన్ని తొలగించే ప్రసక్తి లేదు

## గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని మేము బలంగా నమ్ముతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గిరిజనులందరికి ప్రభుత్వం అన్ని విషయాల్లో అండగా ఉంటుందన్నారు,.ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్‌లో ఆయన గిరిజనుల >>2

# 'అన్నమయ్య'కు ఏదీ మోక్షం!

## గత ప్రభుత్వ హయాంలో రూ. 787 కోట్లతో ప్రాజెక్టు టెండర్లు.. పెండింగ్

ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి మూడేళ్లు దాటింది..

సిఎం, డిప్యూటీ సిఎం హామీలిచ్చినా లేని చలనం

కొత్త బడ్జెట్‌లోనైనా నిధుల కేటాయింపు జరిగేనా?



వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్ ఎర్త్ డ్యాం

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** పాలకుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారుతోంది. తమ పాలనలో పాలకులు ప్రాధాన్యత పనులపైనే దృష్టి పెడుతున్నారు. పాలకుల ప్రాధాన్యాలను ప్రత్యక్షంగా చూస్తున్న అధికారులు ప్రజల గొంతుకను వారు పడుతున్న కష్టాలను చెప్పేందుకు జంకుతున్నారు. అలాంటి కొవకు చెందినదేనేమో అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం అని అనిపిస్తోంది.

ఉమ్మడి కడప జిల్లా రాజంపేట మండలంలో బాదనగడ్డ వద్ద నిర్మించిన అన్నమయ్య ప్రాజెక్ట్ ఎర్త్ డ్యాం(మట్టి కట్ట) 19.11.2021న చెయ్యేరు నది(బాహుదా)కి భారీ వరదలు రావడంతో కొట్టుకు పోయింది. ఎర్త్ డ్యాం కొట్టుకు పోయిన ఘటనలో 40మంది జల సమాధికూడ అయ్యారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వరద బాధిత గ్రామాలను పరిశీలించేందుకు >>2



మంగళవారం ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం ప్రాంతానికి కోట్ల సంఖ్యలో పోటెత్తిన భక్తులు

# వాట్సప్ సేవలు సక్సెస్

>> సేవలు కూడా వాట్సాప్‌లోనే ప్రజలు పొందేలా యంత్రాంగం సన్నదం కావాలన్నారు. దీన్ని ఏ స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకెళ్లాలంటే ప్రభుత్వం నుంచి ఏదైనా ఒక బిల్లు రాలేదంటే ప్రజలు దాన్ని స్కాన్ చేసి లేదా దాని వివరాలను వాట్సాప్‌లో పొందుపరిస్తే దాన్ని పరిశీలించి మనం క్లియర్ చేసేంత స్థాయికి తీసుకెళ్లాలన్నారు. ప్రజలు తమకు ప్రభుత్వం నుంచి ఏ పని కావాలన్నా కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగే పద్ధతికి స్వస్తి పలికి, అసలు వాళ్ల ఏ కార్యాలయానికి రావాల్సిన అవసరమే లేకుండా కేవలం వాళ్ల చేతిలోని సెల్‌ఫోన్ ద్వారానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కావాల్సిన సేవలు పొందేలా చేయడమే తమ ఆశయమన్నారు. దీనికి అనుగుణంగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులు ఆర్టీసీ బస్సు జీపీఎస్ ట్రాకింగ్ కూడా తమ వాట్సాప్‌లోనే చూసుకునే సదుపాయం కల్పించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌లోకి టీటీడీ సేవలను కూడా తీసుకువస్తామని చెప్పారు. ఇవే కాకుండా అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రైల్వే టికెట్లు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులు పొందే సదుపాయం కల్పిస్తామన్నారు. సినిమా టికెట్లు కూడా వాట్సాప్ ద్వారా పొందే సదుపాయం కల్పించే అంశం కూడా పరిశీలించాలన్నారు. కేవలం ఇవే కాకుండా ప్రభుత్వం పనితీరుపై ప్రజాభిప్రాయాన్ని కూడా ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే సేకరించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను మనం విస్తృతంగా అమలు చేస్తున్న ఈ తరుణంలో కొంతమంది కావాలని విమర్శలు చేసేవారుంటారని, ఎక్కడా ఎలాంటి లోపాలకు తావివ్వకుండా ప్రతి శాఖ కూడా సైబర్ సెక్యూరిటీ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఐటీ శాఖ దీనిపైన ప్రత్యేకంగా పనిచేయాలన్నారు. వాట్సాప్‌లో క్యూ ఆర్ కోడ్, లేదా పౌరుల ఆధార్ అథంటికేషన్ కోరే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. ఫిబ్రవరి 4వ తేదీ నుంచి కేవలం వారం రోజుల్లోపే 2,64,555 లావాదేవీలు జరిగాయి. ఇందులో 41 శాతం (1,10,761) ఆర్థిక లావాదేవీలు, 43.1 శాతం (1,14,119) సమాచారం కొరకు ఉపయోగించారు. ఈ వారం రోజుల్లోనే వాట్సాప్ ద్వారా ప్రభుత్వ విభాగాలు, ఆయా సంస్థలు రూ.54.73 లక్షలు వసూలు అయ్యాయి. అత్యధికంగా విద్యాశాఖలో 82,938 ట్రాన్సాక్షన్స్ జరిగాయి. వాట్సాప్‌లో 85 శాతం ట్రాన్సాక్షన్స్ విజయవంతంగా పూర్తి అయ్యాయి. 35 శాతం సర్వర్ స్పీడు సమస్య కారణంగా విఫలమయ్యాయని ఆయా శాఖలు తమ సర్వర్ స్పీడు పెంచుకోవాలని ఆర్టీజీఎస్ సిఇఒ కె. దినేష్ కుమార్ కోరారు.
ప్రభుత్వ ఉద్యోగులకు నిరంతర శిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, మిషన్ కర్మయోగి చొరవను ముఖ్యమంత్రి వివరించారు. ఎపి నాలెడ్జ్ సొసైటీతో కలిసి పనిచేయడానికి సిబిసితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. కర్మ పాయింట్ సిస్టమ్ పనితీరు మూల్యాంకనానికి అనుసంధానించబడుతుంది మరియు గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ జ్ఞాన మార్పిడి కేంద్రంగా పనిచేస్తుంది. భవిష్యత్ రోడ్‌మ్యాప్‌లో శిక్షణా కార్యక్రమాల విస్తరణ మరియు డిజిటల్ లెర్నింగ్ చొరవలు ఉన్నాయి. భారత ప్రభుత్వం శిక్షణ కోసం బాహ్య వనరులను అందించడంతో పాటు, బాగా నిర్మాణాత్మకమైన దార్శనిక పత్రం మరియు కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. పరీక్ష ఆధారిత మూల్యాంకనాల కోసం ఆన్‌లైన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు మరియు అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. తెలుగు ప్రజలను భారతదేశంలో అత్యంత ధనవంతులుగా చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం దినచర్యగా కాకుండా వినూత్నంగా ఉండాలి మరియు అన్ని విభాగాలు దాని అమలుకు అనుగుణంగా ఉండాలన్నారు. ఇక ఈ కార్యదర్శుల సమావేశంలో భూగర్భ గనుల శాఖపై శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా జూన్ నెల నుంచి రాష్ట్రంలో అమలు చెస్తుండగా పూర్తి స్థాయిలో సెప్టెంబర్ నెల నుంచి అమలు చేస్తున్న తెలిపారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజలకు ఉచిత ఇసుకను అందుబాటులో ఉంచుతున్నట్టు చెప్పారు.
కొత్త రీచ్‌లను కూడా అందుబాటులోకి తెస్తున్నామని రీచ్ లలో కొత్తగా 15 శాతం రిజర్వేషన్లను వడ్డెర కులస్తులకు కేటాయించామని అన్నారు. రీచ్‌ల వద్ద సిసి కెమెరాలు ద్వారా పర్యవేక్షణతో పాటు గోదావరి, ఎన్టిఆర్ జిల్లాల్లో జిల్లా కలెక్టర్లు రాత్రి పూటి తనిఖీలు కూడా చేస్తున్నారన్నారు.వాట్సప్ ద్వారా సమీక్ష తోపాటు కృత్రిమ మేధను కూడా ఉపయోగించు కుంటున్నామని అన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు డ్రోన్ల ద్వారా సర్వేలు చేస్తున్నట్టు వివరించారు. 4 పాలసీ ద్వారా ఐటీ రంగాన్ని తీర్చిదిద్దుతున్నాం. విద్యార్థులకు 10వేల మందికి సాంకేతికతంగా శిక్షణ ఇప్పించాలని గమ్యంగా పెట్టుకున్నామని ఐసి కార్యదర్శి డా ఎన్ యువరాజ్ అన్నారు. డిజిటల్ భారత్ నిధి పథకం కింద 4జీ టవర్లను ఏర్పాటు చర్యలు తీసుకున్నామని, హెడిఎఫ్‌సీతో అంకుర పరిశ్రమలకు ఎంవోయు చేసుకున్నామని, 4 0 పాలసీ ద్వారా 2024-29 నాటికి 40వేల కోట్లు, లక్షల మంది ఉద్యోగాలు, ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలను రూపొందించుకున్నాం. ఎస్సీ, ఎస్టీలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు.

# ఇద్దరు తెలుగు విద్యార్థులు

>> 8,33,325 మంది థర్డ్ జెండర్ ఒకరు ఉన్నారు.
100 పర్సంటైల్ సాధించిన 14 మంది విద్యార్థుల వివరాలు..

1.ఆయుష్ సింఘాల్ (రాజస్థాన్)
2.కుశ్రగ గుప్త (కర్ణాటక)
3.దక్ష్ (ఢిల్లీ)
4.హర్ష్ ఝా (ఢిల్లీ)
5.రజిత్ గుప్తా (రాజస్థాన్)
6.శ్రేయస్ లోహియా (ఉత్తర ప్రదేశ్)
7.సాక్షం జిందాల్ (రాజస్థాన్)
8.సౌరవ్ (ఉత్తర ప్రదేశ్)
9.విశాద్ జైన్ (మహారాష్ట్ర)
10.అర్ణవ్ సింగ్ (రాజస్థాన్)
11.శివన్ వికాస్ తోష్నివాల్ (గుజరాత్)
12. సాయి మనోజ్ఞ గుత్తికొండ (ఆంధ్రప్రదేశ్)
13.ఓం ప్రకాశ్ బెహెరా (రాజస్థాన్)
14. బని బ్రతా మజీ (తెలంగాణ)

**ఏప్రిల్ 1 నుంచి 8 వరకు రెండో సెషన్..**

జేఈఈ మెయిన్-2025 మొదటి విడత పరీక్షలను జనవరి 22 నుంచి 29 వరకు పేపర్-1, జనవరి 30న పేపర్-2 పరీక్షలను నిర్వహించిన విషయం తెలిసిందే.
రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 8 వరకు జరగనున్నాయి. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలకు హాజరవుతారు. రెండు విడతల్లో సాధించిన ఉత్తమ స్కోర్ పరిగణలోకి తీసుకుని విద్యార్థులకు ఫైనల్ జేఈఈ మెయిన్ ర్యాంకులను కేటాయిస్తారు.
ఇప్పటికే జెఇఇ మెయిన్ రెండో విడతకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది.

# 'అన్నమయ్య'కు ఏదీ మోక్షం!

>> వచ్చినప్పుడు రెండేళ్లలో ప్రాజెక్టును పునర్నిర్మిస్తామని హామి ఇచ్చి వెళ్లారు. ఆ హామీ కూడ పరిశీలనకే రెండేళ్ల గడిచిపోయింది. గతంలో ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోవడం ఇతర దుర్ఘటనల నేపథ్యంలో ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించింది. ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం నిపుణుల కమిటీని నియమించింది. నిపుణుల కమిటీ సిఫారసులతో గత అనుభవాలు, దుర్ఘటనలను పరిగణలోకి తీసుకున్న ప్రాజెక్టు అధికారులు పలు డిజైన్లను రూపొందించారు. ఎర్త్ డ్యాం కొట్టుకుపోయే నాటికి ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యం 1.80లక్షల క్యూసెక్కులు. గత కొన్ని సీజన్లలో వచ్చిన వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకోని 5.60లక్షల క్యూసెక్కుల నీటి విడుదల సామర్థ్యంతో కాంక్రీట్ డ్యాం నిర్మించాలని డిజైన్ రూపొందించారు. అయితే ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత పలు మార్లు వచ్చిన వరద ఉధృతిని దృష్టిలో ఉంచుకొని అన్నమయ్య ప్రాజెక్టు నీటి విడుదల సామర్థ్యం 8.23లక్షల క్యూసెక్కులతో డిజైన్ చేయాలని కేంద్ర జల సంఘం సీడబ్ల్యూసి ఆదేశించింది. ఈ మేరకు అధికారులు అంచనాలు రూపొందించారు. ప్రస్తుతం ఉన్న 5గేట్లకు తోడు మరో 16గేట్లు నిర్మించి మరో స్పిల్ వే ఏర్పాటుచేసి చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు టెండర్లు పిలిచి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశారు. 2024మార్చిలో జరిగిన టెండర్లలో అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం పనులను హైదరాబాద్‌కు చెందిన రాఘవ ఇన్ ఫ్రా సంస్థ కైవసం చేసుకుంది. అగ్రిమెంట్ తదితర ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇన్వెస్టిగేషన్ కొన్ని పనులను చేపట్టారు. ప్రాజెక్టు పనులను పూర్తి స్థాయిలో ప్రారంభించేందుకు గుత్తేదారు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జగన్ సర్కార్ కూడ ప్రాజెక్టు పునర్నిర్మాణం పట్ల ఆసక్తి చూపలేదు. ఇంతలోపే ఎన్నికలు వచ్చే సరికి ప్రాజెక్టు పునర్నిర్మాణ ప్రక్రియ అడుగు పడకుండానే నిలిచిపోయింది. ఫలితంగా అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం పనులు ప్రారంభం కాకుండానే నిలిచిపోయాయి. ఎన్నికల సమయంలో రాజంపేట పర్యటనకు వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి సంబంధించి ప్రాజెక్టు అధికారులు రెండు డిజైన్ లను ఖరారు చేసి ఎంపిక కోసం ప్రభుత్వానికి పంపారు. అంతే కాకుండా ప్రాజెక్టు పునర్నిర్మాణానికి ముందే టెక్నికల్ అడ్వైజరీ కమిటిని ఏర్పాటు చేయాలని జల వనరుల శాఖ ఇంజనీరింగ్ చీఫ్ ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఈ నివేదికపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని తెలుస్తోంది. ఎందుకంటే ప్రభుత్వం స్పందించి ఉంటే కమిటీ ఏర్పాటుచేసి ఉండేది. ఇంతలోపే కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా జల వనరుల శాఖలో చేపట్టిన పనులు 25శాతం లోపు జరక్కుండా ఉండే వాటిని రద్దు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జీఓ కూడ జారీ అయింది. ఈ జీఓ పరిధిలోనే అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం కూడ ఉంది. ఎందుకంటే ఒక శాతం పని కూడ జరగకపోవడమే ఇందుకు కారణం. 25శాతం లోపు పనులు జరగని ప్రాజెక్టులను కూడ ఇంకా రద్దు చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలోనే ఉన్నట్లు సమాచారం. అందుకే ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీన్ని జలవనరుల శాఖ అధికారిక వర్గాలు కూడ ధృవీకరించాయి. ఈ నేపథ్యంలో గత ఏడాది డిసెంబర్ 4వ వారంలో రాష్ట్ర జలవనరు శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కడప జిల్లా పర్యటనకు వచ్చారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం, జనసేన నాయకులు కలిసి అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం పనులను ఎప్పుడు చేపడతారని మంత్రిని అడిగారు. దీనిపై స్పందించిన మంత్రి రామానాయుడు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి పూర్తి అయ్యే సరికి 4, 5 ఏళ్ల తక్కువ పట్టదని అంతవరకు రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా లోతట్టు ప్రాంత రైతాంగాన్ని కూడ దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా అన్నమయ్య ప్రాజెక్టును గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించడం జరిగిందని మరలా ఆ అవకాశం ఉంటుందా లేదా అనే విషయాన్ని కూడ పరిశీలిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు పనులపైను దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. వీటిన్నింటిని పరిశీలిస్తే కూటమి ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణంపై పునరాలోచనలో పడిందా అన్న అనుమానాలు కూడ వ్యక్తం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం ప్రయత్నించాలన్న ఆలోచన ప్రభుత్వం యోచిస్తోందా అన్న అభిప్రాయం కూడ వ్యక్తం అవుతోంది. ఏదిఏమైనా ఒక ప్రాజెక్టు కొట్టుకుపోతే మూడేళ్ల పూర్తి అయినా చలనం లేదంటే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలి. 22500ఎకరాల ఆయకట్టుకు నీరందించే ఒక ప్రాజెక్టు దీనావస్థ ఇది. కూటమి ప్రభుత్వం ఇకనైనా అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మిస్తుందా లేదా అనేది స్పష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రాజెక్టును పునర్నిర్మిస్తారనే ప్రజలు ఎంతో ఆశగా చూస్తున్నారు. ముఖ్యంగా 2025-26 బడ్జెట్‌లో అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి నిధులు కేటాయిస్తారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోతే ప్రాజెక్టు నిర్మాణం ఆటకెక్కినట్లేనని అనుమానాలు రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిలో కూటమి ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణంపై ఎలాంటి స్పష్టత ఇస్తుందో వేచి చూడాల్సిందే.

# మరింత పైపైకి

>> బంగారం రూ.97,930గా కొనసాగింది. అలాగే బులియన్ మార్కెట్‌లో వెండిధరలు కూడా భారీగానే ఉన్నాయి. కిలో వెండిధర లక్షరూపాయలు దాటేసింది. ఢిల్లీ, ముంబయి, బెంగళూరుల్లో మాత్రం 99,500గా ముందు రోజు కొనసాగింది. ప్రాంతాలవారీగా వెండి ధరల్లో మార్పులుంటున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధరలు పదిగ్రాములు హైదరాబాద్, విజయవాడల్లో 80,600 నమోదయింది. ముంబయి, బెంగళూరు, కోల్‌కత్తా, కేరళ, చెన్నైలలో కూడా ఇదేధరలు కొనసాగాయి. ఇక కిలో వెండిధరలు హైదరాబాద్‌లోమంగళవారం రూ.1,07,000కు చేరాయి. విజయవాడలో కూడా అవేధరలు కొనసాగాయి. చెన్నై, కేరళల్లో కూడా ఇవేధరలు కొనసాగాయి. అయితే బెంగళూరు, కోల్‌కత్తా, ఢిల్లీ,ముంబయిలలో మాత్రం 99,500గా నమోదయింది.

# దారుణ హత్య

>> రావు, స్థానిక ఎస్.ఐ సాగర్‌బాబు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. విజయనగరం నుంచి క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తెప్పించి దర్యాప్తును వేగవంతం చేశారు. కానీ మంగళవారం సాయంత్రం వరకూ ఎలాంటి ఆధారాలు దొరకలేదు. ఈ సంఘటనపై సిఐ. నారాయణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం బాడంగి సిహెచ్‌సికి తరలించారు. కాగా మృతుడికి తల్లి అప్పమ్మ, తండ్రి సన్యాసి, తమ్ముడు అచ్యుతరావు ఉన్నారు.

# ప్రసక్తి లేదు

>> సంక్షేమానికి సంబంధించి ఆయన పలు అంశాలు వెల్లడించారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచ దానికి మేము నిరంతరం పనిచేస్తున్నాం. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించాము.
ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తేవడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశాం. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యింది. దాని పునరుద్దర ణకు మేము కృషి చేస్తాము. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కుఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం మాకు ఏమాత్రం లేదు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అనవసరమైన అపోహలతో ఆందోళన చెంద వద్దని గిరిజన సోదరులను కోరుతున్నా. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని ప్రకటిస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 12-02-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి రా.7.23
ఆశ్లేష రా.7.34
వర్జ్యం : ఉ.8.20-ఉ.10.02
దు.ఉ.12.07-12.53
శుభసమయం : ఉ.9.30-10.30,
సా.5.30-7.00
రాహుకాలం - మ.12.00-1.30

## వారాఫలం

**మేషం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఇంటా బయటా అనుకూలం.

**వృషభం :** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. బంధువుల నుండి ఆహ్వానాలు.

**మిథునం:** సంఘంలో గౌరవం పొందుతారు. మానసిక ప్రశాంతత పొందుతారు,

**కర్కాటకం :** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు.

**సింహం:** ఆరోగ్యం పట్ల జాగ్రత్త చాలా అవసరం. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో నిరాశ పరుస్తాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**తుల :** గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలు పెరిగి సమర్థ వంతంగా నిర్వహిస్తారు. ధనలాభం.

**ధనుస్సు:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. ఆకస్మిక బదలీలు.

**మకరం:** ముఖ్యమైన పనులలో ఇబ్బందులు ఎదురైన సన్నిహితుల సాయం అందిస్తారు.

**కుంభం:** బంధువర్గం నుండి కీలక సమాచారం అందుకొంటారు. వాహన సౌఖ్యం.

**మీనం:** సంఘంలో గౌరవం పొందు తారు. పనులు వేగంగా పూర్తి చేస్తారు. బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



విదేశాంగమంత్రి జైశంకర్ మంగళవారం ప్యారిస్‌లో ఫ్రాన్స్ విదేశాంగమంత్రి జీన్ నోయెల్ బారట్‌తో భేటీ దృశ్యం

# వివిపిల భద్రత కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం

## 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు రాష్ట్ర హోం శాఖ ఆదేశం

**విజయవాడ, ఫిబ్రవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా వారి కోసం బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలో 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు రాష్ట్ర హోం శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే 10 టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్‌గా మార్చాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది.ఆంధ్రప్రదేశ్‌లోని కొందరు ముఖ్యులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వీఐపీలకు రక్షణగా ఈ వాహనాలు వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. 10 టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ ఫ్యాబ్రికేషన్ కోసం రూ. 9.20 కోట్లు కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది. రాష్ట్రంలో నిత్యం ఎక్కడో అక్కడ.. ఎప్పుడో అప్పుడు వీఐపీలు పర్యటిస్తున్నారు. అదీకాక.. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు రాష్ట్రానికి తరలి వస్తున్నారు. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వంలోని పెద్దలు సైతం తరచు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# భారత్‌లో ఎఐ విప్లవం

>> విప్లవం సాగుతున్నదన్నారు. ఇప్పటికే భారత్‌లో డిజిటల్ మౌలికవనరులనుపూర్తిస్థాయిలో ఏర్పాటుచేసామని, 140 కోట్ల ప్రజానీకానికి అతితక్కువ వ్యయంతోనే ఈ డిజిటల్ సౌకర్యాలు అందుతున్నాయని అన్నారు. బహిరంగంగాను, సులువుగా యాక్సెస్ అయ్యే నెట్‌వర్క్‌తో అందిస్తున్నట్లు తెలిపారు. మా ఆర్థికవ్యవస్థ, పాలనా సంస్కరణలు, ప్రజల జీవనశైలిలో పరివర్తనం వంటివి ఇపుడు సులువుగా అమలుచేయగలుగుతున్నామన్నారు. డిజిటల్ కామర్స్ నెట్‌వర్క్‌ను అన్ని వర్గాలకు చేరువచేయగలిగామని, ఇండియా నేషనల్ ఎఐ మిషన్ సాయంతో ఈకలలు సాకారంచేస్తున్నట్లు తెలిపారు. భారత్‌లో ఎఐ మిషన్ మంచికోసమే పనిచేస్తుందని భారత్‌లో ఇపుడు ఎఐ ఆధారిత టెక్నో లీగల్ పరిష్కారాలు, డేటా భద్రత వంటివాటినికూడా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారత్‌లో కొత్తగా ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యమోడల్‌ను ఎఐలో తీసుకువస్తున్నట్లు మోడీ తెలిపారు.భారత్‌లో కృత్రిమమేధ ప్రతి ఒక్కరికీ అనుసంధానం అయ్యేటట్లుగా ఎఐను పూర్తిస్థాయిలో అమలుకు కృషిచేస్తున్నామనిమోడీ చెప్పారు. ప్రధానిమోడీ ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లు ఈ సదస్సుకు ఇరువురూ అధ్యక్షత వహించారు. వివిధ ప్రభుత్వాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులు, చిన్న పెద్ద టెక్ కంపెనీల సిఇఒలు, విద్యారంగంలోని మేధావులు, స్వచ్ఛందసంఘాలు, కళాకారులు, పౌరసమాజం ప్రతినిధులు అనేక మంది హాజరు అయ్యారు.

# ప్రతి జిల్లా కేంద్రంలో బిసి భవన్‌లు

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో బిసి భవన్‌లు కట్టాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం ఇప్పటికే శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాలో భవన నిర్మాణాలు జరిగాయి. ఇక అన్ని జిల్లాల్లో బిసి భవన్లు కట్టాలని ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లాయి. ఈ భవన నిర్మాణాలకు అవసరమైన భూమి ఇతర సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే 240 కోట్ల రూపాలయ నిధులు అవసరం అవుతాయని అంచనా వేసింది. ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో నిర్మించే బిసి భవన్లలో బిసి సంఘాల సమావేశాలు ద్వాక్రా సంఘాల సమావేశాలు. ఇతర కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్దం చేస్తోందట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాగా బిసిలకు తమ ప్రభుత్వంలో సరైన అవకాశాలు సరైన న్యాయం జరుగుతుందని కూటమి నేతలు పలు సందర్భాల్లో వెల్లడించారు. దానికి అనుగుణంగా అన్ని జిల్లాల్లో బిసి భవనాలు నిర్మించాలనే నిర్ణయానికి వచ్చినట్టుగా తెలుస్తోంది.

# భారీ పెట్టుబడులు

>>మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి భరత్ సమక్షంలో అవగాహన ఒప్పందాలు అధికారికంగా జరిగాయి. ఈ వివరాలను ఏపీ సమాచార పౌరసంబంధాల శాఖ నేడు మీడియాకు విడుదల చేసింది.ఈ కార్యక్రమంలో డా. వి యువరాజ్, ప్రభుత్వ కార్యదర్శి, పరిశ్రమలు వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ శాఖ, ఐటిఇ సి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, మరియు భాగస్వామ్య సంస్థల నుండి సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ పెట్టుబడి భారతదేశంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ తయారీకి ప్రధాన గమ్యస్థానంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ నిబద్ధతను బలపరుస్తుంది. పెట్టుబడిదారులస్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు వ్యూహాత్మక స్థానంతో, రాష్ట్రం ప్రపంచ మరియు దేశీయ పరిశ్రమ నాయకులను ఆకర్షిస్తూనే ఉంది. ఈ సహకారాలు సాంకేతిక పురోగతులను మరింత ముందుకు తీసుకువెళతాయి, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయి మరియు బలమైన పారిశ్రామిక స్థావరాన్ని ఏర్పరుస్తాయి, భారతదేశం యొక్క ఏరోస్పేస్ మరియు రక్షణ వృద్ధి కథనంలో ఆంధ్రప్రదేశ్‌ను కీలకంగా ఉంచుతుంది.ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఏరో ఇండియా 2025లో ఆంధ్రప్రదేశ్ భారీ రక్షణ పెట్టుబడులను పొందిందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ రక్షణ తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ ప్రాజెక్టులు స్వదేశీ రక్షణ తయారీని పెంచుతాయన్నారు.



### జెఇఇ మెయిన్స్ ఫలితాలలో

# 'తిరుమల' విద్యార్థుల ప్రభంజనం

## ఇడబ్ల్యూఎస్ కోటాలో ఆల్ ఇండియా టాపర్ సాత్విక్

## తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనవరి నెలలో నిర్వహించిన జెఇఇ మెయిన్స్ సెషన్1 ఫలితాలలో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ లోని కాతేరు తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థి కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ జనరల్ ఈడబ్ల్యూఎస్ కోటాలో ఆల్ ఇండియా టాపర్‌గా నిలిచాడని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అకాడమీలోని నలుగురు విద్యార్థులు కోడూరి యశ్వంత్ రాజా,కోటిపల్లి యశ్వంత్ సాత్విక్, పాబోలు శరత్ సంతోష్,దువ్వు ఆశిష్ సాయి శ్రీకర్‌లకు 99.99 పర్సంటైల్ సాధించారన్నారు. నవులూరి ఆశ్రిత్ సాయి కంచుమర్తి ప్రణీత్,ఎన్ ఉదయ్ పవన్ 99.98 పర్సంటైల్ సాధించారని తెలిపారు. సుమారు 1000 మంది పైన విద్యార్థులు తమ పర్సంటైల్ స్కోర్లతో ఎన్ఐటి లేదా ఐఐటీలలో సీట్లు సాధించగలరని ఆయన తెలిపారు.అత్యుత్తమ స్కోర్లు సాధించిన విద్యార్థులను అకాడమిక్ డైరెక్టర్ జి సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి శ్రీహరి లతో కలిసి ఆయన అభినందించారు.

# రాష్ట్రంలో గ్రీనరీని అభివృద్ధి చేయాలి

## అటవీ మార్గంలో శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దు

### అటవీ శాఖ స్పెషల్ సిఎస్‌ను ఆదేశించిన సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఫిబ్రవరి 11,ప్రభాతవార్తప్రతినిధి:** అటవీమార్గం ద్వారా శ్రీశైలక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతు కూడా అటవీ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో సహ కరించాలని ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాల యంలో జరిగిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో భాగంగా అటవీ శాఖ ఈ ఆర్థిక సంవత్సరం జనవరి మాసంతానికి సాధించిన ప్రగతి,మిగిలిన రెండు మాసాల్లో అమలు పరచాల్సిన కార్యాచరణ ప్రణాళికను ఆశాఖ స్పెషల్ సిఎస్ జి.అనంత రాము ప్రజెంటేషన్ ఇచ్చారు. శైవ క్షేత్రాలు ఎక్కువగా అటవీ ప్రాంత పరిధిలోనే ఉన్నాయని, అటవీ మార్గం ద్వారా ఆ దేవాలయాలకు వెళ్లే భక్తులను అటవీ శాఖ అధికారులు ఇబ్బంది కలిగిస్తున్నారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు రాగా ఈ విషయంలో ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. భక్తులు ఎవరికీ ఇబ్బంది కలిగించడానికి వీలులేదని, అందుకు తగ్గట్టుగా తక్షణమే క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. కాలుష్యరహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు తగిన స్థాయిలో గ్రీనరీని పెంచాలని అటవీశాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని పలు నగరాలను, పట్టణాలను కాలుష్య రహితంగా తీర్చిదిద్దే విషయంలో పురపాలక పట్టణాభివృద్ధి శాఖ తగు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు అనుగుణంగా దేశం లోని పలు రాష్ట్రాలు కాలుష్య నియంత్రణకు అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీస్లను పరిగణలోకి తీసుకొని లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలన్నారు. అటవీ ప్రాంతాల్లో కాంటూర్ ట్రెంచెలను పెద్ద ఎత్తున నిర్మించేందుకు ఎన్ ఆర్ జి ఎస్ నిధులను వినియోగించు కోవాలన్నారు. రాష్ట్రం లో కొన్ని ప్రాంతాల్లో ఉన్న ఏనుగుల బెడదను నివారించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్ణాటక నుండి ఏనుగులను తీసుకొచ్చేందుకు ప్రత్యేకత చొరవ చూపుతు న్నారన్నారు. ఆ ప్రక్రియను వేగవంతం చేసే అంశంపై అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆదేశించారు.

# ప్రజాప్రతినిధులు దురుసు ప్రవర్తన విడనాడాలి: మంత్రి పార్థసారధి

## మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ ద్వారా వాయిస్ ఎనేబుల్డ్ సేవలు

### బెస్ట్ లాజిస్టిక్ హాబ్‌గా రాష్ట్రం అభివృద్ధి



**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047 కు సంబంధించి అన్ని శాఖల పనితీరు మెరుగుపర్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి కొలుసు పార్తసారథి తెలిపారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మంత్రి మీడియాకు వెల్లడించారు. ప్రజల పట్ల ప్రజాప్రతినిధులు దురుసు ప్రవర్తనతో ఉండకూడదని ఫిర్యాదుల వ్యవస్థ పని తీరు కూడా మెరుగుపడాలని సీఎం సూచించినట్లు చెప్పారు. మున్సిపల్ హోం, రెవెన్యూల్లో సమస్యలు ఎక్కువగా వస్తున్నాయి. పింఛను పంపిణీ, అన్న క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ గ్రూప్ ద్వారా కేంద్రం చేస్తున్నట్లు రాష్ట్రం కూడా 50 ప్రాజెక్టులను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. మనమిత్ర వాట్సప్ సేవలను మరింత విస్తృతం చేయాలన్నారు. భవిష్యత్తులో అన్ని శాఖల సేవలు వాట్సప్ ద్వారా అందించే యోచన చేయాలని సూచించారు. ఈ క్రమంలోనే వాట్సప్ గవర్నెన్స్ ద్వారా వాయిస్ ఎనెబుల్డ్ సేవలను కూడా ప్రారంభిస్తున్నాం అని మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి 'స్వర్ణ ఆంధ్ర 2047' విజన్‌ను అనుసరించి 15 వృద్ధి రేటును సాధించడానికి, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచే లక్ష్యంగా ఎటు వంటి చర్యలు చేపట్టాలో మేథోమధనాన్ని తీవ్రతరం చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆదేశించారన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల జిఎస్‌డిపి ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచాలనే లక్ష్యంతో 2025-26 బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా రూపొందించాలనిసూచించారన్నారు. తెలంగాణతో పోలిస్తే జిఎస్‌డిపిలో రూ. 87,000 కోట్ల లోటు ఉందని,కొనుగోలు శక్తిని పెంచాలని పేర్కొన్నారన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టుల సత్వర అమలుకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పీఎంజీ (ప్రాజెక్ట్ మానిటరింగ్‌గ్రూప్ ) విధానాన్ని రాష్ట్రంలోని అన్నిశాఖలు ఈనెలఖారులోగా అవలంబించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.

# కేంద్ర పథకాలతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి

## మంత్రి కందుల దుర్గేష్



మంగళవారం సచివాలయం నుండి కేంద్రమంత్రితో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

**సచివాలయం,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్,స్వదేశీ దర్శన్ 2.0,శాస్కి స్కీమ్‌ల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.మంగళవారం సచివాలయంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేం ద్రసింగ్ షెకావత్‌తో వీడియా కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు 60శాతం పూర్తయ్యాయని,అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్లు ప్రక్రియ పూర్తయిందన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా కొన్నాళ్ళు పనులు నిలిచిపోయాయని వివరించారు.స్వదేశ్ దర్శన్ 2.0క్రింద బొర్రా గుహలు-లంబసింగి ప్రాజెక్టులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని,గండికోట ఫోర్ట్‌కు సంబంధించిన టెండర్లు స్వీకరించామన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు అభివృద్ధి ప్రక్రియ ప్రస్తుతం టెండర్ దశలో ఉందని,స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయదలచిన నాగార్జునసాగర్, అహోబిలం,సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన ఆమోదించమని కేంద్రమంత్రిని అభ్యర్థించగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని తొలి విడత మంజూరైన నిధులను వినియోగించామని 2,3వ విడత నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.19సెప్టెంబర్ 2024న నెల్లూరు వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి సంబంధించిన ప్రతిపాదనను పరిశీలించాలని, మంగళగిరి,అరసవెల్లి దేవాలయాల ప్రతిపాదనలను ఆమోదించాలని కేంద్రమంత్రిని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తు

# కొత్త బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

## ఐఐటీ అభివృద్ధికి అదనపు నిధులు: రాజ్యసభలో వైఎస్సార్సీ ఎంపి మేడా రఘునాథరెడ్డి డిమాండ్



**రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** వైజాగ్ కేంద్రంగా ఏర్పాటు అయిన ఈస్ట్ కోస్ట్ రైల్వే లో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతిలో నూతనంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని వైసిపి రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనివల్ల రాయలసీమ ప్రాంతంలో రైల్వేకు భద్రత ఏర్పడిందని పేర్కొన్నారు. రాజ్యసభలో బడ్జెట్ పై జరిగిన సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ లో బాగా దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన కొత్త ఐఐటీల్లో తిరుపతి కూడా ఒకటి ఉందని దక్షిణాది రాష్ట్రాలకు ఇది ఎంతో కీలకమన్నారు. తిరుపతి ఐఐని అభివృద్ధి చేసేందుకు అదనంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐఐటీలో మోలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. రీసెర్చ్ అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. గరీబ్, యువ, అన్నదాత మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధిగా దేశం యొక్క అభివృద్ధి, పురోగతిని జరుపుకుంటున్నప్పటికీ, ప్రజాలపై ఆదాయపు పన్ను సంస్కరణలు, అద్దె సంక్షోభం తీవ్రమైందన్నారు. నేడు, భారతదేశం అద్దె సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అదనపు సెక్యూరిటీ డిపాజిట్‌తో చాలా మందికి ఆర్థిక ఇబ్బంది గురుగుతున్నారని వివరించారు.దేశంలో అద్దెలు ప్రతి సంవత్సరం 1215 పెరుగుతున్నాయన్నారు. అందువల్ల సరసమైన గృహాలను కనుగొనడం మధ్యతరగతి ప్రజలకు కష్టంగా మారుతోందన్నారు. మననగరాలు, మన రాష్ట్రం మినహాయింపు కాదన్నారు. అందువల్ల హౌసింగ్ యూనిట్ల మరింత నిర్మాణాన్ని అనుమతించడం, విస్తరించడం ద్వారా అద్దె ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# ఒకే కుటుంబంలో ముగ్గురు అదృశ్యం



**తిరుపతి,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ఒకే కుటుంబంలో ముగ్గురు వ్యక్తులు ఒక్కసారి కనిపించకుండా పోవడంతో తిరుపతిలో సంచలనంగా మారింది. అసలు ఆ ముగ్గురు కుటుంబసభ్యులు ఏమయ్యారు, ఎక్కడకు వెళ్ళారనేది చుట్టుపక్కల వాళ్ళు కూడా తెలుసుకోలేని ఆందోళనకరపరిస్థితి ఉంది. తిరుపతి నగరంలోని లక్ష్మీపురంలో నివాసముంటున్న వెంకటేశ్ భార్య సుహాసిని(45), కుమారుడు కిశోర్(26), కుమార్తె మునిప్రియ(21) ఉంటున్నారు. కుటుంబంలో ఆర్థికంగా సమస్యలు, గొడవలు తలెత్తేవి. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి కూడా భార్యా భర్తల మధ్య గొడవలు జరిగాయి. ఈ వివాదం చిలికిచిలికి పెద్దదికావడంతో మంగళవారం ఉదయం ఇంట్లోనుండి తల్లి, ఇద్దరు పిల్లలు వెళ్ళిపోయారు.

మధ్యాహ్నం ఇంటికి వచ్చిన వెంకటేశ్ సమాచారం తెలుసుకుని తిరుపతి ఈస్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈస్టు ఎస్ఐ బాలకృష్ణ కేసు నమోదు చేశారు. ఏకంగా కుటుంబమే కనిపించకపోవడంతో తిరుపతిలో సంచలనం రేకెత్తిస్తోంది.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసులో మలుపు

**విజయవాడ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కృష్ణా జిల్లా గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి కేసులో సోమవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఫిర్యాదుదారుడైన సత్వర్థన్ అనే వ్యక్తి విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరై తనకు ఈ కేసుతో సంబంధం లేదంటూ అఫిడవిట్ సమర్పించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తెదేపా కార్యాలయంలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న సత్యవర్ధన్ ఫిర్యాదు ఆధారంగా గన్నవరం పోలీసులు దాడి విషయమై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ ఎమ్మెల్యే వంశీ సహా 88 మందిని నిందితులుగా చేర్చారు. ఇప్పటికే 45 మంది వరకు అరెస్టయ్యారు. వంశీ సహా మరికొందరు బెయిల్ కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లగా కిందికోర్టునే ఆశ్రయించాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. దీంతో వారంతా ఇక్కడ పిటిషన్ల దాఖలు చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసుల న్యాయస్థానంలో సోమవారం వాటిపై వాదనలు ప్రారంభమయ్యాయి. ఇంతలో ఫిర్యాదుదారుడైన సత్యవర్ధన్ కోర్టుకు వచ్చి ,ఈ కేసుతో తనకు సంబంధం లేదని, ఆ సంఘటన జరిగిన సమయంలో తాను అక్కడ లేనని న్యాయాధికారి హిమబిందుకు వివరించారు. పోలీసులు బలవంతం చేశారని సాక్షిగా పిలిచి సంతకం చేయించుకున్నారని చెప్పారు. పోలీసుల నుంచి తనకు రక్షణ కల్పించాలని తాను కేసును ఉపసంహరించుకుంటున్నానని తెలిపారు. తన స్టేట్‌మెంట్‌ను వీడియో రికార్డు చేసి తీసుకొచ్చిన సీడీతోపాటు అఫిడవిట్ కోర్టులో సమర్పించారు.

# ఆర్టీసీ బస్సులో తండేల్ చిత్ర ప్రదర్శన

## విచారణకు ఆదేశించిన సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులో తండేల్ చిత్ర పైరసీ వీడియో ప్రదర్శన జరిగినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.ఈ అంశంపై విచారణ జరిపాలని, పైరసీ వీడియో అందించిన వారి మూలాలు గుర్తించి చర్యలు తీసుకోవాలని చలనచిత్ర నిర్మాతలు ప్రభుత్వానికి తెలిపారు. దీంతో ఆ సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తాజాగా దీనిపై విచారణకు ఆదేశించారు. ఈ ఘటనపై ఎంక్వైరీ చేసి పూర్తి వివరాలు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తండేల్ చిత్రం రిలీజ్ అయిన రెండు రోజుల్లోనే ఏపీఎస్ ఆర్టీసీ బస్సులో దీన్ని ప్రదర్శించడం చర్చనీయాంశమైంది. నిర్మాత బన్నీ వాసు స్పందిస్తూ ఈ ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో ఆ సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తాజాగా దీనిపై విచారణకు ఆదేశించారు. ఈ ఘటనపై ఎంక్వైరీ చేసి పూర్తి వివరాలు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తమ చిత్ర పైరసీని ఆర్టీసీ బస్సుల్లో ప్రదర్శించడం తీవ్రంగా బాధించిందని నిర్మాత అల్లు అరవింద్ వాపోయారు. ఈ విషయాన్ని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. కేబుల్ ఆపరేటర్లను కూడా హెచ్చరిస్తున్నామని తెలిపారు. తండేల్ సినిమా క్లిప్ ఒక్కటి ప్లే చేసినా కేసు పెడతామని హెచ్చరించారు. తండేల్‌ను పైరసీ చేస్తే 95732 25069 నంబర్‌కు మెసేజ్ చేయండని వివరించారు. సాక్ష్యాలుంటే కచ్చితంగా న్యాయపోరాటం చేస్తామని సూచించారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే ఎపి స్కాం పది రెట్లు పెద్దది

## పార్లమెంట్‌లో ప్రస్తావించిన అనకాపల్లి ఎంపి డాక్టర్ సి.ఎం రమేష్



**అనకాపల్లి , ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కాంకంటే ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన స్కాం పదిరెట్లు పెద్దదని, దీనిపై విచారణ జరపాలని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కోరారు. మంగళవారం లోకసభ జీరో అవర్లో ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశాన్ని పార్లమెంట్ లో అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సీఎం రమేష్ ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్లో 2019 వైయస్‌ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మద్యం దుకాణాలు ప్రైవేట్ నుండి ప్రభుత్వ మద్యం దుకాణాలుగా మార్చి వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. మద్యం దుకాణాల్లో వైయస్ ఆర్సీపీ హయాంలో కాంట్రాక్ట్ పద్ధతుల్లో ఉద్యోగస్తులను నియమించి ఐదేళ్ల కాలంలో దాదాపు ఒక లక్ష కోట్లు అమ్మకాలు జరిగితే మొత్తం నగదు రూపంలో తీసుకున్నారని ఒక్క రూపాయి కూడా డిజిటల్‌గా తీసుకోలేదు అన్నారు. ఢిల్లీ లో జరిగిన లిక్కర్‌స్కామ్ కంటే ఆంధ్రప్రదేశ్‌లో 10 రెట్ల పెద్ద స్కామ్ అని దాదాపు ముప్పై వేల కోట్ల రూపాయలు స్కామ్ జరిగిందని ఆరోపించారు. వైసీపీ హయాంలో మద్యం దుకాణలులో మద్యం అమ్మకాలు కేవలం నగదు రూపంలోనే మాత్రమే జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇన్ని కోట్ల రూపాయలు అమ్మకాలు లో ఒక్కటి కూడా డిజిటల్ గా లావాదేవీ జరిగిన దాఖలాలు లేవు అని కొన్ని వేల కోట్లు రూపాయలు దారి మళ్లించారని గత ప్రభుత్వం లో జరిగిన లిక్కర్ స్కాంపై విచారణ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మంగళవారాన్ని అప్పుల వారంగా మార్చిన ఘనత చంద్రబాబుదే

## వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త బ్యూరో :** కూటమి ప్రభుత్వం 9 నెలల పాలనలోనే రూ.1.26 లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చి ప్రతి మంగళవారం అప్పుల వారంగా మార్చిన ఘనత సీఎం చంద్ర బాబునాయుడుకి దక్కుతుందని అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అనంతపురం జిల్లా వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందన్నారు. ప్రతిదానికి రెడ్‌బుక్ పేరు వాడుతుంటారని, రైతులకు మద్దతు ధర ఇవ్వాలన్నది రెడ్ బుక్‌లో లేదా లోకేష్.. మీ తండ్రి చంద్రబాబుకు ఈ విషయంచెప్పలేదా అని వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. కూటమి పాలనలో రైతుల గురించి పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధర క్షేత్రస్థాయిలో రైతులకు దక్కడంలేదన్నారు. శనగ ధరగతంలో 8వేలు ఉంటే నేడు రూ. 5500లకు పడిపోయిందన్నారు. అదే విధంగా కందులు గతంలో రూ.10వేలు ఉంటే నేడు రూ.6300లకు,మొక్కజొన్న గతంలో రూ.6 వేలుఉంటే నేడురూ.2వేలకు పడిపోయిందన్నారు.మిరప పంట గతంలో రూ.30వేల వరకు ఉంటే నేడే రూ.5500లకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు.వేరుశనగకు 40 కెజిలకు ధర చెల్లించి 50 కేజీలు తీసుకెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం జిల్లా లోని ప్రజాప్రతినిధులు రైతు సమస్యలపైన సమీక్ష కూడా చేయకపోవడం దౌర్భాగ్య కరమన్నారు.

# తిరుమల సమాచారం



## శ్రీవారి అనుగ్రహంతో శుభాలు కలగాలి

**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వకస్వామి అనుగ్రహంతో అందరికీ శుభాలు కలగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ విజయసేనరెడ్డి, ఎమ్మెల్యే సునీతరెడ్డి, ఏపి సలహాదారుడు ఆర్‌పి ఠాకూరు, సినీనటుడు కార్తీక్, సినీనటి భువనేశ్వరి మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తోపులాటలేని క్యూలైన్ల నిర్వహణ

### సామాన్యుడికి సంతోష దర్శనమే లక్ష్యంగా వడివడిగా అడుగులు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజువారీగా తిరుమలకు 90వేలమంది వరకు భక్తులు చేరుకుంటున్నారు.సగంమందికి పైగా భక్తులు ఎంత త్వరగా దర్శనం చేసుకున్నామా, తిరిగి వెళ్ళిపోవాలనే ఆలోచనతోనే వస్తుంటారు. ఇంకొందరు ఇష్టదైవం దర్శనం కోసం కదా వచ్చాం ఆ స్వామివారిపై భక్తివిశ్వాసాలతో వైకుంఠం కంపార్టుమెంట్లులో సౌకర్యవంతంగా నిరీక్షణతోబాటు, క్యూలైన్లలో ప్రశాంతంగా ముందుకు కదలాలనేది వారిలో ప్రస్ఫుటమయ్యే అంశం. ఇవన్నీ ఇప్పుడు (భక్తుల ఆశయం)నిజం చేసేలా తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి, అధికారులు కార్మోనుఖులై పనిచేస్తున్నారు. దేవదేవుని దర్శనం కోసం తిరుమలకు వచ్చిన ప్రతి సామాన్యభక్తుడు కళ్ళారా ఆ వెంకన్నను దర్శించుకున్నామనే ఆనందం పొందుతుండటం అధికారులు చేపట్టిన మార్పులకు నిదర్శనంగా మారింది. అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వంస్వామి దర్శనం కోసం నిత్యంవస్తున్న లక్షమంది భక్తులకు తోపులాటలేని క్యూలైన్లనిర్వహణ దిశగా కార్యాచరణ అమలుచేసి,సంతోషంగా తిరుగుప్రయాణమయ్యేలా చూడటంలో టిటిడిఅదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పట్టుసాధించారనే తెలుస్తోంది. గత ఏడాది జులైలో తిరుమలేశుని భక్తుల సేవకు వచ్చిన ఆయన ఈ ఏడునెలల పాలనా కాలంలో మహద్వారం వద్ద నుండి ఆలయంలోపల బంగారువాకిలి వరకు భక్తులను సాఫీగా క్యూలో వెళ్ళేలా సిబ్బందికి చేసిన ప్రత్యేక సూచనలు సఫలీకృతమై, ఈ మధ్య ఎక్కడా కూడా తోపులాట,లాగడం వంటివి లేకుండా కదిలిపోతున్నారు. ఇంకా బంగారువాకిలిలో మహాలఘు దర్శనం విధానం అమలుపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారనేది ప్రస్ఫుటమవుతోంది. బంగారువాకిలిలో క్యూలైన్లో వస్తున్న భక్తులు గరుడాళ్వార్‌నుండి జయ విజయుల వరకు ముందుకు కదులుతున్నపుడు కూడా శ్రీవారిసేవకులు, ,టిటిడి సిబ్బంది గోవిందా కదలండి అనే మాట తప్ప చేయిఎత్తి లాగడం ,తోయడం వంటివి అంసదర్భం లేకుండా చూడటంలో ఆయన స్వీయపర్యవేక్షణ ఉందనేది తెలుస్తోంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా దేవుని దర్శనం కోసం వచ్చే వివిఐపిలకు హంగూ, ఆర్భాటం లేకుండా చూడాలని, అధికారులు కూడా భక్తులకు సేవచేయాలనే సూచనలు తూచ తప్పకుండా టిటిడి అధికారులు అమలు చేస్తున్నారు. ఇందుకు నిదర్శనమే ఆలయం లోపల భక్తులకు మహాలఘుదర్శనం చేయిస్తున్నా వారిలో అసంతృప్తి అనేది తెలియకుండా సంతోషంగా దేవుడ్ని చూశామనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న దర్శన విధానాల్లో తెల్లవారుజామున సుప్రభాతం, తోమాల,అర్చన సేవల తరువాత విఐపి బ్రేక్ దర్శనాలు మినహాయించి ఇక మిగిలిన ఆర్జితసేవల దర్శనాలు, సుపథం, ఆన్‌లైన్ ప్రత్యేక ప్రవేశదర్శనాలు, టైమ్‌స్లాట్ టోకెన్ దర్శనాలు ఇలా 50వేలమంది వరకు భక్తులకు మహాలఘులోనే ఆ వెంకన్న దర్శనం చేసుకుంటున్నారు.ఇలా ఎక్కడా కూడా తోపులాట లేకుండా భక్తులను కంపార్టుమెంట్లనుండి క్యూలైన్లలోనికి అనుమతించడం, ఆలయంలోనికి చేరుకుంటే సాఫీగా ముందుకు కదిలేలా చూస్తుండటం అదనపు ఇఒ వెంకయ్యచౌదరి అవగాహన, అనుభవం పనితీరుకు నిదర్శన మనేది అభిప్రాయం.

### తక్కువ సమయంలో దర్శనం చేయించేలా ప్లానింగ

దేశవిదేశాల నుండి ప్రతిరోజూ తిరుమలకు వస్తున్న లక్షమంది వరకు భక్తులకు వీలైనంత వరకు సంతోషకరమైన శ్రీవారి దర్శనం చేయించాలనేది ప్రస్తుత ధర్మకర్తల మండలి,టిటిడి అధికారుల ఆలోచన. సామాన్య భక్తులకు వీలైనంత తక్కువ సమయంలో స్వామివారి దర్శనం చేయించడం, సౌకర్యాలు కల్పించడంపైనే ప్రాధాన్యతగా నిర్ణయించారు. పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ముగ్గురూ సమన్వయంతో, అవగాహనతో ఆలయ అధికారులు డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వీయపర్యవేక్షణలో కార్యాచరణ అమలుచేస్తున్నారు. భక్తుల నుండి అభిప్రాయాలు సేకరిస్తూ ఏరోజుకారోజు దర్శనంలో మార్పులు చేస్తూ సామాన్యుడికి ఎంత త్వరగా స్వామివారిని వీక్షించే భాగ్యం కల్పించామనే అంచనాతో అదనపు ఇఒ చౌదరి కొంత సదభిప్రాయంతో ఉన్నారు. ఆలయం వెలుపల అదనపు క్యూలైన్ల లోగానీ, ఆలయంలోపల గానీ భక్తులకు ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం కలగకుండా చూడటంలో సఫలీకృతులవుతున్నారు. లడ్డూల నాణ్యత పెంపొందించడం, అన్నప్రసాదాలు రుచి శుచిగా ఉండటం అధికారుల నిరతంరం పర్యవేక్షణ ఫలితమే.ఇంకా రానున్న రోజుల్లో మరింత మెరుగైన దర్శనం, వసతి కల్పించడమే ఆయన ముందున్న లక్ష్యంగా తెలుస్తోంది.

# వైభవంగా శ్రీరామలింగేశ్వరుని కల్యాణోత్సవం



శ్రీరామలింగేశ్వరుని కల్యాణోత్సవం దృశ్యం

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ సమీపంలోని నందిగామ పట్టణంలో అత్యంత ప్రాచీన చరిత్ర కలగడంతో పాటు,మతాతీతంగా అలౌకిక ఆనందాన్ని పంచుతున్న పంచలింగ క్షేత్రంగా ప్రసిద్ధమైన స్వయంభు దేవాలయం శుఖ శ్యామలాంబ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మాఘ శుద్ధ చతుర్దశి సందర్భంగా స్వామివారికి కళ్యాణ మహోత్సవం అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. కల్యాణానికి ముందు స్వామివారి ఉత్సవ విగ్రహాలను నంది వాహనంపై ఊరేగిస్తూ ఎదురుకోలోత్స నిర్వహించారు. సర్వాంగ సుందరంగా వివిధ పూలతో అలంకరించిన కళ్యాణ మండపంలో పట్టు వస్త్రాలతో నుదుటిన బాసికతో బుగ్గన చుక్కతో స్వామి అమ్మవార్లను పెళ్లి పీటలు ఎక్కారు. సాక్షాత్తు శ్రీశైలం దేవస్థానంలో ఏ విధంగా స్వామి కళ్యాణం నిర్వహిస్తారో, అదేరీతిలో నందిగామ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణం నిర్వహించడం చాలా విశేషం. ఈ ఆలయంలో శివపార్వతుల కల్యాణానికి ఒక విశిష్టత ఉంటుంది. పెళ్ళి ఉత్సవాల అలంకరణల దగ్గర నుంచి పట్టణంలోని అన్ని సామాజిక,ఆధ్యాత్మిక భావాలోచన పరుల వారు చేస్తారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని కళ్యాణాన్ని తిలకించారు వేదమంత్రోచ్చారణ నడుమ మేళతాలలతో మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్థానాచార్యులు ముదిగొండ శశాంక్ మోళి శర్మ పర్యవేక్షణలో అర్చక స్వాములు దండిభట్ల బాలాస్వామి. యడవల్లి ప్రసాద్ కళ్యాణాన్ని జరిపించారు అయ్యప్ప సేవా సంఘం వారు స్వామివారికి పలు రకాల పూజా ద్రవ్యాలను సమర్పించారు భక్తులకి ప్రసాదాలను అందించారు.

కల్యాణ కార్యక్రమం అనంతరం అత్యంత వేడుకగా స్వామి,అమ్మవార్ల రధోత్సవం ఘనంగా జరిగింది.వేల సంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

వార్త


పరాజయం నుంచి గుణపాఠం నేర్చుకోవాలి, విజయాల నుంచి వినయం అలవర్చుకోవాలి.

-దిజ్రేలి

# సంక్షోభంలో యువజనం!

మేధస్సును పంచేవాడు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగాఎంతో కష్టపడి చదువుకున్న చదువులు జీవనోపాధికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడంలో పాలకపెద్దలు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దేశంలో కోట్లాదిమంది యువతీయువకులు నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. వారిలోఉత్సాహాన్ని నింపి జీవితం మీద ఆసక్తిని రేకెత్తించింది. కార్యోన్ముఖులను చేసేందుకు చర్యలు తీసుకోవాలనే విషయం పెద్దలకు తెలియంది కాదు. కానీ ఆవైపు అడుగులు పడడంలేదు. రాజకీయ నాయకులు ఎప్పుడూ రాబోయేఎన్నికల గూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల భవిష్యత్తు గురించి మదనపడుతుంటారు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతోశాస్త్ర, సాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభా సామర్థ్యాలతో విశ్వాంతరాళంపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తిపాత్ర అత్యంత కీలకమైందని మననేతలు ఎప్పుడూ వక్కాణిస్తూనే ఉంటారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తిప్రతిష్టలను ఇనుమడింప చేయాల్సిన పవిత్రబాధ్యత యువజన భుజస్కంధాలపైఉందని, సమాజాన్ని ముందుకునడిపేది, కొత్త మార్పులకు, జాతి వికాసానికి చేతులు కలిపి దోహదంచేసేది యువజనులేనన్న విషయాన్ని పదేపదే పెద్దలు సెలవిస్తుంటారు. కాగితాలపై కలాల విన్యాసంతో అవి సిద్ధించేవికావని, పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్దిఆర్థికంగా, సామాజికంగా సాంస్కృతికంగా యువజనులందరూ కలిసికట్టుగా కృషి చేస్తే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పదేపదే చెబుతుంటారు. అందుకోసం ప్రధానంగా యువజనుల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో సమగ్రమైన సత్వరచర్యలు చేపట్టలేకపోతున్నారు. దేశంలో ఒకరిద్దరు కాదు, కోట్లాది మంది విషయంలో చదువే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజినీరింగ్ విద్య అభ్యసించిన విద్యార్థులు ఎందరో పోలీసు,హోంగార్డు ఉద్యోగాలకు ప్రైవేట్‌వ్యాపార సంస్థల్లో క్లర్కులుగా చేరిపోతున్నారు. ఈ ఉద్యోగాలకోసం లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టేందుకు కూడా సిద్ధపడు తున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఈ ఆశల ఆరాటంలో దళారుల చేతుల్లో మోసపోయినవారెందరో ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగమనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే ఆ కుటుంబానికి ఆరోగ్యం, ఆర్థిక సెక్యూరిటీతోపాటు అన్ని సౌకర్యాలు లభిస్తాయనే ఆశలు పెరిగిపోయాయి. పోటీ తట్టుకోలేనంతగా విస్తరించింది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో దేశంలో కోట్లాదిమంది యువతీయువకులు కొట్టుమిట్టాడుతున్నారు. పోస్టుగ్రాడ్యుయేషన్ లాంటి ఉన్నత చదువులు పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీకూలీకి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఈపోటీ పరీక్షలకోసం నగరాలకు చేరుకొని అర్థాకలితో జీవనంగడుపుతూ చదవే జీవన్మరణసమస్యగా పోరాటం చేస్తున్న యువతీయువ కులుపడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. సంఘంలో తమకు ఒకస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏఆధారం లేక నిరుత్సాహం అర్థాకలితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడంలేదు. ఇప్పటివరకు మెడికల్,ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశీబాటపట్టేవారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకువెళ్లి తమవిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలుఅందించడానికి ఆరాటపడు తున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో ప్రపంచంలోనే భారతదేశం అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు అక్కడ పరిస్థితులు కూడా సానుకూలంగా లేవు. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండోసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత దాదాపు వలసవాదులపై యుద్ధమే ప్రకటించారు. వందమందికిపైగా అక్రమ వలసదారులంటూయువకులను సంకెళ్లు వేసిమరీ భారత్‌కు సైనికవిమానంలో పంపారు. ఇప్పుడు తాజాగా నిన్నటినుంచిబ్రిటన్‌లో కూడాఅలాంటి కార్యక్రమమే చేపట్టారు. ముఖ్యంగా ఒక పక్క చదువుకుంటూ ఖర్చుల కోసం పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్న అనేక మంది యువతీయువకుల పరిస్థితి అక్కడ ఆందోళనకరంగా ఉంది. ఇకప్రభుత్వం కల్పిస్తున్నస్వయం ఉపాధి కల్పన ఏ మేరకు అర్హులకు చేరుతున్నాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. అటు ఉద్యోగాలురాక, విదేశాల్లో అవకాశాలు మూసుకుపోయి స్వయం ఉపాధిపథకాలు కళ్లముందే అనర్హులపాలవుతుంటే నిరాశా నిస్పృహలకు లోనవుతూ ఆత్మహత్యలకుపాల్పడుతున్న వారుకూడా లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి.

ఇతరులలో మీరు ఎత్తిచూపే లోపాన్ని, మీలో కూడా లేకుండా చేసుకోవాలి. ఇతరుల లోపాలే మంచి గురువులు.



సిసిరో

నిస్వార్థత ఎంత అధికంగా ఉంటుందో, విజయం అంత అధికంగా లభిస్తుంది.



రోజర్

# పాలకులూ, ప్రతిపక్షాలూ ధోరణి మార్చుకోవాలి

*దేశంలో సమస్యల మాట అటుంచి సామరస్య ధోరణి కూడా కొరవడటం దురదృష్టకరం. గ్రామాలలో రచ్చబండలు ఎందుకంటే గ్రామపెద్దలు అక్కడ సమావేశమై సమస్యల అవగాహనతో అనునయ వాతావరణంలో సాధ్యమైనంతవరకూ గ్రామ ప్రజల హితవు కోసం ఏకపక్ష ధోరణితో కాకుండా, ఏకగ్రీవంగా పరిష్కారాలు సాధించటానికే! అదే ధోరణి ప్రజల వాణిని ప్రతిబింబించే పార్లమెంటులో ఎందుకు అవలంబించకూడదు. వ్యక్తులు, పార్టీల మధ్య ఉన్న రాజకీయ శత్రుత్వాలకు ప్రజలను బలిచేయకూడదు. ప్రగతిని దూరం చేసుకోకూడదు. ఎన్నికలు ఆయుధంగా ప్రజాస్వామ్య ప్రభుత్వాలను 76 యేళ్ల నుంచి విజయవంతంగా ఏర్పాటు చేసుకుంటున్న మనం, మన రాజకీయ నాయకులు ఈ చిన్న సత్యాన్ని ఎందుకు విస్మరిస్తున్నారు. పట్టువిడుపుల ధోరణి ఎందుకు ప్రదర్శించలేకపోతున్నారు. అందుకే రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేయాల్సిన అవసరం పార్టీలకూ పాలకులకూ ఏర్పడింది.*



రావులపాటి సీతారాంరావు

ఢిల్లీలో ఎన్‌డిఏ కూటమి మ్రోగించిన విజయదుందుభితో ఆమ్ ఆద్మీపార్టీ ఊడ్చిపెట్టుకొనిపోయింది. ప్రస్తుత ముఖ్యమంత్రి తప్ప హైప్రొఫైల్ కేజ్రీవాల్‌తోసహా అంతా మట్టికరవడం పోల్‌స్టర్స్ ఊహించి సర్వేలలో ప్రకటించినా, సర్వేలు ఎప్పుడు నిజమవుతాయో, ఎప్పుడు నవ్వులపాలవుతాయో తెలియని పరిస్థితి వల్ల, ఫలితాలు వెలువడే దాకా, నిజానికి ఎన్.డి.ఏ కూడా సందిగ్ధంలోనే ఉంది. బీహార్ ఎన్నికలలో కూడా ఎన్.డి.ఏ అధికారాన్ని జారిపోనివ్వదన్న అంచనాలతోనే ఉన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామాతో ప్రసిడెంట్ పాలన తథ్యమనిపిస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రంలోని పాలకులు మరింత ఉదారంగా ఉంటే బాగుంటుందని రాజకీయ పరిశీలకులు తలపండిన మేధావులు ఆశిస్తున్నారు. గెలుపు గుర్రాలు చేరాల్సిన చోటుకే చేరుకున్నాయి. కొన్నాళ్లు రాజకీయాలనూ గెలుపు గుర్రాలనూ కట్టేసి ఎన్నికలే ధ్యేయంగా భావించని రీతిలో దేశంలో సామరస్య ధోరణి నెలకొల్పటం అవసరం అని ప్రజలు భావిస్తున్నారు. లోక్‌సభలో, రాజ్యసభలో అంటే పార్లమెంటులో జరుగుతున్న డిబేట్లలో ముష్టియుద్ధాలే ముఖ్యస్థానాన్ని ఆక్రమించుకుంటున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల వాణిని ప్రతిబింబించే ప్రతినిధుల పాత్ర తృప్తికరంగా ఉంటేనే వారిని ఎన్నుకున్న ప్రజలు సంతోషపడి ఆ ప్రతినిధులను గుర్తించి మరోసారి పార్లమెంట్‌కు పంపటమో, లేని పక్షంలో కాదని వేరే ప్రతినిధులని ఎన్నుకోవటమో చేయగలరు. ఆ అవకాశాన్ని ఇటు పాలకవర్గం అటు ప్రతిపక్షాలూ ఏమాత్రం గుర్తించకుండా వీధిపోరాటాలను, నల్లాల దగ్గర తగాదాలను రెండు సభలలోనూ జ్ఞప్తికి తెచ్చే విధంగా డిబేట్లు నడుపుతున్నారేమో అన్న అనుమానం చాలా మంది విజ్ఞులకు కలుగుతున్నది. పార్లమెంటు సభ్యులుగా ఉన్న పాలకవర్గాన్ని, ప్రతిపక్షాలనూ ఎవర్నీ తప్పుపట్టలేము. రాజకీయ సంస్కృతి ఆ విధంగా రూపుదిద్దుకున్నప్పుడు విజ్ఞత ఉన్న కొద్దిమంది పార్లమెంట్ సభ్యులు మాత్రం ఏం చేయగలరు? 2014లో ప్రధాన మంత్రిగా అధికారంలోకి వచ్చిన మోడీ కొన్ని అద్భుతాలు చేయబట్టే ఇప్పటికీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారు. రాష్ట్రాలలో ఎన్.డి.ఏను అసెంబ్లీ ఎన్నికలలో గెలిపిస్తున్నారు. అంతర్జాతీయంగా భారతదేశాన్ని ఒక శక్తిగా ఆవిర్భవింపచేసే ప్రయత్నంలో అహర్నిశలూ కృషి చేస్తూనే ఉన్నారు. అయితే వారి శ్రమ అంతా ఏకాభిప్రాయం దిశగా సాగకుండా, తమ కూటమి అధికారంలో ఎల్లకాలమూ ఉండాలన్న రీతిలో సాగుతున్నదా అన్న విమర్శను తిప్పికొట్టే ప్రయత్నాలు చేయకపోవడంవల్ల రాజకీయ పార్టీలు అసహనానికి గురి అవుతున్నాయి. ఇలాంటి సందర్భాలలోనే గడిచిన కాలంలోని ప్రధాన మంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ, వాజ్‌పాయ్, పివి నర్సింహారావు లాంటి వారు ఎప్పటికప్పుడు పార్లమెంటులో అవకాశం దొరికినప్పుడల్లా అన్ని సమస్యలను సౌకల్యంగా చర్చించడానికి సమయం తీసుకొనేవారు. తమ పార్టీకి తిరుగులేని బలంఉన్నా, చిన్నాచితకా ప్రతిపక్షాలనూ, ప్రధాన ప్రతిపక్షాన్ని, సంఖ్యతో, బలంతో నిమిత్తం లేకుండా సద్విమర్శలను, సహేతుకతను, స్వీకరించటమేకాకుండా కావల్సిన నివారణలు అడిగినా, అడగకపోయినా ఇస్తూ అధికారం అంతా ప్రజల కోసం, పాలకులు ఉన్నది ప్రజలను సమదృష్టితో చూస్తూ వారి ప్రగతికి పాటుపడటం కోసమే అన్న స్పష్టమైన సంకేతాలన్నీ, సందేశాన్ని, పార్లమెంటును వేదికగా చేసుకొని ఇచ్చేవారు. కొన్ని సందర్భాలలో ఖండితంగా ఉండటమే కాకుండా ప్రతిపక్షాలను అవసరమైనప్పుడు ఎండకట్టడానికి ఎన్నడూ వెనుకాడకపోయేవారు! అలాంటి వాతావరణం ఇప్పుడు ప్రధానపార్టీ, అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ ఎందుకు కల్పించలేకపోతున్నది అన్న ప్రశ్నకు మేధావులూ,




విజ్ఞులు, ప్రజల్లో కూడా జవాబుదొరకక, చర్చల్లో ఎడతెగని రీతిలో నలుగుతున్నది. ఎన్.డి.ఏ ప్రభుత్వం, నాయకులు సబ్‌కావికాస్ లాంటి స్లోగన్లు సమయం దొరికినప్పుడల్లా వినిపిస్తున్నారు. కానీ ఆచరణలో ఆ దృక్పథంతో ముందుకు సాగటం లేదా అన్న అనుమానాన్ని కలిగిస్తున్నారు. అడ్డంగా పెరుగుతున్న ఆ మబ్బుతెరను తొలగించాల్సిన బాధ్యత నిస్సందేహంగా పాలకులదే. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలులేవనెత్తుతున్న విషయాలు, చేస్తున్న సద్విమర్శలకు సహేతుకంగా సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!చాలా కీలకమైన సంఘటనలు భారతదేశపు వలసదారులను సంకెళ్లతో అమెరికా బహిష్కరించి వారిని సంకెళ్లతో ఆర్మీ విమానాల్లో త్రిప్పి పంపటం ఎంతోమంది భారతీయుల హృదయాలను కలచివేసింది. వారి దేశంలో అది చట్టంకావచ్చు కానీ ఇతర దేశాలతో సరైన సంబంధాలు కొనసాగించడానికి మోడీని ముఖ్య స్నేహితుడిగా భావించే అధ్యక్షుడు ట్రంప్ కొంత సంయమనంతో కనీసం మనదేశంలో వారిని వదిలిపెట్టేటప్పుడయినా సంకెళ్లు లేకుండా చేర్చాల్సిందిపోయి కొత్తగా పదవిలోకి వచ్చానన్న అహంకారంతో అలాంటి రీతిలో ప్రవర్తించినప్పుడు ఆ సమస్య ప్రతిపక్షాలు లేవనెత్తినప్పుడు ఆ సమస్యకు సూటిగా సమాధానం ఇవ్వకుండా దాట వేయడం ఎంతవరకు సబబు? ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో జరిగిన ఘోరమైన తొక్కిసలాట దుర్ఘటనలో ఏదీ సరైన అవగాహనతో కూడిన సమాధానం? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన చర్చలో మనదేశం సాధిస్తున్న పురోగతి వివరాలు ఎక్కడ? ప్రభుత్వం బాధ్యత తీసుకున్న విధానం ఈ విషయాల్లో దేవాలయం లాంటి పార్లమెంటులో ప్రస్ఫుటంగా ప్రతిబింబించకపోవడం చాలా మందికి అసంతృప్తిని కలిగించిన మాట నిజం! రామ మోహన్ నాయుడు లాంటి కేంద్రమంత్రి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే తీరు డిబేట్లలో ప్రదర్శించే సంయమనం ముఖ్యంగా కొట్టొచ్చేట్లు కనపడే విషయ పరిజ్ఞానం పోల్చకూడదు కానీ చాలా మంది కేంద్రమంత్రుల్లో కనపడకపోవటం పార్లమెంటు ప్రొసీడింగ్స్ నిశితంగా పరిశీలించే వారికి అసంతృప్తినే మిగులుస్తున్నది. ప్రధాన మంత్రి ఏంచెప్పినా ప్రతిపక్షాలపై విమర్శలు చేసినా, ఘాటుదనం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అందుకే పైచేయి సాధించగలుగుతున్నారు. అయితే కొత్తగా ఎన్నికయిన ప్రియాంక గాంధీ, రాజకీయాల్లోని లోతును అనుభవంలోకి తెచ్చుకుంటున్న రాహుల్ గాంధీ, సుస్తీతో కాలం వెళ్లబుచ్చుతున్న తల్లి సోనియాల మీద వారువేస్తున్న విసుర్లు చాలా మందికి నచ్చకపోవచ్చు. కానీ లోక్‌సభ నాయకుడిగా డిబేట్లలో ఆధిపత్యాన్ని ప్రదర్శించే విధానాన్ని మాత్రం తప్పుపట్టలేదు. సీరియస్‌నెస్‌ను ఆయుధంగా కాకుండా హాస్యాన్ని మాటల్లో జోడిస్తే మరింత రంజుకట్టే అవకాశం ఉంటుందేమో! ప్రతిపక్షాల మీద చేసే విమర్శలు, మాట విరుపులు, అర్థవంతంగా రూపుదిద్దుకొని మరింత గౌరవాన్ని పాలకవర్గానికి దక్కిస్తాయి. అయితే పార్లమెంట్ డిబేట్లల్లో ప్రెసిడెంట్ ద్రౌపది ముర్మును లాగటం ప్రతిపక్షాలతోసహా ఎవరికీ శ్రేయస్కరం కానేకాదు! అన్నిటినీ మించి విదేశాంగ విధానం ఇంకా సమగ్ర స్పష్టత సమకూర్చుకున్నట్లు లేదు. రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్–అమెరికా వలసవాదుల సమస్య పట్ల అవలంబించిన పద్ధతులు మన విదేశాంగ విధానాన్ని సరైనరీతిలో స్పష్టపరచటం లేదని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. ఆ లోటుపాట్ల విమర్శ ఎంతవరకు సమంజసమో పూర్తి అవగాహన లేకుండా అంచనా వేయటం తగదు కానీ మన విదేశాంగ శాఖ విధానాల రూపకల్పనపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాల్సిన ఆవశ్యకతను ఎవరూ కాదనలేరు. దేశంలో సమస్యల మాట అటుంచి సామరస్య ధోరణి కూడా కొరవడటం దురదృష్టకరం.గ్రామాలలో రచ్చబండలు ఎందుకంటే గ్రామపెద్దలు అక్కడ సమావేశమై సమస్యల అవగాహనతో అనునయ వాతావరణంలో సాధ్యమైనంతవరకూ గ్రామ ప్రజల హితవు కోసం ఏకపక్ష ధోరణితో కాకుండా, ఏకగ్రీవంగా పరిష్కారాలు సాధించటానికే! అదే ధోరణి ప్రజల వాణిని ప్రతిబింబించే పార్లమెంటులో ఎందుకు అవలంబించకూడదు. వ్యక్తులు, పార్టీల మధ్య ఉన్న రాజకీయ శత్రుత్వాలకు ప్రజలను బలి చేయకూడదు. ప్రగతిని దూరం చేసుకోకూడదు. ఎన్నికలు ఆయుధంగా ప్రజాస్వామ్య ప్రభుత్వాలను 76 యేళ్ల నుంచి విజయవంతంగా ఏర్పాటు చేసుకుంటున్న మనం, మన రాజకీయ నాయకులు ఈ చిన్న సత్యాన్ని ఎందుకు విస్మరిస్తున్నారు. పట్టువిడుపుల ధోరణి ఎందుకు ప్రదర్శించలేకపోతున్నారు. అందుకే రాజకీయాలను ఎన్నికల వరకే పరిమితం చేయాల్సిన అవసరం పార్టీలకూ పాలకులకూ ఏర్పడింది. ●

# స్మార్ట్ ఆలోచనలతో ఉత్పాదకతకు ఊతం!

బి. మధుపాళి

పన్నెండు ఫిబ్రవరి 1958న ఏర్పడిన జాతీయ ఉత్పాదకత కౌన్సిల్ (నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్)కు గుర్తుగా ప్రతి ఏటా 12 ఫిబ్రవరిన జాతీయ ఉత్పాదకత దినం (నేషనల్ ప్రొడక్టివిటీ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. వ్యక్తి నుంచి బడా పరిశ్రమల వరకు వారివారి ఉత్పాదకతను పెంచి పోషించడానికి అనునిత్యం కావలసిన నాణ్యతపైదృష్టి,ఆరోగ్యకర పోటీతత్వం, క్రియాశీలత, మానవ వనరుల అభివృద్ధి, విలక్షణ ఆవిష్కరణలు లేదా ఇన్నొవేషన్‌లకు ప్రోత్సహించి, పెద్దపీట వేస్తూ సుస్థిర దేశాభివృద్ధికి బాటలు వేయడాన్ని జాతీయ ఉత్పాదకత దినం వేదికలు ఉపయోగపడుతున్నాయి. ఆధునిక డిజిటల్ ఏఐయుగం అందిపుచ్చుకున్న శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సాంప్రదాయ పద్ధతులకు అవసరమైన సవరణలు చేసుకుంటూ ప్రగతి పరుగులు పెట్టించాలనే ఉద్దేశంతో జాతీయ ఉత్పాదకత దినం2025 ఇతివృత్తంగా ఆలోచనల నుంచి ప్రభావితం కావడం స్టార్టప్‌ల్లో పోటీతత్వం పెంచడానికి మేధోసంపత్తి పరిరక్షణ' అనే అంశాన్ని తీసుకున్నారు. జాతీయాభివృద్ధి పరుగులు పెట్టించడానికి మనలో ఉద్భవించిన విలక్షణ ఆలోచనలు, ఆవిష్కరణలను క్షేత్రస్థాయిలో ఆచరణలో పెట్టడం నేటి కనీస అవసరంగా మారిందని ఈ వేదికలు వివరిస్తున్నాయి. ఆర్థికాభివృద్ధి,ఆవిష్కరణలు, పరిశ్రమల్లో ఆరోగ్యకర పోటీతత్వం, దీర్ఘకాలిక విజయాలకు మేధోసంపత్తిని రక్షించుకోవడం, వినూత్న ఆలోచనలకు ఆజ్యంపోయడం లాంటివి సుసాధ్యం చేయడానికి వ్యక్తులు, మేధావులు, విద్యావేత్తలు,పాలసీ మేకర్స్,పరిశ్రమలు కృషి చేయడం అవసరమని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. జాతీయ ఉత్పాదకత దినం రోజున అంకురసంస్థలను ప్రోత్సహించడానికి పరిశ్రమల్లో లేదా కంపెనీల్లో కార్యశాలలు,వెబినార్లు, ఆన్‌లైన్ పోటీలు,హాకథాన్లు, కేసుస్టడీస్, సిఎస్ఆర్ చొరవ, ఐపిఆర్ రిజిస్ట్రేషన్లు, అర్హులకు అవార్డులు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఉత్పాదకత అంటే తక్కువసమయంలో ఎక్కువ ఉత్పత్తులు చేయడం మాత్రమేకాదని, మనం స్మార్ట్ ఆలోచనలను ఆచరణలో పెట్టడం, నవ్యఆలోచనలను ఆచరణలో పెట్టడం,భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని నూతన ఆవిష్కరణలకు ఆజ్యంపోయడం కొనసాగాలని గమనించాలి. ఈమార్గంలో ఔత్సాహికులు, విద్యార్థినీ విద్యార్థులు, ఉద్యోగులు, ఆవిష్కర్తలు, సృజనశీల మేధావులు తమతమ పరిధిలో ఉత్పాదకత పెంచడానికి కృషి చేయాలని భావించాలి. నేటి నవ్య ఆలోచనలు, ఆవిష్కరణలను సత్వరమే ఆచరణలో పెడుతూ, నేటి టెక్నాలజీ రేపు అవుట్‌డేట్ అవుతుందని గమనించి తమతమపరిధిలో ఉత్పాదకత పెంచడానికి అందరు కృషిచేస్తే ప్రపంచ దేశాల్లో స్టార్టప్‌ల హబ్‌గా భారతం గుర్తించబడుతుంది. ●

## ప్రజావాక్కు



### రుణయాప్‌లతో పెరుగుతున్న ఆత్మహత్యలు

**తెలుగురాష్ట్రాలలో** సులభలోన్ యాప్‌ల హవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువవడ్డీ,ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలో క్షణాలలో ఋణాల మంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈయాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు. మొబైల్‌ల ద్వారా కనీసం నిబంధనలు, షరతులు చదవకుండా అంగీకారం తెలపడంలోయువత మరీతొందరపాటు ప్రదర్శిస్తున్నారు. దీనినిఅలుసుగా చేసుకొని,ఋణాలను మంజూరు చేశాక, అసలువడ్డీ విధానాన్ని బయటకు తీసుకువచ్చి ఒక రూపాయికి నాలుగింతలు వసూలు చేస్తున్నారు. ఒకవేళ వడ్డీనీ సకాలంలో చెల్లించకపోతే, ఫోన్లుచేసిఅసభ్యకర, విచక్షణా రహిత సంభాషణలతో మనోవేదనకు గురిచేస్తున్నారు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### కఠిన చర్యలు తీసుకోవాలి!

మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములను ఆక్రమించిన వైనంపై విజిలెన్స్ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకోవాలని నివేదిక ఇచ్చారు. ఒక్క పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా చాలా మందిఅటవీ,ప్రభుత్వ భూములను ఆక్రమించారు. ప్రభుత్వం వద్ద అన్ని వివరాలున్నాయి. ఇంకా పత్రికల్లో పుంఖానుపుంఖాలుగా కథనాలు వస్తున్నాయి. ఉదాహరణకు పల్నాడు జిల్లాలో సరస్వతీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ అటవీ భూములను కైంకర్యం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు.అలాగే తీర ప్రాంతంలో, కొల్లేరు సరస్సులో భూములను ఆక్రమించి చేపల చెరువులుగా మార్చిన వైనాలు వెలుగు చూస్తున్నాయి.

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### బస్సులు నడపాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రం నుంచి తెలంగాణ బార్డర్ జిల్లాలో ఉన్న బస్సులను నడపాలి. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పట్టణాల నుంచి హైదరాబాద్‌కు బస్సులు నడుపుతున్నారు. బార్డర్ జిల్లాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లోని పలు పట్టణాలతో వైద్యసేవలు, ఇతర కార్యకలాపాలకొరకు ఆధారపడాల్సివస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ వారు బస్సులు నడిపితే చాలా బాగుంటుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### దద్దరిల్లిన దండకారణ్యం

దద్దరిల్లిన దండకారణ్యంమరో దహనకాండగా మారి31 మంది మావోయిస్టులు హతమయ్యారనే వార్త హృదయాన్ని కలచివేసింది.వీరు అడవుల బాటపట్టి తుపాకులను చేతబట్టి సాధించేదేమిటి. వారనుకుంటున్న రాజ్యం రాదు. దశాబ్దాలుగా వారు పోరాటంలో అసువులుబాస్తున్నారు. కొత్తవారు చేరుతున్నారు. ఎదురుదాడిలో చనిపోతున్నారు.దీనికి అంతం లేకుండా పోతున్నది. గడిచిన నలభైరోజులలో సుమారు80మంది మావోయిస్టులు మరణించారన్న వార్తకన్నవారికి కడుపుకోతగా మిగిలిపోతుంది.ఎన్కౌంటర్లలోరక్షకభటులుకూడా హతులవుతున్నారు. నక్సలైట్లనబడే మావోయిస్టులను జనజీవన స్రవంతిలోకి రమ్మని ప్రభుత్వాలు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నా వచ్చేదెంతమంది? వయసు మీదపడినవారో,అనారోగ్యం పాలైన వారో వచ్చి లొంగిపోతున్నారు. మావోయిస్టులు కూడా మనలాంటి మానవులే.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వారిని చూసైనా నేర్చుకోండి

**తెలంగాణలో** ఏదైనా పథకానికి అంకురార్పణ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నోటనుండి ఒక మాటరావడం బిఆర్ఎస్, బిజెపి నాయకులు రేవంత్‌రెడ్డిపై ఒంటికాలుపై లేవటం జరుగుతోంది. ప్రభుత్వం పని చేయడం, పథకాలు ప్రారంభించడమే తప్పు అన్నట్టుగా వారు మాట్లాడుతున్నారు. అసలు పథకం ఏమిటి? ఎలా ఉంది? ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అని ఆలోచించకుండా విమర్శిస్తున్నారు. అలాఅని అందరు ఇలా లేరు. బిజెపి సీనియర్ నాయకుడు మాజీ కేంద్ర మంత్రి విద్యాసాగర్‌రావు హైడ్రా ఏర్పాటు, మూసీ ప్రక్షాళన కోసం చర్యలు చేపట్టడం మంచిదేనని ముఖ్యమంత్రి ప్రశంసించారు.ఎవరైనా గాని మంచి పనులు చేస్తుంటే మెచ్చుకోవటం, ప్రోత్సహించడం ఉత్తమ సంస్కారం అనిపించుకుంటుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఆప్ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాలి

**ఆప్** ఓటమికి కారణాలు ఏమిటి?చీపురు పట్టి అవినీతిని ఊడ్చేస్తాం అని ప్రకటించినప్పుడు సామాన్య మధ్యతరగతి ప్రజలు నమ్మినారు. వారు కొంత ఆశాభావాన్ని వ్యక్తం చేసినారు. కానీ కాలం గడుస్తున్నా కొద్దీవ్యక్తి కేంద్ర రాజకీయాలు పెరిగిపోవడం స్వయంగా కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో చిక్కుకోవడం స్వాతి మాలివాల్ ఉదంతం తో ఆప్ ప్రతిష్ఠ దిగజారిపోయింది. ఆప్ పార్టీగాఅస్తిత్వంను నిలబెట్టుకోవడానికిప్రయత్నం చేయాలి.

-భారత అవినాష్,జనగామ

మన వివి ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# కొనసాగుతున్న విశాఖ ఉక్కు ఉద్యమం

రామ కిష్టయ్య సంగన భట్ల

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్దఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో,కేంద్రప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెర లేచి నాలుగేళ్లు అయింది. విశాఖ పట్టణంలో ఉక్కు పరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం. ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుండి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి.అమృత రావు, ప్రత్తి శేషయ్య లాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో భాగంగా 32మంది ప్రాణాలర్పించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ తెన్నేటి విశ్వనాథం నడిపిన ఉద్యమ ఫలితంగా, నాటి దేశ ప్రధాని ఇందిరాగాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పనున్నట్లు పార్లమెంటులో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000ఎకరాలను 1970లో దానం చేసారు. 1970 జూన్‌లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళికలు మొదలయ్యాయి. 1971 జనవరి 20న ఇందిరాగాంధీ చేత కర్మాగారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. 26వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10వేల కోట్ల రూపాయలతో 20ఎకరాల భూమినిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ.3897.28 కోట్ల అంచనాతో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురుకావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవడానికి 20 ఏళ్లు పట్టింది. పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సీఎం బ్రహ్మానంద రెడ్డికృషికి 1980లో ఇందిరాగాంధీ చొరవతోడై, ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుంజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్ కో సమగ్ర నివేదిక సమర్పించింది. కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల రూపకల్పనకై పూర్వపు రష్యా దేశంతో 1981 ఫిబ్రవరిలో ఒప్పందం కుదిరింది. 1982 జనవరిలో సెగ కొలిమి నిర్మాణానికి, ఉద్యోగస్తుల పట్టణానికి శంకుస్థాపన జరిగింది. 1982 ఫిబ్రవరిలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ ఏర్పడింది. ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్, భారతీయ ఉక్కు సంస్థ నుండి విడివడిగా గుర్తింపు పొందినది. వైజాగ్ స్టీల్‌గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశంలోని అత్యాధునికమైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీదారు. ఇది, విశాఖ పట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించబడింది. 1987డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్తయ్యింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభమైంది. అప్పటికి




నిర్మాణ వ్యయం రూ.9 వేలకోట్లకు చేరుకుంది. 1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహా రావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటి సారిగా రూ.50 కోట్ల నికరలాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేకపోవడంతో ఇతరసంస్థలపై ఆధార పడటంతో 1998–2000 సంIIలో ఖాయిలా పరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కుఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశవిదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80 శాతం,జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా దేశాలకు చేయబడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారత దేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6ఎం.టిగా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3ఎం.టికి పెంచే రూ. 8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి పాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదాపొందినది. కర్మాగారం విస్తరించి ఉన్నప్రాంతం, భారతదేశం, ఆసియా మైనర్‌లలోనే అతిపెద్దది. సంవత్సరానికి 21మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ, విశాఖ పట్నం స్టీల్‌ప్లాంట్ ముడి పదార్థాలకొరత, కొవిడ్ 19 మహమ్మారి,మార్కెట్ తిరోగమన కారణాల వల్ల 7.3మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి తగ్గింది. విశాఖస్టీల్ ప్లాంట్‌కు స్వంత ఇనుప ఖనిజం గనులు లేకపోవడంవల్ల ఏటావిశాఖ స్టీల్ సుమారు మూడు వేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చుచేస్తున్నది. టాటాస్టీల్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు స్వీయ ముడి సరుకు సమకూర్పులేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణలో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడి బొగ్గుసరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధారపడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణత్యాగంతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు సంస్థ నేడు ప్రైవేటుపరం కావడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. 'విశాఖ ఉక్కు ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కు అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్‌ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్‌ఆర్సీపీతో పాటు టీడీపీ, వామపక్షాలు గళమెత్తాయి. విశాఖస్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్ర ప్రభు త్వం ప్రయత్నాలను మూడేళ్ల కాలంగా ఎదిరిస్తూనే ఉన్నారు. నిరసన గళాలు ప్రకటిస్తూనే ఉన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం పేరిట అన్ని ప్రాంతాలలో అఖిల పక్ష సమావేశాలు, కోటిసంతకాల సేకరణ ఉద్యమాల లాంటివి నానాటికీ ఉధృతం అవుతున్నాయి. విశాఖఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పురుడు పోసుకుని, ఫిబ్రవరి 12వ తేదీనాటికి నాలుగేళ్ళు పూర్తయింది. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయం వాపసు తీసుకోవాలని, తీసుకునే వరకూ దీర్ఘకాలిక పోరాటం కొనసాగుతుందని ఆందోళన కారులు స్పష్టం చేస్తున్నారు. ●

12-2Pg5.qxd:12-2Pg5.qxd 1/1/02 6:06 AM Page 1



# హైడ్రోజెన్‌రైలు ట్రయల్ రన్‌కు సిద్ధం




## రాజ్యసభలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** భారత్‌లో అత్యాధునిక హైడ్రోజెన్ రైళ్లను త్వరలోనే ప్రవేశపెడుతున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. రాజ్య సభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ప్రపంచదేశాల్లో ఈ రైళ్ల ఇంజిన్లు 500 నుంచి 600 అశ్వికశక్తితో మాత్రమే ఉంటాయని భారత రైల్వేల హైడ్రోజెన్ రైళ్ల ఇంజిన్లు మాత్రం 1200 అశ్వికశక్తితో ఉన్నాయని అన్నారు. రైలు ప్రపంచంలోనే అత్యంత పొడవయిన రైలుగా వస్తోందని రైల్వే మంత్రి వెల్లడించారు. రైలు పొడవుతోపాటు సాంకేతికగా అభివృద్ధిచేసామన్నారు. హైడ్రోజెన్ రైలు ప్రగతిపై ఎంపి అజిత్‌కుమార్ భూయాన్ ఆడినిప్రశ్నకు రైల్వే మంత్రి సమాధానం ఇచ్చారు. రైలుతోపాటు హైడ్రోజెన్‌ను తిరిగి నింపేందుకు ఇంటిగ్రేటెడ్ హైడ్రోజెన్ ఉత్పత్తినిల్వ పంపిణీ సౌకర్యాన్ని రూపొందించినట్లు వెల్లడించారు.

డీజిల్ ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ ర్యాక్‌లపై హైడ్రోజెన్ ఇంధన కణాల రెట్రోఫిట్మెంట్‌ద్వారా ఈరైలును తయారుచేస్తున్నారు. రైల్వే రీసెర్చి డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ స్పెసిఫి కేషన్లు సిద్ధంచేసింది. హైడ్రోజెన్ రైలు స్టేటస్‌పై ఎంపి అజిత్‌కుమార్‌భూయాన్‌అడిగిన ప్రశ్నకు ఆయన రైల్వే మంత్రి సమాధానం చెప్పారు. హైడ్రోజెన్‌ను తిరిగి నింపేందుకు అదనపు సౌకర్యాలు పెంపొందించామన్నారు. ఇందుకు అవసరమైన ఆమోదంకోసం పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ పెసోను అభ్య ర్థించామన్నారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరు లైన క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు భారతీయ రైల్వే తీసుకున్న కీలకమైన చొరవ అని అన్నారు. ఇప్పటివరకూ కేవలం నాలుగుదేశాలుమాత్రమే హైడ్రోజెన్ రైళ్లనుప్రారంభించాయి. జర్మనీ,ఫ్రాన్స్, స్వీడన్ చైనాలు ప్రారంభించాయని, ఇపుడు ఐదోదేశంగా భారత్ నిలుస్తుందన్నారు. అంతేకాకుండా ఈ ఐదు దేశాలలోని ఇంజన్ల సామర్థ్యం కంటే భారత్ ఇంజిన్ల సామర్థ్యం ఎక్కువ ఉంటుందని అన్నారు.

ప్రస్తుతం ఈరైలు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారవుతున్నదని త్వరలోనే ట్రయల్ ఆపరేషన్‌కు తీసుకువస్తున్నట్లు తెలి పారు. హైడ్రోజెన్ అనేది పూర్తిగా కాలుష్య రహితమని, రైలు ఇంజిన్‌ను భారత రైల్వేల పరిశోధన రూపకల్పన ప్రమాణాల సంస్థ పూర్తిగా దేశీయంగా నిర్మించిందని అన్నారు. భారత దేశపు మొట్టమొదటి హైడ్రోజెన్ రైలు జింద్ సోనెపట్ సెక్షన్‌లోని 89 కిలోమీటర్ల మార్గంలో ట్రయల్‌రన్ నిర్వహిస్తారన్నారు.



# మహారాష్ట్రలో 167కి పెరిగిన జిబిఎస్ వైరస్‌కేసులు

**ముంబయి, ఫిబ్రవరి 11:** మహారాష్ట్రలో గులియన్‌బారే సింర్రోమ్ (జిబిఎస్) కేసులు పెరుగుతున్నాయి. ప్రపంచ దేశాల్లో కరోనా సృష్టించిన కల్లోలం తర్వాత మళ్లీ ఈకొత్తపేరు ఇపుడు గడగడలాడిస్తోంది. ఏరోగం ఎంత విధ్వంసంచేస్తుందోనని హడలెత్తిపోతున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం జిబిఎస్ వ్యాప్తి అందోళన కలిగిస్తోంది మహారాష్ట్రలో ఈ జిబిఎస కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పట వరకూ రాష్ట్రంలో 192 గులియన్ బారే సింర్రోమ్ అనుమానిత కేసులు నమోదు అయ్యాయి. వాగిలో 167 కేసులు నిర్ధారణ అయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇక ఈ వైరస్ కారణంగా ఏడు మరణాలు కూడా నమోదయ్యాయి. అందులో ఒకరు జిబిఎస్ కారణంగానే మరణించినట్లు నిర్ధారణ అయింది. మిగిలిన ఆరు కేసులపై అనుమానాలు ఉన్నా యని అధికారులు చెపుతున్నారు. 167 కేసుల్లో పూణె కార్పొరేషన్‌పరిధిలో 39, ఇతర గ్రామాల నుంచి 91 పింప్రిచింద్వాడ్ మున్సిపల్ కార్పొ రేషన్ నుంచి 29, పూణె గ్రామీణప్రాంతంలో 25, ఇతర జిల్లాలనుంచి 8 కేసులు రికార్డ య్యాయి. ప్రస్తుతం 48మంది రోగులు ఐసి యులో చికిత్సపొందుతున్నారు. వారిలో 21 మంది వెంటిలేటర్లపై ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక చికిత్స అనంతరం సుమారు 91 మంది బాధితులు ఆసుపత్రులనుంచి డిశ్చార్జి అయినట్లు వెల్లడించారు. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో మహారాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభావితప్రాంతాల్లో నిఘాను పెంచి నివారణచర్యలు వేగవంతంచేసింది. పూణె కార్పొరేషన్, సింహగడ్ రోడ్డు లోని నాందేడ్ గ్రామం, ధయారి పరిసర ప్రాంతాల్లో 30 ప్రైవేటు నీటిసరఫరా ప్లాంట్లను సీజ్‌చేసింది. జిబిఎస్ వ్యక్తి రోగనిరోధక వ్యవస్థపై తీవ్ర స్థాయిలో దాడిచేస్తుంది. తద్వారా నాడీవ్యవస్థన ప్రభావితంచేస్తుంది. అందుకే దీన్ని ఆటో ఇమ్యూన్ సింర్రోమ్ అని అంటారు. వీటివల్ల బాధితుడిలోని నరాలు కండరాలు బలహీనంగా మారతాయి. వైరల్ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు సోకినవారు అలాంటి సమయంలో ఈ గులియన్ బారే సింర్రోమ్ బారినపడే ప్రమాదం ఉంది.

దీనివల్ల రోగి నాడీవ్యవస్థ నిర్వీర్యం అవుతుంది. పాదాలనుంచి మొదలై పైవరకూ ఈ సింర్రోమ్ పాకుతుంది. కాళ్లనుంచి శరీరంలోని ఒక్కోభాగం కదలిక లేకుండాపోతుంది. కండరాలు బలహీన మవుతాయి. భరించలేని నొప్పితో బాధపడ తారు. విపరీతమైన నిస్సత్తువ ఆవహిస్తుంది. ఎక్కువగా పురుషుల్లోనే ఈ సింర్రోమ్ కనిపి స్తుంది. అన్ని వయసులవారికి ఈ జిబిఎస్ ముప్పు పొంచి ఉంటుంది.

ప్రధానమైన లక్షణం అత్యంత నీరసంగా ఉంటుందని ఎన్ఐఎన్‌డిఎస్ సంస్థ ప్రకటిం చింది. తొలిదశలో మెట్లెక్కుతున్నా, నడుస్తున్నా కూడా విపరీతమైన నీరసం రావడాన్ని తొలిలక్షణంగా భావించవచ్చని వైద్యనిపుణులు చెపుతున్నారు.



# డబుల్‌ఇంజన్ సర్కారు డబుల్ తప్పిదాలే!

## యుపి తొక్కిసలాటపై ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** మహాకుంభ్ నిర్వహణలో యాజమాన్య లోపాలు అనేకం ఉన్నాయని, ఇప్పటికీ ఎంతమంది తొక్కిసలాటలో చనిపో యారన్న తుది గణాంకాలను విడుదలచేయలేక పోతోందని యుపి ప్రభుత్వంపై అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. డిజిటల్ వ్యవస్థలను అమలుచేస్తున్నామన్న ప్రభుత్వం తన సాంకేతి కతతో ఎంతమంది చనిపోయారో కూడా గుర్తించ లేకపోయిందని, ఎంతోభారీ ఎత్తున డిజిటైజేషన్ సాయంతో ప్రచారం చేసుకున్నదని తీరా వాస్త వాల్లోకి వెళ్లితే సమాచార లోపం కనిపిస్తోందని కన్నౌజ్ ఎంపి అఖిలేష్ అన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం డబుల్ తప్పిదాలు చేస్తోందని ఎద్దేవాచేసారు. కుంభ్‌లో మొదటిసారిగా భక్తులు 300 కిలోమీటర్లమేర ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకు పోయారని సరిహద్దులు సీల్‌చేసారని, ఇదేనా వికసిత్ భారత్ అంటే అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. కనీసం ట్రాఫిక్‌ను కూడా సరిచేయ లేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని భూమిపైనే ఏమీ చేయలేని ప్రభుత్వం ఇక చంద్రునిపై ఏంచేస్తుందని అఖిలేష్ ఎద్దేవాచేసారు. ఇపుడు ఆ డ్రోన్లు ఎక్కడ ఉన్నాయని డిజిటైజేషన్‌గురించి పెద్దఎత్తున ప్రచారంచేసుకుంటున్నామని, మహాకుంభ్‌లో ఆచూకీ గల్లంతయినవారు, చని పోయిన వారి తుదిగణాంకాలు కూడా విడుదల చేయలేని అదునాతన సాంకేతిక వ్యవస్థలో మనం ఉన్నామా అంటూ ఆయన మండి పడ్డారు. యుపిలో డబుల్ ఇంజన్‌ప్రభుత్వం ఉందని చెప్పుకుంటున్నారని, అయితే ఈ డబుల్ ఇంజన్ ప్రభుత్వం డబుల్ తప్పిదాలు చేయడంలో ఆరితేరిపోయిందని అన్నారు. ప్రతి12 ఏళ్లకోసారి ఈ మెగా కార్యక్రమం జరుగుతున్నదని, అలాంటప్పుడు ముందుగానే ఎందుకు జాగ్రత్తలు ప్రణాళికలు తీసుకోలేదని, 45 రోజుల పాటుజరిగే ఈ వేడుకను ఇలాగేనా నిర్వహించడం అని లోక్‌సభలో అఖిలేష్ ప్రశ్నిం చారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 44 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమంలో స్నానమాచ రించినట్లు చెపుతున్నారని మరిన్ని భద్రతా చర్యలు చేపట్టని పరిస్థితుల్లో మరింతగా ప్రమాదాలు జరుగుతాయని యుపి ప్రభుత్వం ఇందుకు జవాబుదారి కావాలని అన్నారు.

# పంజాబ్‌లో నాయకత్వ మార్పిడి తప్పదా!



## ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ సమావేశం

**అమృత్‌సర్,ఫిబ్రవరి 11:** ఢిల్లీఎన్నికల ఫలితాలతో పొరుగుననే ఉన్న పంజాబ్ అప్రమత్తం అయింది. పంజాబ్‌లో ఎట్టిపరిస్థితుల్లో అయినా సరే బిజెపి ఆప్ ప్రభుత్వాన్ని కూలగొడుతుందన్న భయాలు ఆపార్టీలోపెరిగాయి. దీనితో ఇపుడు కేజ్రీవాల్ ఆప్ ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. ఢిల్లీలోని కపుర్తలా హౌస్‌లో జరిగిన ఈ సమావేశం పలువురి దృష్టిని ఆకర్షించింది. పంజాబ్ ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ ఎందుకు సమావేశం అయ్యారన్న అంశాలపై ఎక్కువ ఊహాగానాలు జరిగాయి. పంజాబ్ సిఎం భగవంత్‌సింగ్ మాన్ స్థానంలో కొత్త వ్యక్తిని సిఎంగా నియమించబోతున్నారన్న ప్రచారం జరిగింది. ముఖ్యంగా రాజౌరి గార్డెన్‌నియోజకవర్గంనుంచి ఎన్నికైన ఎమ్మెల్యే మంజిందర్‌సింగ్ సిర్సా ఆప్ సమావేశంపై కీలక వ్యాఖ్యలుచేసారు. పంజాబ్‌లో మాదకద్రవ్యాలు నియంత్రించడంలోను, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా నెలనెలా ప్రతి మహిళకు వెయ్యి రూపాయలు అందచేయడంలో ఆప్ సర్కారు విఫలం అయిందని, ఈవైఫల్యాలన్నింటినీ భగవంత్‌మాన్‌పై నెట్టేసి ఆయనను పదవీచ్యుతుడిని చేయాలని కేజ్రీవాల్ భావిస్తున్నట్లు ఆరోపించారు. భగవంత్‌మాన్‌ను గద్దెదించి సిఎం పీఠంపై కూర్చోవాలనేది కేజ్రీవాల్ ఉపాయంగా ఉందన్నారు.


సమావేశం తర్వాత బయటికి వచ్చిన పంజాబ్ సింగ్ భగవంత్‌మాన్‌ను సిర్సా కామెంట్స్‌పై ప్రశ్నించగా ఆయన బిగ్గరగా నవ్వారు. తర్వాత మాట్లాడుతూ బిజెపి వారికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుకోనీయండి అన్నారు. పంజాబ్‌లో అర్హులైన ప్రతి మహిళకు రూ.1000 అందుకోబోతోందని అన్నారు. పంజాబ్‌లో 20 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని ఆ రాష్ట్ర కాంగ్రెస్‌నేత ప్రతాప్‌సింగ్ బజ్వాచేసిన వ్యాఖ్యలపైనా భగవంత్‌మాన్ స్పందించారు. కాంగ్రెస్‌నేత ప్రతాప్‌సింగ్ బజ్వా తనతో 20 మంది ఆప్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని గతమూడేళ్లుగా చెపుతున్నారని, ముందుగా ఆయన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి ఎన్ని సీట్లు గెలిచిందో లెక్కపెట్టుకోవాలని ఎద్దేవాచేసారు. ఢిల్లీలో వరుసగా 15 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వరుసగా గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లోఒక్క ఎమ్మెల్యే సీటుకూడా గెలుచుకోలేక పోయిందని, ఈసారి ఓటుషేరుమాత్రం పెంచుకోగలిగిందని కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు గుర్తించిందన్నారు. అయితే స్వయంగా తనసోదరుడు బిజెపిలో చేరితేనే బజ్వా ఆపలేకపోయారిన ఆప్ ఎమ్మెల్యేల గురించి ఆలోచిస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకపార్టీలో ఇలాంటి సమావేశాలు స్వసాధారణమని తాము భవిష్యత్తు కార్యాచరణపై చర్చించనున్నామని ఆప్‌నేతలు వెల్లడించారు. ఇందులో కొత్తేమీ లేదన్నారు.

# అఖనూర్ సెక్టార్‌లో మందుపాతర పేలుడు

## ఇద్దరుసైనికులు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

**జమ్ము, ఫిబ్రవరి 11:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు అమర్చిన మందుపాతరకు ఇద్దరు సైనికులు మృతిచెందారు.మరోసైనికుడు తీవ్ర గాయాలపాలయ్యారు. అఖనూర్ సెక్టార్‌లో మంగళవారం సైనికదళాలు సరిహద్దు వెంబడి గస్తీ నిర్వహిస్తుండగా మధ్యాహ్నం 3.30 గంటలసమయంలో ఈ బాంబు పేలి నట్లు ఆర్మీ ఒకప్రకటనలో తెలిపింది. పేలుడుతో తీవ్ర గాయాలపాలయిన సైనికులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ఓ కెప్టెన్ మరో సైనికుడు చికిత్సపొందుతూ మృతిచెందారు. మరో సైనికుడిచికిత్స కోసం గగనమార్గంలో ఆర్మీ ఆసుపత్రికి తరలించినట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. ఈ ఘటన తర్వాతసైన్యం ఆప్రాంతంలో అదనపు దళాలను మొహరించింది. ఎల్వోసీ వెంబడి తనిఖీలు తీవ్రతరంచేసింది. పేలుడుఘటన గురించి జమ్ములోని వైట్‌నైట్ కోర్‌యూనిట్ ఎక్స్‌వేదికగా వెల్లడించింది. ప్రాణ త్యాగం చేసిన సైనికులకు ఆర్మీ వందనాలు అని పోస్టుచేసింది.

# ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో కలిసిపోవచ్చు!



## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధాన్ని ఆపేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్న సంగతి విదితమే. ఈ క్రమంలో ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో భాగం కావచ్చు.. కాకపోవచ్చు అని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈవ్యాఖ్యలుచేశారు. 'వారు (రష్యా-ఉక్రెయిన్‌లను ఉద్దేశిస్తూ) ఒప్పందం చేసుకోవచ్చు. చేసుకోకపోవచ్చు. ఉక్రెయిన్‌లు రష్యన్‌లు కావొచ్చు.. కాకపోవచ్చు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌తో 500 మిలియన్ డాలర్ల డీల్‌తోపాటు అరుదైన ఖనిజాల వినియోగం అంశాన్ని ఆయన పునరుద్ఘాటించారు. ఈ పోరాటాన్ని ఆపేం దుకు ప్రయత్నిస్తున్న తన రాయబారి కీత్ కెల్లాగ్‌ను త్వరలో కీవ్‌కు పంప నున్నట్లు ఆయన వెల్లడించారు. ఇక, అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ వచ్చేవారం మ్యానిచ్‌లో జెలెన్‌స్కీతో భేటీ అవుతారని అక్కడి అధికారి తెలిపారు. దాదాపు మూడేళ్లుగా ఉక్రెయిన్-రష్యాల మధ్య యుద్ధం కొనసా గుతుంది. అయినా ఎక్కడా ముగింపు ఛాయలు కనిపించడం లేదు. ఈ క్రమంలో అధికారంలోకివచ్చిన ట్రంప్.. తాను యుద్ధాన్ని ఆపేస్తానని పలు మార్లు పేర్కొన్నారు. అందులో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు శాంతిచర్చలకు రావాలని పిలుపునిచ్చారు. రష్యా చర్చలకు వచ్చేందుకు నిరాకరిస్తే.. ఆంక్షలు విధిస్తానంటూ హెచ్చరికలు సైతం చేశారు.

ఇదిలా ఉండగా.. ఇటీవల పుతిన్‌తో తాను ఫోన్‌లో మాట్లాడానని ట్రంప్ స్వయంగా తెలిపారు. యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్ కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు.. ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయానికి.. 500 మిలియన్ డాలర్ల డీల్‌ను ప్రతిపాదించగా, దీనికి వారు సైతం అంగీకరించారన్నారు. ఈ డీల్‌లో భాగంగా కీవ్ అధీనంలోని అరుదైన ఖనిజాలను అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్‌ను కూడా సరఫరా చేయాల్సి వస్తుంది. తమకు ఖనిజాలు లభిస్తే.. ఆ దేశానికి అవసరమైన వాటిని అంది స్తామన్నారు.

# రూ.72కోట్ల ఆస్తి రాసిచ్చిన సంజయ్‌దత్ వీరాభిమాని

**ముంబయి, ఫిబ్రవరి 11:** సినీ హీరోలకు విపరీత మైన ఫాలోయింగ్ ఉంటుందన్నది మనందరికీ తెలిసిందే. అభిమాన హీరోలకోసం చావకొట్టు కోడంకూడా చూస్తున్నాం. కొందరు అభిమా నులు ప్రాణాలు సైతం పోగొట్టుకుంటున్న సంగతి తెలిసిందే. కానీ తాను అభిమానించే హీరోకు ఏకంగా కోట్ల రూపాయల విలువైన ఆస్తులను రాసివ్వడం ఎప్పుడూ లేదు. కానీ ఇది వాస్తవమే. ముంబయికిచెందిన నిషా పాటిల్‌కు బాలివుడ్ హీరో సంజయ్‌దత్ అంటే విపరీత మైన అభిమానం. ఆయన ప్రతిసినిమా లెక్కలే నన్ని సార్లుచూసింది. ఇటీవలే ఆమె కన్ను మూసింది. ఆమె వయసు 62 ఏళ్లుకాగా ఆమె పేరిట సుమారు 72 కోట్లరూపాయల విలువైన ఆస్తులున్నాయి. తనకు చివరిరోజులు దగ్గరపడు తున్నాయనే విషయం గ్రహించిన నిషా పాటిల్ 2018లోనే తన ఆస్తి బ్యాంకు అకౌంట్లలో ఉన్న డబ్బు సంజయ్‌దత్‌కు చెందేలా వీలునామా రాయించింది. ఆమె చనిపోయిన తర్వాత ఆమె వీలునామా దస్తావేజులు సంజయ్‌దత్ ఇంటికి వచ్చాయి. సంజయ్‌దత్ ఒక్కసారిగా షాక్‌కకు దురయ్యాడు. పరిచయంలేని వ్యక్తి ఆస్తిరాసివ్వడంచూసి చలించిపోయారు. అయితే ఆ ఆస్తిని సంజయ్‌దత్ తీసుకోలేదు. ఆ ఆస్తి తిరిగి ఆమె కుటుంబానికి చెందేలా చూడాలని తన లీగల్‌టీమ్‌కు సూచించారు.

# కవ్వింపు చర్యలతో తీవ్ర సైనిక ఘర్షణ!



## అమెరికాకు ఉత్తరకొరియా హెచ్చరిక

**ప్యాంగ్‌యాంగ్, ఫిబ్రవరి 11:** కొరియా ద్వీపకల్పంలో తీవ్ర ఉద్రిక్తతలకు కారణమయ్యేలా అమెరికా వ్యవహరిస్తోందని ఉత్తర కొరియా తీవ్రస్థాయిలో ఆరోపించింది. దక్షిణ కొరియాలో బూసాన్ రేవులో అమెరికా అణ్వాయుధ జలాంతర్గామిని నిలపడం అత్యంత ప్రమాదకరమని పేర్కొంది. తమ జాతీయ భద్రతకు వాషింగ్టన్ తీవ్రమైన ముప్పుగా కనిపిస్తోందని ప్యాంగ్ యాంగ్ ఆరోపించింది. ఈ మేరకు కెసిఎన్ఎ న్యూస్ ఏజెన్సీ ఉత్తర కొరియా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటనను ప్రచురించింది.

'ఘర్షణ కోసం అమెరికా బలమైన ఉన్మాదానికి ఇది అద్దం పడుతోంది. వాషింగ్టన్ ప్రమాదకర కవ్వింపు చర్యలతో మేము ఆందోళన చెందుతున్నాం. ఇది కొరియా ద్వీపకల్పం చుట్టుపక్కల తీవ్రమైన సైనిక ఘర్షణకు దారితీయొచ్చు. కవ్వించేవారిపై చర్యలు తీసుకొనే మా చట్టబద్ధమైన హక్కును కచ్చితంగా వాడుకొంటాము' అని ఉత్తర కొరియా రక్షణ శాఖ ఆ ప్రకటనలో పేర్కొంది. అమెరికా గుడ్డిగా తన బలాన్ని నమ్ముకొంటోందని వ్యాఖ్యానించింది.

అమెరికాకు చెందిన యుఎస్ఎస్ అలెగ్జాండ్రియా జలాంతర్గామిని బుసాన్ పోర్టులో నిలిపారు. ఇందులోని సిబ్బందికి అవసరమైన నిత్యావసరాలను సరఫరా చేసేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఈ విషయాన్ని దక్షిణకొరియాకూడా ధ్రువీకరించింది. కాకపోతే.. ఈ జలాంతర్గామి రాకతో.. దక్షిణ కొరియా, అమెరికా నౌకాదళాలు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే అవ కాశం ఏర్పడుతుంది. అమెరికా పసిఫిక్ దళంలో యుఎస్ఎస్ అలెగ్జాండ్రియా అత్యంత కీలకమైంది. ఇది అత్యంత వేగంగా శత్రువుపై దాడి చేయగలదు. ఇందులో అమెరికాకు అత్యంత ఇష్టమైన తోమహాక్ క్షిపణులు ఉన్నాయి. మరోవైపు ఉత్తర కొరియా ప్రభుత్వ ప్రకటనపై సియోల్ స్పందించలేదు. కొరియా ద్వీపకల్పానికి అమెరికా-దక్షిణ కొరియాల సైనిక చర్యలు ప్రమాదకరమని ఆరోపించింది.

ఉత్తర కొరియా సరిహద్దుకు కేవలం 25 కిలోమీటర్ల దూరంలో వాషింగ్టన్-సియోల్ యుద్ధ విన్యాసాలు నిర్వహించాయి. దీనిపై ఆదివారం ప్యాంగ్ యాంగ్ స్పందిస్తూ.. ఇరు దేశాలు ఊహించని పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.

# బలహీనంగా ఉంటే అంతర్జాతీయ క్రమబద్ధత, శాంతి అసాధ్యం



## రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**బెంగళూరు, ఫిబ్రవరి 11:** అభివృద్ధి చెందుతున్న ప్రపంచ భద్రత, వినూత్న విధానాలు, బలమైన భాగస్వామ్యాలకు దారితీస్తాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. ఏరో ఇండియా 2025లో భాగంగా బెంగళూరులో ఏర్పాటు చేసిన 'బ్రిడ్జ్' కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన రక్షణ సామర్థ్యాల గురించి మాట్లాడారు. 'నానాటికి ప్రపంచంలో సంఘర్షణలు పెరిగి పోతున్నాయి. భవిష్యత్తులో ఏం జరుగుతుందో తెలియడం లేదు. కొత్తగా ఆయుధీకరణ, అభి వృద్ధి చెందిన సాంకేతిక ఇలా ఎన్నో అంశాలు ప్రపంచాన్ని బలహీనపరుస్తున్నాయి. ప్రపంచ భద్రత వినూత్న విధానాలు, బలమైన భాగస్వా మ్యాలకు దారితీస్తుందని నా ప్రగాఢ విశ్వాసం. శాంతిని పునరుద్ధరించేందుకు భారత్ ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటుంది' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. 'బలహీనంగా ఉంటే అంతర్జాతీయ క్రమబద్ధత, శాంతి సాధ్యం కాదు. కాబట్టి రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకుంటున్నాం. మరింత మార్పును తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. హిందూ మహాసముద్రం ప్రాంతంలో మేమంతా సాగర్ (సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ద రీజియన్) విధానాన్ని అనుసరి స్తున్నాం. మారిటైం సెక్యూరిటీ, ఆర్థికవృద్ధి, బ్లూ ఎకానమీపై దృష్టి సారించాం. మా నిబద్ధతకు బ్రిడ్జ్ ఓ ఉదాహరణ. ప్రస్తుతం రక్షణ రంగంలో అభివృద్ధి, పరిశోధనలకు భారత్ గ్లోబల్ హబ్‌గా మారడం శుభపరిణామం. ఇది మన సామర్థ్యా లకు, ఆకాంక్షలకు నిదర్శనం' అని ఆయన పేర్కొన్నారు.

# డాలరు వర్సెస్ రూపాయి

## 3.3శాతం తరుగుదల

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** డాలరుతో రూపాయి మారకం విలువలు మరింత క్షీణించాయి. మంగళవారం కరెన్సీ మార్కెట్‌లో భారీగా తగ్గుదల కనిపించింది. లోక్‌సభలో సభ్యులు వేసిన ప్రశ్నలపై ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తూ గత ఏడాది అక్టోబరునుంచి 2025 జనవరి వరకూ 3.3శాతం క్షీణించిందని వివరించారు. కొన్ని ఆసియా కరెన్సీలకంటే తక్కువగా కూడా ఉందని మంత్రి వివరించారు. 2024 కేలండర్ సంవత్సరంలో చివరి త్రైమాసికం ప్రారంభంనుంచి కూడా ఇతర ఆసియా కరెన్సీలతోపాటు రూపాయి కూడా క్షీణిస్తోందని అమెరికా డాలర్ మరింత పటిష్టపడిందని ఆయన అన్నారు. ఇందుకు అమెరికా ఎన్నికలు కూడా ఒక కారణం అయిం దని ఆయన అన్నారు.

అక్టోబరు ఒకటి నుంచి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకూ డాలర్ సూచీ ఏడుశాతం పెరిగిందని, ఇతర మేజర్ ఆసియా కరెన్సీ లన్నింటికంటే డాలర్ పటిష్టంగా ఉందని ఆయన వివరించారు. ఇక భారత రూపాయి ఈ కాలం లోనే 3.3శాతం క్షీణించిందని దక్షిణకొరియా వన్, ఇండోనేసియా రూపాయిలు కూడా 8.1శాతం, 6.9శాతం చొప్పున క్షీణించాయ న్నారు. ఇక అన్ని జి10 దేశాల కరెన్సీలు కూడా డాలరుతో బేరీజువేస్తే క్షీణించాయన్నారు. ఆరుశాతం కంటే ఎక్కువ క్షీణించినట్లుచెప్పారు. యూరో, బ్రిటన్ పౌండ్లతోపోలిస్తే 6.7శాతం 7.2శాతం చొప్పున క్షీణించాయని పంకజ్‌చౌదరి వివరించారు.



అమెరికా,భారత్‌లమధ్య వడ్డీరేట్లలో తేడాలుం డటం కూడా రూపాయి ఒత్తిడి గురికావడానికి మరింతకారణం అని చెపుతున్నారు. అమెరికా పదేళ్ల బాండ్ల రాబడులు 74 బేసిస్ పాయింట్లకు మించాయి. భారత పదేళ్ల బాండ్లరాబడులు మాత్రం స్థిరంగానే కొనసాగుతున్నట్లు ఆర్థిక శాఖమంత్రి చెప్పారు. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు సుమారు 20 బిలియన్ డాలర్లవరకూ భారత మార్కెట్లనుంచి విత్‌డ్రాచేసుకున్నారు గత ఏడాది అక్టోబరునుంచి ఈ ఏడాది జనవరివరకూ 20 బిలియన్ డాలర్లు వెనక్కిపోయినట్లు తేలింది. ఇక భారత వాణిజ్యలోటు కూడా 31.8 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇక పిఎంజన్‌ధన్ యోజన ఖాతాలు 21.17శాతంగా భారత్‌లో ఉన్నాయన్నారు. కొవిడ్19 తర్వాతనుంచి కూడా భారత జిడిపి క్రమేపీ పెరుగుతూ వస్తోందని చెప్పారు. ఇక పన్నులు జిడిపి నిష్పత్తిపై మాట్లా డుతూ కొవిడ్ తర్వాత చేపట్టిన నిర్మాణాత్మక సంస్కరణలు అమలుచేయడంతో ప్రభావం కనిపించలేదని, పన్నురేట్లను క్రమబద్ధీకరించా మన్నారు.

12-2Pg6exHMNWJQE.qxd:12-2Pg6exHMNWJQE.qxd 1/1/02 7:31 AM Page 1





స్వర్ణముఖి నదిలో చలమ ఏర్పాటు చేసిన దృశ్యం

# త్రిశూల స్నానానికి విస్తృత ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవానికి వేలాది మంది మహిళా భక్తులు వస్తారు. కాబట్టి ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని ఎంఎల్‌ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి, ఇఇ టి.బాపిరెడ్డిలు ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. శివరాత్రి ఉత్సవాలకు ముందు నిర్వహించే ఉత్సవం ఏటి ఉత్సవం, సద్యోముక్తి వ్రతం.ఈ ఉత్సవం బుధవారం నిర్వహించనున్నారు. భారీ ఎత్తున భక్తులు హాజరుతారనే అంచనాలతో ఏర్పాట్లు చేపట్టారు. ఎంఎల్‌ఏ పట్టుబట్టి శాశ్వత ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఈ ఉత్సవంతో పట్టణ వాసులకు శివరాత్రి సంకేతాలు వెళతాయి. ఈ ఏడాది శాసనసభ్యుని సూచనలతో అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్న మహాశివరాత్రి కాబట్టి అధికారులు ముందుజాగ్రత్తగా చక చకా పనులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఆలయానికి ఇఓ డి.బాపిరెడ్డి కొత్త అయినా ఉత్సవాల నిర్వహణలో ఎంతో అనుభవం ఉన్న ఇఇ మురళీకృష్ణారెడ్డి సేవల్ని చక్కగా ఉపయోగించుకుంటున్నారు. అంతా సజావుగా చక చకా పనులు సాగిపోతున్నాయి. సద్యోముక్తి వ్రతానికి అ సారి విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.కట్టుదిట్టమైన ఏర్పాట్లు 15 రోజులుగా ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక చలమను ఏర్పాటు చేశారు.ఉత్సవాలకు సంబంధించి ఎప్పటి కప్పుడు శాసనసభ్యుడు సూచనలిస్తున్నారు.

**సద్యోముక్తి ఉత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో మహాశివరాత్రికి ముందు వచ్చే పెద్ద ఉత్సవం 'త్రిశూల స్నానం' ఈ ఉత్సవంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టినట్లే. సాధారణంగా ఈ ఉత్సవాన్ని సువర్ణముఖి నదిలో నిర్వహించటం ఆనవాయితి.ఈ ఉత్సవాల్ని ఆ రోజు నదిలో సద్యోముక్తి ప్రాధాన్యతను వివరిస్తారు.త్రిశూలాన్ని పవిత్ర సువర్ణముఖి నది జలాల్లో స్నానమాచరింపజేస్తారు.ఉత్సవర్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు. ఇందుకు ఏర్పాట్లు చేయుటకు ఇఓ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశించారు. ఉత్సవం అనంతరం పురవీధుల్లో పంచమూర్తుల్ని ఊరేగిస్తారు.

# సినిమా ఫంక్షన్‌లో రాజకీయాలు.. ఇది మెగా వారి దగా రాజకీయం?

## కెవి.రమణ విమర్శ



**అనంతపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త బ్యూరో:** నటుడు చిరంజీవి ఒక సినిమా ఫంక్షన్‌లో జై జనసేన అని అనడం, భావ్యం కాదని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వి.రమణ ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. అలా రాజకీయాలు మాట్లాడాలనుకున్నప్పుడు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని గురించి మాట్లాడి ఉంటే అందరూ హర్షించేవారన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజం, తాను మెగా హీరో అయినా ప్రజారాజ్యాం పార్టీ పెట్టినప్పుడు కేవలం 18 సీట్లు వచ్చాయి, అదే జగన్ హీరో కాక పోయినా, కొత్తగా పార్టీ పెట్టి అధికారానికి దగ్గ రగా 67 సీట్లు వచ్చాయి. ప్రతిపక్షంలో కూర్చు న్నాడేగాని, పిరికిపంద లాగా ఇంకో పార్టీలో విలీనం చేయలేదన్నారు. 150 మేకలున్న వైసిపి, 11 మేకలకు పడిపోయిందని ప్రజా ప్రతినిధులను జంతువులతో పోల్చడం, అంటే ప్రజారాజ్యం తర పున గెలిచిన 18 మంది ఎమ్మెల్యేలు సరాసరి ఇంకో పార్టీలోకి వెళ్లిపోవడం, అంటే వారు ఏ రకానికి చెందిన జంతువులో మెగా స్టారే చెప్పా లని కెవి.రమణ నిలదీశారు. ఇలాంటి దిగజా రుడు సెటైర్లు వేయడం బట్టి తన స్థాయిని తానే దిగజార్చుకుంటున్నట్లు అయింది అన్నారు.

# వెంటనే సమగ్ర కులగణన చేపట్టాలి..

## తెలంగాణ కులగణనపై తప్పుడు నివేదిక ఇచ్చారు

### బిసివై అధినేత రామచంద్ర యాదవ్



**పుంగనూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న కులగణన పకడ్బందీగా నిర్వహించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాలని బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. ఇటీవల తెలంగాణలో జరిగిన కులగణన పూర్తిగా అశాస్త్రీయం ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు, జనాభా శాతం ప్రకారం నిర్ణయించాలనీ ఆయన డిమాండ్ చేసారు. కులగణనపై నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి బీసీవై పార్టీ సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ మోహన్ రెడ్డి 2023- 24లో కులగణన చేపడతాం అని చెప్పి తప్పుడు ప్రకటనలు ఇచ్చి దానిపైన ఎటువంటి నిర్ణయం తీసుకోలేదనీ రామచంద్ర యాదవ్ దుయ్య బట్టారు.. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక సంస్థల రిజర్వేషన్లు సంబంధించి ఎటువంటి శాస్త్రీయత లేకుండా 34 బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడము మోసగించడమే అవుతుందన్నారు.

# జెఇఇ మెయిన్-2025 సెషన్1 ఫలితాల్లో శ్రీచైతన్య సంచలన రికార్డ్

## సబ్జెక్టుల వారీగా 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థులు 42 మంది

## మల్టిపుల్ సబ్జెక్టుల్లో 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థులు 8 మంది

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి11:** ప్రాథమిక సమాచారం మేరకు ఎన్‌టిఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్ సెషన్1 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు.

ఈసారి శ్రీచైతన్య విద్యాసంస్థలు జేఈఈ 2025లో సంచలనం సృష్టించాయి. మ్యాథ్స్,ఫిజిక్స్,కెమెస్ట్రీ సబ్జెక్టుల్లో అత్యధికంగా 42 మంది శ్రీచైతన్య విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు.

అలాగే అత్యధికంగా మల్టిపుల్ సబ్జెక్టుల్లో 100 పర్సంటైల్ 8 మంది విద్యార్థులచే సాధింపజేసే జెఈఈలో మరోసారి తన సత్తా చాటుకున్నారు. సబ్జెక్టుల్లోనూ పర్సెంటైల్‌లోనూ అత్యధికంగా 100 పర్సెంటైల్ సాధించిన ఘనత శ్రీచైతన్యదే. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ నేటి పర్సంటైల్ మాత్రమే కాకుండా రాబోయే ర్యాంకుల్లో సైతం శ్రీచైతన్య విద్యార్థులు మరోసారి తమ సత్తా చాటుతారని,ఇంతటి ఘన విజయాలను కారణం మా విద్యార్థుల నిరంతర కృషితో పాటు అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, ప్రణాళికలు,మైక్రో షెడ్యూల్,ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఇన్ఫినిటీ లెర్న్ ఆన్‌లైన్ యాప్,దేశంలో టాప్ ఫ్యాక్టరీ శిక్షణ వల్లనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు.

# బాటిళ్ల గరిష్ట ధర పెంపు రూ.10

## ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్

**విజయవాడ.ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్ మద్యం బాటిళ్ల ధర పెంపు గురించి వస్తున్న సమాచారంపై స్పష్టత ఇచ్చారు. అసలు ధర పెంపు కేవలం రూ.10మాత్రమే అని ఆయన తెలిపారు. అలాగే, బ్రాండ్ లేదాపరిమాణం (క్వార్టర్/హాఫ్/ ఫుల్ బాటిల్) అనేదానితో సంబంధం లేకుండా, అన్ని బాటిళ్లపై రూ.10 మాత్రమే పెరిగిందని స్పష్టం చేశారు. కొంతమంది రూ.15లేదా రూ.20 పెరిగిందని తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని, అది నిజంకాదని తెలిపారు. ప్రజలు వాస్తవాలను తెలుసుకొని అపోహలకు గురి కాకూడదని విజ్ఞప్తిచేశారు.

తాజా ధరల వివరాలను అన్ని షాపుల్లో ప్రదర్శించాలని దుకా ణదారులకు ఆదే శాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. బీరు, రూ 99 మద్యం సీసాలపై ఎటువంటి పెంపు లేదన్నారు.

## రసవత్తరంగా ఐఎ అండ్ ఎడి సౌత్ జోన్ టోర్నమెంట్

# ఉత్కంఠ మ్యాచ్‌లో ఆంధ్ర, తెలంగాణ జట్టుపై తమిళనాడు విజయం

## రెండో మ్యాచ్‌లో కేరళ జట్టుపై కర్ణాటక ఘన విజయం

### ప్రతి బంతిని బౌండరీకి తరలించాలన్న తపనతో పోటాపోటీగా పరుగులు చేస్తున్న యువ క్రీడాకారులు



ఆంధ్ర,తెలంగాణ సంయుక్త జట్టు,తమిళనాడు జట్ల మధ్య మ్యాచ్

**విజయవాడ,ఫిబ్రవరి11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్.అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంగళగిరి ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతోన్న ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 లో భాగంగా రెండో రోజు జరిగిన రెండు మ్యాచ్‌లు ఉత్కంఠభరింతగా సాగాయి. మంగళవారం ఉదయం 9 గం.లకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల జట్టు, తమిళనాడు రాష్ట్ర జట్టు మధ్య తొలి మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన తమిళనాడు రాష్ట్ర జట్టు బౌలింగ్ ఎంపిక చేసుకోగా బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్రా తెలంగాణ రాష్ట్ర జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. ఆంధ్రా తెలంగాణ రాష్ట్ర జట్టు బ్యాట్స్‌మెన్ యష్ కొఠారి 57 బంతుల్లో మూడు సిక్స్ లు, ఏడు ఫోర్లతో 77 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. తరుణ్ 27 పరుగులు చేశారు. తమిళనాడు జట్టుకు చెందిన అశ్విన్ బాలాజీ 4 ఓవర్లలో 39 రన్స్ ఇచ్చి 2 వికెట్లు పడగొట్టగా రవితేజ డీబీ 4 ఓవర్లలో 45 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు. రాహుల్ బుద్ధి 1 వికెట్ తీసి 12 పరుగులు ఇచ్చారు. అశ్వత్ శ్రీధర్ 3 ఓవర్లలో కేవలం 6 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీసి స్కోర్ కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 155 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన తమిళనాడు జట్టు ఐదు వికెట్ల తేడాతో ఆంధ్రా, తెలంగాణ జట్టుపై విజయం సాధించింది. తమిళనాడు జట్టు 18 ఓవర్లు ముగిసే నాటికి నాలుగు వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసింది. తమిళనాడు జట్టు లక్ష్యం చేరేందుకు చివరి రెండు ఓవర్లలో 12 బంతుల్లో 27 పరుగులు చేయాల్సి రాగా 19వ ఓవర్లో నాలుగు పరుగులు మాత్రమే చేయటంతో చివరి ఆరు బంతుల్లో 23 పరుగులు చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఆంధ్రా,తెలంగాణ జట్టు గెలుస్తుందనుకున్న తరుణంలో మొదటి రెండు బంతులు బాట్స్ మెన్ ఫ్రాన్సిస్ రోకిన్స్ వరుసగా సిక్స్ లు కొట్టడంతో లక్ష్యం క్రమంగా తగ్గింది. మూడో బంతికి క్యాచ్ అవుట్ కాగా చివరి మూడు బంతుల్లో 11 పరుగులు చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో బ్యాటింగ్ కు వచ్చిన విఘ్నేష్ సింగిల్ తీయగా వేదాంత్ భరద్వాజ్ వరుసగా ఫోర్, సిక్స్ కొట్టడంతో విజయం తమిళనాడు జట్టును వరించింది. తొలి మ్యాచ్ లోనూ అద్భుత ప్రదర్శన కనబర్చిన వేదాంత్ భరద్వాజ్ రెండో మ్యాచ్ లోనూ తనదైన శైలిలో ఆడి కేవలం 53 బంతుల్లో 3 సిక్స్ లు, 4 ఫోర్లతో 62 పరుగులు సాధించారు. అబ్దుల్ బాజిత్ 24 బంతుల్లో 3 సిక్స్ లు, 2 ఫోర్లతో 33 పరుగులు చేశారు. మధ్యాహ్నం కర్ణాటక, కేరళ మధ్య జరిగిన మ్యాచ్ లో మొదట టాస్ గెలిచిన కర్ణాటక ఫీల్డింగ్ ఎంచుకొంది. ఈ క్రమంలో బ్యాటింగ్ కు దిగిన కేరళ నిర్దేశిత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 127పరుగులు చేసింది. కేరళబ్యాట్స్‌మెన్స్ సచిన్ 29 పరుగులు, శ్యామ్సన్ 24 పరుగులు చేశారు. కర్ణాటక బౌలర్స్ దర్శన్ 4 ఓవర్లలో 21 రన్స్ ఇచ్చి 3 వికెట్లు పడగొట్టగా అర్జున్ గౌడ 4 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొ ట్టారు. ఏఎం కిరణ్ 4 ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన కర్ణాటక కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 128 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో కర్ణాటక బ్యాట్స్ మెన్ అభిరాత్ రెడ్డి 37 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్ లతో 50 పరుగులు చేయగా అర్జున్ హుయసాలా 25 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి 41 పరుగులు చేశారు. ఎస్ఎస్ 21 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ లతో 29 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. కేరళ బౌలర్లలో మణుకృష్ణన్ 25 పరుగులు ఇచ్చి 1 వికెట్ పడగొట్టగా, మిథున్ 29 పరుగులు ఇచ్చి 1వికెట్ పడగొట్టారు. అంతి మంగా కర్ణాటక విజయాన్ని ఆపలేక పోయారు. బుధవారం ఉదయం 9 గం.లకు కేరళ మరియు తమిళనాడు జట్ల మధ్య,అనంతరం మధ్యాహ్నం 1 గం.లకు ఆంధ్రా తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాలమధ్య జరగనున్నాయి.ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్స్ భాస్కర్ కల్లూరు, కిషోర్ రెడ్డి, ఆర్. శ్యామ్, రాకేష్ నాయక్, ఎన్. నిఖిలలు అభినందించారు. మెరుగైన ఆటతీరు కనబర్చిన టీమ్ ను ప్రశంసించారు.

# 'కల్తీ నెయ్యి పాపం'లో అసలు సూత్రధారులెక్కడ!?

## డ్రైవర్లే డైరెక్టర్లుగా పాత్రధారులు

## మొత్తం తప్పిదాలకు కీలక టార్గెట్‌ల అరెస్టులేవి?



**తిరుమల,ఫిబ్రవరి 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతే పవిత్రంగా తయారుచేసే లడ్డూలకు కల్తీ నెయ్యి సరఫరా చేసినా టిటిడిలో పట్టించుకోని పాపంలో కీలక సూత్రధారులను తేల్చే పనిలో సిబిఐ సిట్ అధికారులు వ్యూహాత్మకంగా ముందుకు కదుఉతున్నారు. ఇప్పటికే ఈ కల్తీనెయ్యి బాగోతంలో తమిళనాడు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తర ప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పూనంబాక)సిఇఒ అపూర్వవినయ్‌కాంత్ చావ్డాలను సిబిఐ అధికారులు కటకటాల్లోనికి పంపారు. ఇంకా వైష్ణవీ డైరీకి సంబంధించి నెయ్యి సరఫరా కేసులో లారీ డ్రైవర్లే డైరెక్టర్లుగా కాగితాలపై చలామణి అయ్యి ఈ లోపాయికారి ఒప్పందం, తప్పిదాలు చేశారనేది సిబిఐ విస్తుపోయే నిజాలు సేకరించింది. గత ఐదేళ్లలో నాణ్యతలేని, కల్తీ నెయ్యి తక్కువ ధరకు సరఫరా చేస్తామని డైరీల యాజమాన్యం, కాంట్రాక్టర్లు ఆసక్తిచూపడం, కల్తీ నెయ్యేగాక ఏకంగా జంతువుల కొవ్వు, పామాయిల్, పందికొవ్వు , చేపనూనెతో బాటు ఇతరత్రా సోయాబీన్, పొద్దు తిరుగుడు, ఆలివ్, గోధుమబీన్, మొక్కజొన్న, పత్తిగింజలతో నూనె వినియోగించారనేది నిందితుల రిమాండ్ రిపోర్టులో చోటుచేసుకున్న అంశం. గత ఐదేళ్ళలో పనిచేసిన టిటిడి అధికారులు, గత ధర్మకర్తలమండలికి ఈ వాస్తవాలు తెలియవా?!తెలిసినా కమీషన్ల కోసం కక్కుర్తిపడి నోరుమూసుకుని పాలనసాగించారా అనేదిసిబిఐ సేకరించిన ఆధారాల్లో కీలకంగా మారాయి. 2019లో రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో తొలుత రెండుసంవత్సరాలు స్వయాన జగన్ బాబాయి ,మాజీ ఎంపి వైవి సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించారు. టిటిడిలో ఏకంగా జెఇఒ పోస్టును అప్‌గ్రేడ్ చేసి అదనపు ఇఒ పోస్టును సృష్టించి కేంద్రంలోని రక్షణ విభాగంలో ఉన్న ఏవి ధర్మారెడ్డిని తిరుమలకు తీసుకువచ్చారు. ఆ స్థానంలో ఏకంగా అదనపు ఇఒగా నియమించి పాలన సాగించారు. అప్పట్లో టిటిడి ఇఒగా డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి నియమితులై రెండేళ్ళు పాలన సాగించారు. ఇదంతా యధావిధిగా జరుగుతూ సామాన్యభక్తులకు సౌకర్యాలు కల్పించడంలో రాజీలేని ధోరణితో పనిచేశామని బాకా ఊదుకున్నారు. అయినా గత మూడేళ్ళలో భక్తులు లడ్డూల నాణ్యత, రుచిపై తీవ్రస్థాయిలో అసహనం, అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో సుబ్బారెడ్డి హయాంలోనే టిటిడికి నెయ్యిసరఫరా చేసిన కర్నాటక కెఎంఎఫ్ నందిని డైరీ కూడా ఉంది. 2021 మార్చిలో జరిగిన టెండర్లలో నందిని ఎల్ 3గా నిలిచింది. అయినా ఎల్ 1, ఎల్ 2 కేటగిరిలో టిటిడికి అవసరమైన నెయ్యిలో కెఎంఎఫ్ 20శాతం సరఫరా చేసిందని టిటిడి వెల్లడి. ఆపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రీమియర్ ఎల్ 1,ఎల్ 2 ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసే టెండర్ దక్కించుకున్నాయి. తిరుమలలో లడ్డూ తయారీకి ప్రతిరోజూ 500లీటర్ల వరకు నెయ్యిని వినియోగిస్తుంది. ఇ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా నెయ్యి సరఫరా చేసుకునే టిటిడి నెయ్యినాణ్యత పరీక్ష ల్యాబ్ తిరుమలలోనే ఉంది. అప్పట్లో కొంతవరకు లడ్డూల నాణ్యతపై దుమారం రేగుతూనే ఉన్నా చివరకు 2023లో ధర్మకర్తలమండలి మార్పు జరిగింది. ఈ మార్పుతో టిటిడిలో పూర్తిగా నెయ్యి సరఫరాలో నాణ్యతలేదని, దీనివెనుక టిటిడిలో ఓ ఉన్నతాధికారి హస్తం, తమిళనాడుకు చెందిన ఓ నేత ప్రమేయం కూడా ఉందని సిబిఐ దర్యాప్తు అధికారులకు విస్తుబోయే నిజాలు రాబట్టారు. అయినా కల్తీ నెయ్యి సరఫరా జరగడం,దానిని అలాగే తనిఖీలు చేయకుండా వినియోగించడంలో టిటిడిలో అసలు పాపం ఎవరిదనేది సిబిఐ సిట్ త్వరలోనే తేల్చి వారిని పట్టుకునే పనిలో నిమగ్నమైంది. బయటి మార్కెట్లో గత ఐదేళ్లలో కూడా నాణ్యమైన నెయ్యి కిలో వెయ్యిరూపాయల వరకు ధర పలికినా టిటిడికి కొన్ని డైరీలు కాంట్రాక్టర్లు కిలో 320రూపాయల నుండి 411రూపాయలకే ఎలా సరఫరా చేయగలిగారనేది ఇప్పుడు అరెస్టయిన నిందితుల నుండి కూడా వివరణ సమాధానం రాబట్టారు. ఇంకా ఇప్పుడు దేవుని లెక్కల్లో కల్తీనెయ్యి కేసులో కీలక సూత్రధారుల అరెస్టులు తప్పవనేది పెనుదుమారం రేపుతోంది.

# సీమ రైల్వేడివిజన్‌లో వందశాతం విద్యుద్దీకరణ పూర్తి

## డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న డిఆర్‌ఎం గుప్తా

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో విద్యుదీకరణ వందశాతం పూర్తయిందని డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా వెల్లడించారు. భారతీయ రైల్వేలో విద్యుదీకరణ ప్రస్థానం ప్రారంభమై శతాధిక వసంతాలు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ ట్రాక్షన్ విభాగం మంగళవారం వందేళ్ల పండుగను స్థానిక రైల్వే ఉన్నత పాఠశాల ఆవరణలో ఆనందోత్సహాల మధ్య ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ట్రాక్షన్ విభాగం సీనియర్ డిఇఇ సుదర్శన్‌రెడ్డి నివేదికను సమర్పించారు.

ఈ నెల 9న స్థానిక రైల్వే ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం,వకృత్వము, అబ్జెక్టీవ్, వ్యాసరచన పోటీలను నిర్వహించింది. వీటిలో మొత్తం 14పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా,ఏడు పాఠశాలలకు చెందిన 26మంది విద్యార్థులు ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారన్నారు. విజేతలకు డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా,అదనపు డిఆర్‌ఎం సుధాకర్, సీనియర్ డిఇఇలు సుదర్శన్‌రెడ్డి,సీనియర్ డిపిఓ క్యాప్రియల్ అరోరా,ప్రిన్సిపల్ మధుసూధన రావులు జ్ఞాపికలను ప్రధానం చేశారు. ఈ సమావేశంలో ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు వీరయ్య, యల్లయ్య, మనోజ్,శ్రావణ్ కుమార్,రామిరెడ్డి,అభిరామ్,ముఖేష్ కుమార్ నగార్,మణికంఠ,మంగాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశంలో విద్యుదీకరణ వందేళ్ల ప్రస్థానం, రాబోయే కాలంలో విద్యుత్ రైళ్ల అవసరాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, సీనియర్ సబార్డినేట్లు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా,అదనపు డిఆర్‌ఎం సుధాకర్‌లు మీడియాతో మాట్లాడుతూ గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో వంద నుంచి 250విద్యుత్ రైలు ఇంజన్‌లకు మరమత్తులు నిర్వహించేందుకు అనువుగా విద్యుత్ లోకో షెడ్డు నిర్మాణపు పనులు 85శాతం మేర పూర్తి అయ్యాయన్నారు. మిగిలిన పనులు సైతం వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.

# వాట్సప్‌ద్వారా దుర్గమ్మ భక్తులకు సేవా సౌకర్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** దుర్గమ్మ భక్తులు ఇకపై వాట్సప్‌ద్వారా తమకు కావాల్సిన సేవలు బుకింగ్, విరాళాలు అందించవచ్చని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. 9552300 009 వాట్సప్ నెంబర్‌కు హాయ్ అనే మెసేజ్ పంపితే భక్తులకు కావాల్సిన సేవలను బుక్ చేసుకోవచ్చన్నారు.


### నేడు గిరి ప్రదక్షణ

నేడు మాఘశుద్ధ పౌర్ణమి పర్వదినాన గిరి ప్రదక్షణను నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. ఉదయం 5.55 గంటలకు ఘాట్‌రోడ్డు వద్ద వేంచేసి యున్న శ్రీ కామథేను మాత ఆలయం వద్ద ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమవుతుందని భక్తులు విశేషంగా పాల్గొని దుర్గమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఇఓ తెలిపారు.

# జెఇఇ మెయిన్-2025 (సెషన్ 1)లో నారాయణ ఆల్‌టైమ్ రికార్డ్!

## 300 మార్కులకుగాను 300 మార్కులతోపాటు.. 100 పర్సంటైల్ సాధించిన నారాయణ విద్యార్థి బణి బ్రత మాజి

## దేశవ్యాప్తంగా 14 మంది 100 పర్సంటైల్ సాధించగా వారిలో ఐదుగురు నారాయణ విద్యార్థులే




**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మంగళవారం విడుదలైన జెఈఈ మెయిన్-2025 తొలి విడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) వెల్లడించింది. యావత్ భారతదేశం నుండి మరి ఏ ఇతర విద్యాసంస్థ సాధించనటువంటి అరుదైన ఘనతను నారాయణ తన పేరున లిఖించుకుంది. 300 మార్కులకుగాను 300 మార్కులతో 100 పర్సంటైల్లో నారాయణ విద్యార్థి బణి బ్రత మాజి ఆల్‌టైమ్ రికార్డుతో చరిత్ర సృష్టించాడు. అంతే కాకుండా ఆయుష్ సింఘాల్, కుషాగ్ర గుప్తా,విషద్ జైన్, షివిన్ వికాష్.. 100 పర్సంటైల్ సాధించి పూర్తి అధిపత్యం ప్రదర్శించారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా 14 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించగా వారిలో ఐదు మంది నారాయణ విద్యార్థులు కావటం గమనార్హం అని తెలిపారు. అలాగే 8 రాష్ట్రాల్లో (తెలంగాణ, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్, చత్తీస్‌ఘడ్, తమిళనాడు, గుజరాత్) స్టేట్ టాపర్స్‌గా నిలిచారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలియజేశారు. వీరిలో ఎక్కువ మంది నారాయణ స్కూల్స్‌లో చదివిన విద్యార్థులే కావటం గమనార్హం. ఇలా ఎందరో విద్యార్థులు నారాయణలో చదివి తమ కలలను సాకారం చేసుకుంటున్నారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు తెలియజేశారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా రూపుదిద్దిన ఎన్‌లెర్న్ యాప్ ద్వారానే ఈ విజయం సాధ్యపడిందని వివరించారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జెఈఈమెయిన్ పరీక్ష కొరకు నారాయణ అందిస్తున్న అనితర సాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్స్, పటిష్ట ప్రణాళిక, స్టడీమెటీరియల్ మరియు నిబద్ధతతో కూడిన వారాంతపు పరీక్షల వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా ఎన్‌లెర్న్ యాప్‌ను రూపొందించటం జరిగిందన్నారు. దీని ద్వారానే ప్రాక్టీస్ మరియు అనాలసిస్ జరుగుతోందన్నారు. వీటి కోసం ప్రతి క్యాంపస్‌లో ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు. ప్రతిష్టాత్మక ఐఐటిలలో ప్రవేశం కొరకు నిర్వహించే జెఈఈ అడ్వాన్స్‌డ్ కొరకు కేవలం నారాయణ విద్యాసంస్థలకు చెందిన అత్యధిక శాతం విద్యార్థులు జెఈఈ మెయిన్ నుండి క్వాలిఫై కావటం గర్వంగా ఉందని వారు పత్రికా ముఖంగా తెలిపారు. అందుకే ఐఐటీకి కేరాఫ్ అడ్రస్ నారాయణే అని మరోసారి నిరూపించామన్నారు.



## ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే ఏపీ లిక్కర్ స్కాం పది రెట్లు పెద్దది

పార్లమెంట్‌లో ప్రస్తావించిన అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్

వివరాలు 8లో..



## పలు పోలీస్ స్టేషన్ లను అకస్మిక తనిఖీ చేసిన డీజీపీ

వివరాలు 8లో..




# గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

**1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదు**
**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాత వార్త :

గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని మేము బలంగా నమ్ముతున్నాము. అందుకే వారికి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి మేము నిరంతరం పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని, అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ

తరువాయి 8లో..



# 20 శాతం పెరగనున్న హెచ్‌పిసీఎల్ సామర్థ్యం

**వచ్చే దశాబ్దకాల ఇంధన అవసరాలకు తగ్గట్టు ఉత్పత్తి**

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

పెరుగుతున్న స్థానిక ఇంధన డిమాండ్‌ను తీర్చడానికి స్థానిక హెచ్పీసీఎల్ యాజమాన్యం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ చమురు శుద్ధి కర్మాగార సామర్థ్యాన్ని 20% వరకు పెంచాలని భావిస్తున్నారు. ప్రపంచంలో మూడవ అతిపెద్ద చమురు దిగుమతి, వినియోగ దేశంగా భారతదేశ నిలవాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో వింధన ఉత్పత్తిని పెంచేందుకు అడుగులు ముందుకు వేస్తోంది. వచ్చే దశాబ్దంలో పెరగనున్న అవసరాలను ఇప్పటికే అంచనా వేశారు దీనికి తగ్గట్టుగా ఉత్పత్తులు జరగాలని ప్రభుత్వం యోచిస్తోంది విశాఖలోని హెచ్పిసిఎల్ కర్మాగారం సామర్థ్యాన్ని రోజుకు 300,000 బ్యారెళ్లకు విస్తరించింది. ఈ సమాజాన్ని మరింత పెంచబోతోంది. హెచ్ పి సి ఎల్ కర్మాగార సామర్థ్యాన్ని 2-3 మిలియన్ (మెట్రిక్) టన్నులు అంటే రోజుకు 40,000-60,000 బ్యారెల్స్ పెంచడానికి రంగం సిద్ధం చేస్తోంది. దీని కోసం మేము బోర్డు ఆమోదం తీసుకోవాలి. దీనికి సంబంధించిన ఉన్నత స్థాయి అనుమతుల కోసం ఎదురుచూస్తోంది అని . కర్మాగార ఉన్నతాధికారులు తెలియజేస్తున్నారు. స్థానిక హెచ్పీసీఎల్ శుద్ధి కర్మాగారంలోని కొత్తగా నిర్మించిన రెండవ యూనిట్ కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఇందులో సంవత్సరానికి 3.5 మిలియన్ టన్నుల అవశేషాల అప్‌గ్రేడేషన్ యూనిట్ కూడా ఉంటుంది, దీని ద్వారా దాని డిస్టిలేట్ దిగుబడి 10% పెరుగుతుంది. దాని స్థూల శుద్ధి మార్జిన్ బ్యారెల్‌కు 3 డాలర్లు చొప్పున పెరుగుతుంది. ఇది 2.6 మిలియన్ టన్నుల డీజిల్ హైడ్రో డీసల్ఫరైజర్‌ను కూడా ఆన్‌లైన్‌లోకి తీసుకువస్తుంది. వాహనదారులు ఎలక్ట్రిక్ వాహనాల వైపు ఆకర్షితులవుతున్న సంగతి తెలిసిందే. పరిశ్రమలు తమ కార్బన్ అవశేషాలను తగ్గించడానికి డీజిల్-ఉత్పత్తి చేయబడిన విద్యుత్ నుండి పునరుత్పాదక శక్తికి మారుతున్నప్పటికీ, భారతదేశ ఆర్థిక వ్యవస్థ విస్తరణతో పాటు ఇంధన డిమాండ్ పెరుగుతుందన్న అంచనాలు కూడా ఉన్నాయి. ఇది ఇలా ఉండగా తన ప్లాంట్లను భవిష్యత్తుకు అనుకూలంగా మార్చడానికి, హెచ్పీసీఎల్ రాజస్థాన్‌లో రోజుకు 180,000 బ్యాలెన్స్ బార్మర్ శుద్ధి కర్మాగారంలో పెట్రోకెమికల్ ప్లాంట్‌ను కూడా నిర్మిస్తోంది. ఈ శుద్ధి కర్మాగారం భారతదేశంలోనే అత్యధిక పెట్రోకెమికల్ తీవ్రత కలిగిన మొదటి ప్లాంట్ కావడం గమనార్హం. బార్మర్ శుద్ధి కర్మాగారంలో ముడి చమురు ప్రాసెసింగ్ ఈ ఏడాది జూన్-జూలైలో ప్రారంభమవుతుండగా, పెట్రోకెమికల్ ప్రాజెక్ట్ డిసెంబర్ నాటికి కార్యకలాపాలు ప్రారంభించబోతోంది. రాజస్థాన్ శుద్ధి కర్మాగారాన్ని స్పాట్ ఆయిల్ కొనుగోళ్ల ద్వారా నిర్వహించాలని

తరువాయి 8లో..



## మార్చి 17 నుంచి ఏప్రిల్ 01 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

134 కేంద్రాల్లో పరీక్షలు రాయనున్న 29,997 మంది విద్యార్థులు

డీఈవోతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించిన ఇన్ఛార్జి డీఆర్వో సీతారామారావు



వివరాలు 8లో..

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

**బరిలో అభ్యర్థులందరూ అర్హులే**
**రిటర్నింగ్ అధికారి హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానంలో పోటీ చేసేందుకు నామినేషన్ వేసిన అభ్యర్థులందరి నామ పత్రాలు ఆమోదం పొందాయి. ఎన్నికల అబ్జెర్వర్ ఎం.ఎం. నాయక్ ఆధ్వర్యంలో.. అభ్యర్థుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో పరిశీలన ప్రక్రియను నిర్వహించారు. అభ్యర్థులు సమర్పించిన అన్ని పత్రాలను సునిశితంగా పరిశీలించారు. పది మంది అభ్యర్థులూ మొత్తం 20 సెట్లు సమర్పించగా అందులో నాలుగు సెట్లు సరిగ్గా


తరువాయి 8లో..



## మాఘ పౌర్ణమి జాతర ముస్తాబైన రేవు పోలవరం

సముద్ర స్నానాలకు ఏర్పాట్లు పూర్తి

పర్యవేక్షిస్తున్న అధికారులు





తరువాయి 8లో..



## శ్రీశ్రీశ్రీ నల్లమారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

వివరాలు 8లో..





## "దుకాణాల ధ్వంసం" వెనుక రూ.4 కోట్ల విలువ గల భూమి కబ్జా కుట్రలో భాగమా?

ఆరా తీసిన హెూం మంత్రి అనిత - ఎఫ్ ఐ ఆర్ నమోదు

లంకవానిపాలెం గ్రామానికి అండగా పైలా ప్రసాద రావు

8లో..

# గిరిజన గ్రామాలలో 'సిఆర్ఆర్సి'లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, విపత్కర పరిస్థితులలో మానసిక ఆందోళనలకు గురి కాకుండా వ్యవహరించాల్సిన పద్ధతులపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో కమ్యూనిటి రెజిలెన్స్ రిసోర్స్ సెంటర్ (సిఆర్ఆర్సి) లను ఏర్పాటు చేశారు. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) ఈ సెంటర్‌లకు సహకారం అందిస్తోందని ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్ గా వ్యవహరిస్తున్న గీతం సహాయ ప్రొఫెసర్ డాక్టర్ స్వాతి చిక్కాల తెలిపారు. గిరిజన గ్రామాలలో ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం, స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రమైన వాతావరణం పట్ల అవగాహన కలిగించడంతో పాటు ఉచిత వైద్య శిభిరాల







తరువాయి 8లో..

## అప్పన్న ఆలయంలో వర్షపు నీటి లీకేజీలకు చెక్

9 నెలల్లో ప్రాజెక్టు పూర్తికి ఒప్పందం





వివరాలు 8లో..

## సుమారు 25 లక్షల గంజాయి స్వాధీనం



వివరాలు 8లో..

## ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై సత్తాచాటిన అవంతి విద్యార్థుల ప్రతిభ



8లో..



## ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో వి.ఎం.ఆర్.డి.ఎ ఛైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ ని గెలిపించాలని కోరుతూ వి.ఎం.ఆర్.డి.ఎ ఛైర్మన్, తాడేపల్లి గూడెం ఎం ఎల్ సి ఎన్నికల పరిశీలకులు ఎం వి ప్రణవ్ గోపాల్ విస్తృత ప్రచారం చేశారు. తాడేపల్లిగూడెం తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్

తరువాయి 8లో..

## ఈస్ట్ షిరిడి ఆలయంలో త్రై పూజా మహోత్సవాలు



వివరాలు 8లో..



## జూట్ మిల్ సమస్యపై చర్చలు

కార్మికులు, ఉద్యోగులకు న్యాయం చేయాలన్న ఎమ్మెల్యే గంటా

- వార్త 8లో..

# మార్చి 17 నుంచి ఏప్రిల్ 01 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు

## 134 కేంద్రాల్లో పరీక్షలు రాయనున్న 29,997 మంది విద్యార్థులు

## డీఈవోతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించిన ఇన్ఛార్జి డీఆర్వో సీతారామారావు

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

మార్చి 17 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా ఇన్ఛార్జి రెవెన్యూ అధికారి సీతారామారావు ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం వహించి పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని రకాల సాంకేతిక ప్రక్రియలను సకాలంలో పూర్తి చేసి పరీక్షల నిర్వహణకు అందరూ సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. మార్చి 17వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్, ప్రయివేటు, ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై డీఈవోతో కలిసి మంగళవారం ఉదయం కలెక్టరేట్ వీసీ హాలులో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.

**134 కేంద్రాలు, 29,997 మంది విద్యార్థులు**

సమీక్షలో భాగంగా డీఈవో ఎన్. ప్రేమ్ కుమార్ పలు వివరాలను వెల్లడించారు. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ ఒకటి వరకు 134 కేంద్రాల్లో జరిగే పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 28,523, ఓపెన్ విద్యార్థులు 1,404 కలిపి మొత్తం 29,997 మంది హాజరవుతున్నారని పేర్కొన్నారు. వారిలో బాలలు 15,094 మంది కాగా, బాలికలు 13,429 మంది ఉన్నారని వివరించారు. రెగ్యులర్ విద్యార్థులకు రోజూ ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు, ఓపెన్ విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అలాగే మార్చి 03 నుంచి 15వ తేదీ వరకు ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు రోజూ ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని వివరించారు. రెండు కేంద్రాల్లో జరిగే ప్రయోగ పరీక్షలకు 404 మంది, ఏడు కేంద్రాల్లో జరిగే థియరీ పరీక్షలకు 1,271 మంది హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు పూర్తి సమన్వయం వహించి పరీక్షలను విజయవంతంగా నిర్వహించటంలో పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా డీఈవో విజ్ఞప్తి చేశారు.

# మాఘ పౌర్ణమి జాతర ముస్తాబైన రేవు పోలవరం

## సముద్ర స్నానాలకు ఏర్పాట్లు పూర్తి పర్యవేక్షిస్తున్న అధికారులు

నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:



మాఘ పౌర్ణమి సందర్భంగా పెద్ద ఎత్తున సాగే జాతర కు సంబంధించి నిర్వహకులు ఇటు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎస్. రాయవరం మండల రేవు పోలవరం సముద్ర తీరం నలు దిక్కుల ఏర్పాట్లు చేశారు. బుధవారం తెల్లవారుజాము నుంచి మాఘ పౌర్ణమి జాతర మొదలవుతుంది ప్రసిద్ధి చెందిన జిల్లాలోని పూడిమడక ,రేవు పోలవరం తోపాటు సముద్రతీరాలు అనుకున్న గ్రామాల్లో ఈ మాఘ పౌర్ణమి జాతర జరుగుతుంది. సుమారు లక్ష మంది వరకు రేవు పోలవరం తీరానికి ముందు రోజు రాత్రి జాగారం చేసి తెల్లవారుజామున పుణ్యస్నానాలు ఆచరించడం ఆనవాయితీగా వస్తున్న పరిస్థితి సముద్ర తీరంలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం ఉన్న లక్ష్మీ మాధవస్వామి లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వేలాదిగా భక్తులు వస్తారని అంచనాలతో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరక్కుండా వస్త్రాలు మార్చుకోవడానికి మహిళలకు ప్రత్యేకంగా గదులు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాలు పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాన్ని కూడా కేటాయించారు. గజ్జ ఈతగాలను సిద్ధం చేశారు సీసీ కెమెరాలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతోపాటు డ్రోన్ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు. అనకాపల్లి ఆర్టీసీ డిపో ఈ సముద్ర తీర పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక బస్సులను కూడా నడిపేందుకు సిద్ధమయ్యారు. మంచినీటి కొరత లేకుండా వాటర్ ప్యాకెట్లతోపాటు అవసరమైన మంచినీటిని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సిద్ధం చేశారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చే భక్తులకు స్వచ్ఛంద సంస్థలు సాయిబాబా భజన మండలి సభ్యులు ముందుకు వచ్చి మజ్జిగ పులిహార పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మాఘ పౌర్ణమి జాతరకు ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నలుగురు సీఐ లు 15 ఎస్ఐలు, 210 మంది కానిస్టేబుళ్లు బందోబస్తుగా ఏర్పాటు చేశారు ఎస్. రాయవరం సీఐ లద్దు రామకృష్ణ బందోబస్తు వివరాలను స్థానిక విలేకరులకు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నర్సీపట్నం ఆర్డీఓ వివి రమణ, నర్సీపట్నం డివిజన్ పోలీస్ అధికారి పోతిరెడ్డి శ్రీనివాస్, లతోపాటు తాసిల్దార్ ,ఎండిఓ లు ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ మండల స్థాయి గ్రామస్థాయి అధికారులకు అక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎటువంటి సంఘటన ఎదురుకాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని జాతర విజయవంతం అయ్యేటట్లు కృషి చేయాలని సూచించారు. మాఘ పౌర్ణమి సందర్భంగా పుణ్యస్నానం చేసేందుకు రేవు పోలవరం తీరానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత రానున్నట్లు తెలిసింది.! అందుకు అవసరమైన బందోబస్తును సిఐ లద్దు రామకృష్ణ, ఎస్ఐ విభీషణరావు లు పర్యవేక్షిస్తున్నారు. మాఘ పౌర్ణమి జాతర విజయవంతంగా జరిగేటట్లు ప్రజలు సహకరించాలని ఆర్డీవో వివి రమణ కోరారు

# ఎం ఎల్ సి ఎన్నికల ప్రచారంలో వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్

(7వ పేజీ నుంచి తరువాయి)

వలవల బాబ్జీతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పలు ప్రైవేట్ విద్యా సంస్థలకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయులను కలిసి కూటమి పార్టీల తరుపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా పలు విద్యార్థి సంఘాల నాయకులను, పట్టభద్రుల ను కలిసి ప్రచారం చేస్తూ, కరపత్రాలను అందజేశారు.

# శ్రీశ్రీశ్రీ నల్లమారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

ఎలమంచిలి, ఫిబ్రవరి 11 ,ప్రభాతవార్త:

నియోజకవర్గ అచ్యుతాపురం మండలం నునపర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ నల్లమారమ్మ తల్లి అమ్మవారి పండుగ మహోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అప్పన్న ఆలయంలో వర్షపు నీటి లీకేజీలకు చెక్

## 9 నెలల్లో ప్రాజెక్టు పూర్తికి ఒప్పందం

సింహాచలం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :

సింహాచలం ఆలయంలో వర్షపు నీటి లీకేజీ నివారణ ప్రాజెక్టు చేపట్టేందుకు తొలి అడుగు పడింది. కొండపైన ఆనంద నిలయంలో మంగళవారం జరిగిన అవగాహన ఒప్పంద కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 11 వ శతాబ్దంలో ఈ దేవాలయాన్ని నిర్మించారు. ప్రస్తుతం వర్షం వస్తే ఆలయం లోపలి భాగం తడిచిపోతోంది. పలుమార్లు మరమ్మత్తులు చేసినప్పటికీ ఈ సమస్య వీడకపోవడంతో భక్తులు, ఆలయ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లోని ఆలయాల పైకప్పుల నుంచి లీకేజీలు నిరోధించడంలో అనుభవమున్న పుణేకు చెందిన లార్డ్ వెంకటేశ్వర చారిటబుల్, రెలిజియస్ ట్రస్ట్ సొంత నిధులతో సింహాచలం దేవస్థానంలోని దేవాలయం, కళ్యాణ మండపం, నివేదనశాలలో ఈ పనులు ప్రారంభించడానికి ముందుకు వచ్చింది. ఇప్పటికే ఈ సంస్థ తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి ఆలయంలో చేపట్టిన వర్షపు నీటి లీకేజీ నివారణ పనులు తుది దశకు చేరుకున్నాయి. శ్రీశైలం, సింహాచలం ఆలయాల్లో కూడా ఈ ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించింది. ఈ రెండిటిలో సింహాచలంలో ముందుగా పనులు చేపట్టి 9 నెలల్లో పూర్తి చేస్తారు. తిరుపతి ఐ.ఐ.టి., ఆర్కియాలజీ విభాగాల సూచనలు, సలహాలతో ప్రాజెక్టును పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రాజెక్టుకు రూ.4 కోట్లకు పైగా ఖర్చవుతుందని అంచనా. దేవాలయ కట్టడాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రాచీన సంప్రదాయ పదార్థాల మిశ్రమాన్ని వాడి లీకేజీలను అరికడతామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. సున్నం, అరబిక్ చెట్ల నుంచి సహజ సిద్ధంగా తీసిన జిగురు, బెల్లం, జనప నార, బెండకాయ, మినప పప్పు తదితరాలతో తయారు చేసిన మిశ్రమాన్ని వాడి భవిష్యత్ లో లీకేజీలు రాకుండా పైకప్పులకు ట్రీట్మెంట్ చేస్తామని వారు వివరించారు. గతంలో తాము చేపట్టక ముందు, చేపట్టిన తర్వాత ఆలయాల నమూనాలను ఎమ్మెల్యేకు చూపించారు. తిరుమల, శ్రీనివాస మంగాపురంలలో లీకేజీ నివారణ పనులను విజయవంతంగా పూర్తి చేశామని ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డైరక్టర్ (ఎపిగ్రఫీ) డాక్టర్ కె. మునిరత్నం రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ప్రాజెక్టుకు సంబంధించిన అవగాహన ఒప్పంద పత్రాలపై సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి.త్రినాధరావు, ట్రస్ట్ ప్రతినిధులు సంతకాలు చేశారు. ప్రాజెక్టు కన్సల్టెంట్ గా ఉన్న ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరక్టర్ ఆఫ్ కన్సర్వేషన్ రొమేయిల్ సింగ్ జెంబాల్, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, స్థానిక కార్పొరేటర్ పి.వి.నరసింహం, పార్టీ నాయకులు గుసిడి శంకర్రావు, పంచదార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# "దుకాణాల ధ్వంసం" వెనుక 4 కోట్ల విలువ గల భూమి కబ్జా కుట్రలో భాగమా?

## ఆరా తీసిన హోం మంత్రి అనిత ఎఫ్ ఐ ఆర్ నమోదు

## లంకవానిపాలెం గ్రామానికి అండగా పైలా ప్రసాద రావు

కె. కోటపాడు (అనకాపల్లి), ఫిబ్రవరి 11, ప్రభాత వార్త :

మండలంలోని లంకవాణి పాలెం గ్రామంలో కొద్ది రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు దుకాణాలను ధ్వంసం చేసిన విషయం అందరికి విదితమే. దుఖానాల ధ్వంసం వెనుక నాలుగుకోట్ల విలువ గల భూ కబ్జా దాగి ఉందన్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీనిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగింది. దీని వెనుక 4కోట్ల భూమి కబ్జా చేసేందుకు కుట్ర దాగి ఉందా లేదా అనేది పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేపడుతున్నారు. కుట్రలో ప్రతి కోణాన్ని దర్యాప్తు చేస్తున్నారు. అసలు దుకాణాలను ధ్వంసం చేసే అవసరం ఎవరికి ఉంది అనే కోణంలో పోలీసుల దర్యాప్తు జరుగుతుంది.

**స్పందించిన హోం మంత్రి అనిత ...?**

లంకవానిపాలెం వ్యవహారం రాష్ట్ర హోం మంత్రి దృష్టికి చేరినట్లు తెలుస్తుంది. ఈ విషయమై ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తుకు ఆదేశించినట్లు తెలుస్తోంది. దుకాణాలను ధ్వంసం వెనుక చాలా పెద్ద కుట్ర ఉన్నట్లు, దీని వెనుక చాలా పెద్ద స్థాయి వ్యక్తుల పాత్ర ఉన్నట్లు ప్రజలు కూడా భావిస్తున్నారు. ప్రత్యేక దర్యాప్తు బృందం సర్పంచ్ దొరబాబుని సంప్రదించినట్లు తెలుస్తుంది. ఆయన వారితో దుకాణాలను ధ్వంసం చేయించిన వారిని కఠినంగా శిక్షించాలని, తన దగ్గర ఉన్న ఆధారాలను అన్నింటినీ పోలీసులకు, ప్రత్యేక దర్యాప్తు బృందానికి అప్పగించినట్లు తెలిసింది. దీనిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు అయినట్లు తొందరలో పోలీసులు దోషులను శిక్షించనున్నట్లు సర్పంచ్ దొరబాబు మీడియాకు తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామంలోని బాధితులకు, గ్రామ ప్రజలకు పైలా ప్రసాద రావు తన వంతు సహకారం అందించి అండగా నిలిచారు. దుకాణాలను అక్కడి నుంచి తొలగించడానికి గ్రామంలోని వ్యక్తులే కిరాయి ఇచ్చి కొంతమంది దుండగులను రప్పించి దుకాణాలను రాత్రికి రాత్రే పెట్రోలు పోసి తగలపెట్టేందుకు ఒడిగట్టారని, 4 కోట్ల స్థలాన్ని ఆక్రమించడానికి చేసిన ప్రయత్నంగా గ్రామస్తులు అనుకుంటున్నారు. విచిత్రమేమంటే ఇది చేయించాల్సిన అవసరం ఎవరికి ఉందో గ్రామంలో అందరికీ తెలిసిన విషయమే. దుకాణాలను ధ్వంసం చేసిన వారు తమకు అడ్డు వస్తే మనుషులు ప్రాణాలు తీయడానికైనా వెనుకాడరని లంకవాణి పాలెం గ్రామంలో చర్చ సాగుతోంది.

**త్వరలో దోషులను పట్టుకుంటాం...**

ఈ విషయమై త్వరలో దోషులను పట్టుకుంటామని కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు తెలిపారు. ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు, దర్యాప్తు చేస్తున్నట్లు, దోషులను త్వరలోనే శిక్షించనున్నట్లు వెల్లడించినట్లు సర్పంచ్ దొరబాబు తెలిపారు.

# ఈస్ట్ షిరిడి ఆలయంలో ట్రై పూజా మహోత్సవాలు

విశాఖపట్నం ఫిబ్రవరి 11, ప్రభాత వార్త :

ఈస్ట్ షిరిడి బాబా ఆలయంలో ట్రై పూజా మహోత్సవాలు బోత్రా షిప్పింగ్ ఆధ్వర్యంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి భక్త బృందం చే మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు అనేక రకాల రత్నాలు, బుగ్గ వేలు వేసుకొని భక్తిశ్రద్ధలతో పాదయాత్ర గా పెద్ద వాల్టర్ గ్రామంలోకి చేరుకున్నారు. మాలలు ధరించే భక్తులు తెల్లని వస్త్రాలు ధరించి 11 రోజులపాటు స్వామివారి దీక్షను చేపట్టారు. ఈస్ట్ బాబా ఆలయ అధికారులు ఎవరికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టారు. ఎక్కడ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రాఫిక్ నియంత్రిస్తూ పోలీసులు సహాయ సహకారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి నీ దర్శించుకున్నారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం కంటే ఏపీ లిక్కర్ స్కాం పది రెట్లు పెద్దది

## పార్లమెంట్ లో ప్రస్తావించిన అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్

అనకాపల్లి , ఫిబ్రవరి 11, ప్రభాత వార్త :

ఢిల్లీ లో జరిగిన లిక్కర్ స్కాం కంటే ఆంధ్రప్రదేశ్ లో జరిగిన స్కాం పదిరెట్లు పెద్దదని, దీనిపై విచారణ జరపాలని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కోరారు. మంగళవారం లోకసభ జీరో అవర్లో ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశాన్ని పార్లమెంట్ లో అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సీఎం రమేష్ ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్లో 2019 వైయస్ఆర్సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మద్యం దుకాణాలు ప్రైవేట్ నుండి ప్రభుత్వ మద్యం దుకాణాలు గా మార్చి వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. మద్యం దుకాణాల్లో వైయస్ఆర్సీపీ హయాంలో కాంట్రాక్ట్ పద్ధతుల్లో ఉద్యోగస్తులను నియమించి ఐదేళ్ల కాలంలో దాదాపు ఒక లక్ష కోట్లు అమ్మకాలు జరిగితే మొత్తం నగదు రూపంలో తీసుకున్నారని ఒక్క రూపాయి కూడా డిజిటల్ గా తీసుకోలేదు అన్నారు. ఢిల్లీ లో జరిగిన లిక్కర్ స్కామ్ కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో 10 రెట్ల పెద్ద స్కామ్ అని దాదాపు ముప్పై వేల కోట్ల రూపాయలు స్కామ్ జరిగిందని ఆరోపించారు. వైసీపీ హయాంలో మద్యం దుకాణలులో మద్యం అమ్మకాలు కేవలం నగదు రూపంలోనే మాత్రమే జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇన్ని కోట్ల రూపాయలు అమ్మకాలు లో ఒక్కటి కూడా డిజిటల్ గా లావాదేవీ జరిగిన దాఖలాలు లేవు అని కొన్ని వేల కోట్లు రూపాయలు దారి మళ్లించారని గత ప్రభుత్వం లో జరిగిన లిక్కర్ స్కాంపై విచారణ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై సత్తాచాటిన అవంతి విద్యార్థులు ప్రతిభ

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో నేషనల్ లెవెల్ హ్యాకథాన్ ఆన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పైన నిర్వహించిన సాంకేతికత నైపుణ్య ప్రదర్శనలో పాల్గొన్న అవంతి కళాశాల విద్యార్థులు సత్తా చూపారు. వివిధ దేశాల కళాశాలలు నుండి సుమారు 1600 మంది విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రయోగాలలో తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తయారు చేసిన నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ ఆన్ కంప్యూటర్ విజన్ ఆధారిత రోబోకు ప్రథమ బహుమతిని అందుకున్నారు. అవంతి విద్యాసంస్థల చైర్మన్, గౌరవనీయులైన ముత్తంశెట్టి శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించి ఇటువంటివి మరెన్నో గొప్ప విజయాలను అందుకోవాలని వారిని ప్రశంసించడం జరిగింది. ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ, డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్, కంప్యూటర్ సైన్స్ – ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగాధిపతి లక్ష్మి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# సుమారు 25 లక్షల గంజాయి స్వాధీనం

అనకాపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాత వార్త :

సుమారు 25 లక్షల విలువ చేసే గంజాయి ని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. మాకవరపాలెం పోలీసులు పైడిపాల జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్న బొలెరో వ్యాన్ ను, 3 మోటార్ సైకిల్ ను వెంబడించి నలుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు రూ.25,75,000/- విలువ గల 515 కేజీల గంజాయి, ఒక బొలెరో వ్యాన్, మూడు మోటార్ సైకిల్స్, 4 సెల్ ఫోన్ లను, వ్యాన్ రికార్డ్స్ ను మధ్యవర్తులు సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తుహిన్ సిన్హా వివరాలను వెల్లడించారు. మంగళవారం ఉదయం 10.30 గం., లకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు, నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్.రేవతమ్మ, మాకవరపాలెం ఎస్సై పి.దామోదర్ నాయుడు సిబ్బంది మధ్యవర్తుల సమక్షములో పైడిపాల జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు చేయు చుండగా ఏపీ 02 టీసీ 1400 నెంబర్ గల బొలెరో వ్యాన్, మూడు మోటార్ సైకిళ్ళు నర్సీపట్నం వైపు వస్తుండగా, పోలీస్ సిబ్బంది సదరు వాహనాలను ఆపగా, వ్యాను, బైక్ ల పైన ఉన్న ఆసాములు వారి వాహనములు ఆపి పారి పోవు చుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితులు చింతపల్లి, కోరాపుట్, మాకవరపాలెం, నర్సీపట్నం కు చెందిన నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. బొలెరో వ్యాను ను పరిశీలించగా వ్యాను వెనుక వైపు 22 ప్లాస్టిక్ గోనె సంచులలో గంజాయి ఉన్నది, బొలెరో వ్యాను డాష్ బోర్డు లో నగదు రూ.1,500/-, 01 సెల్ ఫోన్, వ్యాను రికార్డు లు ఉన్నవి. మరియు మూడు మోటార్ సైకిల్స్ టాంక్ కవర్ లో మూడు సెల్ ఫోన్ లు ఉన్నవి. నలుగురు నిందితులను, 515 కేజీల గంజాయి, ఒక వ్యాను, మూడు మోటార్ సైకిల్ ను, నాలుగు సెల్ ఫోన్ లు తో పాటు వ్యాను రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. కాగా గంజాయి పట్టుకున్న సిబ్బందిని నర్సీపట్నం డీఎస్పీ పోతురెడ్డి శ్రీనివాస రావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు , ఎస్.బి ఇన్స్పెక్టర్ బాల సూర్యారావు, నర్సీపట్నం రూరల్ సి.ఐ ఎల్.రేవతమ్మ , మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడు, నాతవరం ఎస్సై సిహెచ్.భీమరాజు, మాకవరపాలెం హెచ్.సి డి.నరసింగరావు, పి.సిలు సి.హెచ్ రామకృష్ణ, ఏ.సంతోష్ కుమార్, హెచ్.జి ఎల్.గంగరాజు మరియు ఐటి కోర్ టీమ్ మూర్తి ని అనకాపల్లి ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ మీడియా సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు పాల్గొన్నారు.

# పలు పోలీస్ స్టేషన్‌లను అకస్మిక తనిఖీ చేసిన డీఐజీ

అనకాపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాత వార్త :

విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి మంగళవారం ఎలమంచిలి నియోజకవర్గంలో పలు పోలీస్ స్టేషన్ లను అకస్మిక తనిఖీ చేశారు. ఆయన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి పూడిమడక మెరైన్ పోలీస్ స్టేషన్, అచ్యుతాపురం, రాంబిల్లి పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాఘ పౌర్ణమి సందర్భంగా భక్తులు జాగరణ చేసి సముద్ర తీరంలో పుణ్య స్నానాలు ఆచరించి సమీపంలో ఆలయాలను సందర్శించుకునే సందర్భంగా అనకాపల్లి జిల్లా పోలీసులు, మెరైన్ పోలీసులు, భక్తుల భద్రత, బందోబస్తు విధులు, వాహనాలు పార్కింగ్ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకుని సూచనలు చేశారు. గజ ఈతగాళ్లను, బోట్లను ఏర్పాటు చేసి పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా ప్రజల భద్రతకు హెచ్చరికలు జారీ చేయడం, సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల నిఘా ద్వారా పర్యవేక్షించాలన్నారు. సంస్కృతిక కార్యక్రమాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటన జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్, రాంబిల్లి ఇన్స్పెక్టర్ సి.హెచ్.నర్సింగరావు, పూడిమడక మెరైన్ ఇన్స్పెక్టర్ సింహాద్రి నాయుడు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జూట్ మిల్ సమస్యపై చర్చలు

## ఎకార్మికులు, ఉద్యోగులకు న్యాయం చేయాలన్న ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:

చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న చిట్టివలస జూట్ మిల్ సమస్యను కొలిక్కి తీసుకురావడంలో భాగంగా యాజమాన్యం, కార్మిక, ఉద్యోగ సంఘాలతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎం.వి.పి. కాలనీలోని తన కార్యాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. కార్మికులు, ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించడానికి యాజమాన్యం తరపున బజారియా అంగీకరించారు. పి.ఎఫ్., గ్రాట్యూటి తదితర అంశాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులతో చర్చించాలని నిర్ణయించారు. కంపెనీ క్వార్టర్స్ లో ఉంటున్న కార్మికులు, మిల్ మూసివేసిన తర్వాత కూడా యాజమాన్యం సూచనతో నెలలు తరబడి పని చేసిన వారికి న్యాయం చేయాలని యాజమాన్యానికి ఎమ్మెల్యే సూచించారు. ఉద్యోగులు, సరఫరాదారుల నుంచి సేకరించిన డిపాజిట్లు తిరిగి చెల్లించాలని చెప్పారు. కార్మికులు, ఉద్యోగుల హక్కులకు భంగం కలుగకుండా చూడాలన్నారు. రెండు రోజుల్లో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ తో ఇరు పక్షాలు సమావేశమై వివిధ అంశాలపై ఒక అవగాహనకు రావాలన్నారు. యాజమాన్యం తరపున బజారియో, లలిత్ మోహన్, రామ్ కుమార్, కార్మికులు, ఉద్యోగుల నుంచి కాకరపూడి వరహాల రాజు, పడాల రమణ, అల్లు బాబూరావు, కొండేపు ఈశ్వరరావు, చిలకా దేముడు రామారావు, అచ్యుతరావు, ప్రసాదరెడ్డి, దల్లి అప్పలరెడ్డి, ఎం. ఆదినారాయణ, కైలాస రెడ్డి పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

(7వ పేజీ నుంచి తరువాయి)

గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తేవడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యిందని, దాని పునరుద్ధరణకు మేము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం మాకు ఏమాత్రం లేదని, అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని... అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజన సోదరులను కోరుతున్నామని చెప్పారు. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని ప్రకటిస్తున్నామని తెలిపారు.

# 20 శాతం పెరగనున్న హెచ్‌పిసీఎల్ సామర్థ్యం

(7వ పేజీ నుంచి తరువాయి)

కంపెనీ యోచిస్తోంది. యూనిట్లు స్థిరీకరించబడిన తర్వాత వచ్చే ఏడాది నుండి ప్లాంట్ కోసం వార్షిక ముడి చమురు కొనుగోలు ఒప్పందాలను కుదుర్చుకోనున్నారు. హెచ్పిసిఎల్ పశ్చిమ భారతదేశంలో రోజుకు 190,000 బ్యారల్స్ ముంబై శుద్ధి కర్మాగారాన్ని కూడా నిర్వహిస్తోంది. కంపెనీ ఏటా 21 మిలియన్ టన్నుల ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది, స్పాట్ మార్కెట్ల నుండి దాదాపు 8 మిలియన్ నుండి 9 మిలియన్ టన్నులు సేకరిస్తున్నారు.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

(7వ పేజీ నుంచి తరువాయి)

లేకపోవటంతో తిరస్కరణకు గురయ్యాయి. అయితే అభ్యర్థులు ప్రత్యామ్నాయ సెట్లు సమర్పించటంతో వాటిలో సరైన వాటిని రిటర్నింగ్ అధికారి పరిగణనలోకి తీసుకొని ఆమోదించారు. ప్రమాణాలకు అనుగుణంగా అందరి పత్రాలు ఉండటంతో పది మంది అభ్యర్థుల తాలూక నామినేషన్లను ఆమోదిస్తూ రిటర్నింగ్ అధికారి నిర్ణయం వెలువరించారు. అభ్యర్థుల సమక్షంలో జరిగిన పరిశీలన ప్రక్రియలో భాగంగా రిటర్నింగ్ అధికారి ఒక్కో అభ్యర్థి తాలూక పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థులు సమర్పించిన పత్రాల తాలూక వివరాలను మిగిలిన వారికి తెలిసేలా చదివి వినిపించారు.

**20 సెట్లకు గాను 16 ఆమోదం పొందాయి**

ఫిబ్రవరి 03 నుంచి 10వ తేదీ సాయంత్రం వరకు జరిగిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మొత్తం 10 మంది అభ్యర్థులు 20 సెట్లను సమర్పించారు. సత్తలూరి శ్రీరంగ పద్మావతి, పెదపెంకి శివప్రసాద్, సుంకర శ్రీనివాసరావు, పోతల దుర్గారావులు రెండేసి సెట్లు వేయగా వాటిల్లో ఒక్కొక్కటి తిరస్కరణకు గురయ్యాయి. ప్రమాణాలకు అనుగుణంగా అర్హత కలిగిన మిగిలిన సెట్లు ఆమోదం పొందాయి. పాకలపాటి రఘువర్మ, గాదె శ్రీనివాసులు నాయుడు, కోరెడ్ల విజయగౌరి మూడేసి సెట్లు వేయగా అన్నీ అర్హత సాధించాయి. కోసూరు రాధాకృష్ణ, నూకల సూర్యప్రకాష్, రాయల సత్యన్నారాయణ ఒక్కో సెట్ వేయగా ఆమోదం పొందాయి.

**తుది జాబితా ప్రకారం 22,493 మంది ఓటర్లు**

తుది విడత జాబితా ప్రకారం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 22,493 మంది ఓటర్లు ఉన్నారని ఒక అభ్యర్థి అడిగిన ప్రశ్నకు బదులుగా రిటర్నింగ్ అధికారి, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. తొలి విడత జాబితా ప్రకారం 21,555 మంది ఓటర్లు ఉండగా ఫిబ్రవరి 10వ తేదీ నాటికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తుది జాబితా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. కొత్తగా 938 మంది ఓటర్లు పెరిగారని వివరించారు. 13వ తేదీన సాయంత్రం 03.00 గంటల వరకు నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ ఉంటుందని, అదే రోజు సాయంత్రం 03.30 గంటలకు పోటీలో ఉండే అభ్యర్థులందరితో సమావేశం ఉంటుందని హాజరుకావాలని రిటర్నింగ్ అధికారి విజ్ఞప్తి చేశారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో ఇన్ఛార్జి డీఆర్వో సీతారామారావు, ఎన్నికల సెల్ అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలలో 'సిఆర్ఆర్సి'లు

(7వ పేజీ నుంచి తరువాయి)

ద్వారా ఆరోగ్య సమాచారాన్ని నమోదు చేస్తున్నామని ఆమె వెల్లడిరచారు. అలాగే స్థానిక గిరిజనులకు తాగు నీటిని శుభ్ర పరుచుకునే విధానం, స్థానికంగా లభించే ఉత్పత్తులతో ఉపాధిని పెంచుకొనే పద్ధతులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు సోకకుండా రక్షించుకొనే పద్ధతులను, అలాగే గ్రామాలలోని యుక్త వయస్సుల్కొన బాలికలకు రుతుస్రావం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను, పోషకాహర లోపాల వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తున్నామని ఆమె తెలిపారు. గీతం వైద్య బృందాలు, స్వచ్ఛంద సంస్థలతో కలసి ప్రతి శని, ఆదివారాలలో క్రమం తప్పక గిరిజన గ్రామాలకు వెళుతూ వారికి అండగా నిలుస్తున్నారు.

**అరకు, పాడేరులలో గీతం సైన్స్, టెక్నాలజి హబ్‌ల ఏర్పాటు:**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో అరకు, పాడేరు మండలాలలోని 12 గిరిజన గ్రామాలలో గిరిజనులు సామాజిక, ఆర్థిక స్వావలంబన సాధించడానికి వివిధ ఆధునిక స్వయం ఉపాధి మార్గాలపై నిరంతర శిక్షణ అందించడానికి దాదాపు 4 వేల మంది గిరిజనులకు లబ్ధి పొందేలా గీతం సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ (ఎస్‌టిఐహబ్)లను ఏర్పాటు చేసింది. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) కు అనుబంధ సీడ్ (సైన్స్ ఫర్ ఈక్విటీ ఎంపవర్‌మెంట్ అండ్ డవలప్‌మెంట్) డివిజన్ దీనికి సహకారం అందిస్తోంది. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ ఐ.శరత్‌బాబు ఈ ప్రాజెక్టుకు ప్రధాన పర్యవేక్షకుడుగా వ్యవహరిస్తున్నారు. గీతం సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌ల ద్వారా రెండు సౌర ఆధారిత శీతల గిడ్డంగులు, వెజిటబుల్ ప్రోసెసింగ్ యూనిట్‌లను పాడేరులో ఏర్పాటు చేశారు. ఎంపిక చేసిన గిరిజనులకు వారి ప్రాంతాలలోనే వలుసల పూల సాగు, వలుస గింజల నుంచి నూనెను వెలికి తీసే పద్ధతులు, వ్యర్థాలను పాడి పరిశ్రమలో పశువులకు ఆహారంగా ఉపయోగించే విధానం, వలుస పూల సాగు సమయంలో తేనె టీగల పెంపకం మరియు తేనె సేకరణ శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేసే పద్ధతులపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గిరిజన ప్రాంతాలలో ఈ ప్రాజెక్టు కొత్త వెలుగులను నింపగలదన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు

# విద్యార్థులకు శారీరక మానసిక ఆరోగ్యం ఎంతో అవసరం

ఆనందపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



విద్యార్థులకు శారీరక మానసిక ఆరోగ్యం ఎంతో అవసరమని ప్రముఖ యోగ గురువు జాడే గంగాధరరావు చెప్పారు. గంభీరం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థుల కోసం యోగా తరగతిని నిర్వహించారు. ప్రాణాయామం చేయడం వలన, యోగాసనాలు వేయడం వలన విద్యార్థులు రోజంతా ఉల్లాసంగా ఉంటారని, శారీరిక మానసిక ఆరోగ్యం లభిస్తుందని చెప్పారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ట్రైనీ టీచర్లు అందరూ ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ప్రధానోపాధ్యాయుడు యు వి వి ప్రసాద్ మాట్లాడుతూ యోగా చేయడం వల్ల ఎటువంటి శారీరక రుగ్మతలు లేకుండా ఎక్కువకాలం ఆరోగ్యంగా జీవించవచ్చని ప్రతిరోజు విద్యార్థులంతా యోగా చేయడం, ధ్యానం చేయడం మంచిదని చెప్పారు.అనంతరం యోగ గురువుని పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, లక్ష్మి ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క విద్యార్థిని చైతన్యవంతులు కావాలి.!

నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



ప్రతి ఒక్క విద్యార్థిని సైబర్ నేరాలు విషయంలో పూర్తిస్థాయిలో అవగాహన ఏర్పాటు చేసుకొని వాటి నుంచి ఎదుర్కొనేందుకు చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నక్కపల్లి మహిళా పోలీసులు పిలుపునిచ్చారు. సీఐ కె.కుమారస్వామి ఆధ్వర్యంలో మండలంలోని డిఎల్ పురం ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు దిశ చట్టం ర్యాగింగ్ విషయంపై పూర్తిస్థాయిలో మహిళా కానిస్టేబుల్ కే.కాశీ లక్ష్మి అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఉమెన్స్ పోలీస్ వెహికల్ సోమవారం డిఎల్ పురం చేరుకుంది. ఈ మేరకు అక్కడున్న విద్యార్థినిలతో చట్టాల పట్ల పూర్తి స్థాయి అవగాహన కల్పించారు. ఎక్కడైనా ఎటువంటి సంఘటనలు ఎదురైన తక్షణమే సమాచారం అందజేయాలని ధైర్యంతో ఎదురుకోవాలని సూచించారు. కానిస్టేబుల్ రమణ ఉన్నారు.

## మద్యం సీసాలు స్వాధీనం వ్యక్తిపై కేసు నమోదు

నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు టోల్ ప్లాజా సమీపంలో ఉన్న ఒక షాపులో అక్రమంగా మద్యం అమ్ముతున్న విషయం తెలుసుకున్న పోలీసులు తనిఖీలు నిర్వహించగా 27 మద్యం బాటిళ్లు స్వాధీనపరచుకున్నారు. సోమవారం సాయంత్రం సిఐ కె.కుమార స్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నిబాబు ఈ తనిఖీలు నిర్వహించారు. మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామానికి చెందిన అడపా రాము ఈమద్యం సీసాలు అమ్ముతున్నట్లు పట్టుబడ్డంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. హెచ్‌సి బంగారి ఉన్నారు.

## నక్కపల్లి ఆస్పత్రికి సిఏఆర్ఎం పరికరం.!

### సంతోషం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు -హెూంమంత్రి అనితకు అభినందనలు...

నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త





నక్కపల్లి 50 పడకల ఏరియా ఆస్పత్రికి రాష్ట్రప్రభుత్వం రూ.20 లక్షలు విలువైన సిఆర్ఎం మెషిన్లు సిద్ధం చేశారు. ఎముకుల వైద్యులు సేవల నిమిత్తం ఈ పరికరం సమకూర్చాలని జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఆసుపత్రికి అవసరమని భావించిన రాష్ట్ర హెూమ్ మంత్రి వంగలపూడి అనిత ప్రభుత్వానికి కోరడంతో వారం రోజుల క్రితం ప్రభుత్వం ఆస్పత్రికి ఈ పరికరాన్ని వైద్య ఆరోగ్యశాఖ అందజేసింది. నక్కపల్లి ఏరియా ఆస్పత్రి పరిధిలో సుమారు 30 కిలోమీటర్ల దూరం కలిగిన జాతీయ రహదారి ఉంది. నిత్యం ఎక్కడో ఒక చోట రోడ్డుప్రమాదాలు సంభవిస్తూ రోడ్డు ప్రమాదాలు గురవుతూ పలువురు క్షతగాత్రులపుతున్నారు. కాళ్లు చేతులు విరిగిన వారికి శస్త్ర చికిత్సలు చేసి వైద్యం అందించాలంటే అనకాపల్లి, విశాఖపట్నం తరలించాల్సి వస్తోంది అనే పరిస్థితి ఉత్పన్నమవుతుంది అటువంటి పరిస్థితుల్లో ఇటువంటి మిషన్ అవసరమని భావించి రాష్ట్ర హెూంమంత్రి ఏ విధంగా అయినా సమకూర్చాలని ఉద్దేశంతో రాష్ట్ర వైద్యశాఖ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేసినట్లు తెలిసింది.! గత ప్రభుత్వంలో ఆర్థోపెడిక్ సర్జన్లను నియమించడంతోపాటు, రూ.14లక్షలతో ఆధునిక మైన డిజిటల్ ఎక్స్ మెషిను సమకూర్చింది. క్షతగాత్రులకు శస్త్ర చికిత్స చేయడం కోసం తాజా గా ప్రభుత్వం ఈ సిఆర్ఎం మెషిన్లు సమకూర్చింది. ఈ మెషిన్‌లో చూస్తూ ఎముకలు విరిగిన రోగులకు స్క్రూలు బిగించడం, ప్లేట్లు అమర్చడం, ఆపరేషన్లు చేయడం, కేవైర్లు ఏర్పాటు చేయడం వంటి వైద్య సాయం అందించవచ్చు. శస్త్ర చికిత్స విజయవంతం అయిందా లేదా అనేది కూడా తెలుసుకునే అవకాశం ఉందని ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రవికిరణ్ చెబుతూ 20 వేల వరకు ఖర్చయ్యే అవకాశం ఉందని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ పరికరం వారంరోజుల క్రితం అమర్చడంతో సోమవారం ఈ పరికరం ద్వారా వైద్యులు తొలి ఆపరేషన్ చేసారు. విజయవంతంగా జరిగింది. అప్పలకొండ అనే వ్యక్తికి కాలు బొటన వేలు విరిగిపోవడంతో ఎక్రే తీసి ఈ సిఆర్ఎం మెషిన్లో చూస్తూ ఆపరేషన్ చేసి విరిగిన వేలు సరిచేసారు. ఈపరికరాన్ని ఉపయోగించి చేసిన తొలి ఆపరేషన్ విజయవంతం అయిందని వైద్యులు రవి కిరణ్ తెలిపారు. కొద్దిరోజుల్లో పూర్తిస్థాయిలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, టిడిపి మండల శాఖ అధ్యక్షులు ఈ మిషన్ సకాలంలో ఆసుపత్రికి చేరిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ ఈ విషయాన్ని తెలిపారు. విషయాన్ని స్పందించి సకాలంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఇటువంటి పరికరాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందంటూ ఆమెకు అభినందనలు తెలిపారు.

## ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ రహదారి నిర్మాణానికి చర్చ!


నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ కోసం సేకరించిన భూముల్లో భాగంగా మార్పు కోసం అవసరమైన రహదారి నిర్మాణ విషయమై మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ వివి రమణతో ఆర్ అండ్ బి అధికారులు సమావేశమయ్యారు. మండలంలోని కాగిత జాతీయ రహదారిని ఆనుకొని పాటిమీద జంక్షన్ వరకు ఏర్పాటు చేసే రహదారి విషయం అందుకు అవసరమైన భూసేకరణ జరిగిన సంఘటన పాఠకులకు తెలిసినదే..! ఈ మేరకు ఆర్ అండ్ బి అధికారులు ఎస్ఈఇఇన్ సుధాకర్ ఈ ఈ రమేష్ డిఈ రాధాకృష్ణ ఏఈ జ్యోతిశ్వర రావు వర్క్ ఇన్స్పెక్టర్ రాజు తదితరులు ఆర్డీవో వివి రమణ ఈ రమేష్ ఈ రహదారి నిర్మాణ విషయమై పూర్తిస్థాయిలో చర్చించారు. కాగిత నుంచి పాటిమీద జంక్షన్ వరకు వెళ్లే రహదారి మార్గంలో వేంపాడు రెవెన్యూ కలుపుకొని ఈ రహదారి నిర్మాణం జరుగుతుంది. సుమారు నాలుగున్నర కిలోమీటర్ల వరకు రహదారి నిర్మాణం జాతీయ రహదారి నీ కలుపుకొని బిటి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. సుమారు 150 అడుగుల రోడ్డు వేస్తారు ఈ నిర్మించే ఇండస్ట్రియల్ పార్క్ రహదారి విషయమై ఎంత మంది రైతులకు పరిహారం చెల్లించడం ఇంకా చెల్లించవలసిన వారు ఎవరైనా ఉన్నారా అనేది ఆర్ అండ్ బి అధికారులు ఆర్డీవో వివి రమణ తో చర్చించారు. పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించి ఉంటే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రహదారి పనులు మొదలు పెడతామని ఆర్డీవోకు తెలియజేశారు. కొంత మేరకు డి-ఫారం భూములు ఉన్న రైతులకు తప్ప సాగు పట్టాదారులు అందరికీ పరిహారం అందజేయడం జరిగిందని, కొద్ది రోజుల్లో వారికి కూడా పరిహారం పూర్తి స్థాయిలో చెల్లించడం జరుగుతుందని, అందుకోసం పరిశీలిస్తున్నామని ఆర్డిఓ ఆర్ అండ్ బి అధికారులకు తెలిపారు. ఈ రహదారి నిర్మాణానికి సంబంధించి 28 కోట్ల రూపాయలతో టెండర్ కూడా పూర్తయిందని ఆర్డీవోకు తెలియజేశారు. ఇప్పటికే 8 కోట్లు వరకు భూములు తీసుకున్న రైతులకు చెల్లించామని మిగతా వారికి కూడా చెల్లిస్తామని, ఈ రహదారి నిర్మాణానికి సంబంధించి 40 ఎకరాల వరకు సేకరించడం జరిగిందని కొద్ది రోజుల్లో భూమి మీకు అప్ప చెప్పడం జరుగుతుందని వారికి ఆర్డిఓ వివరించారు. ముందుగా ఆర్ అండ్ బి అధికారులు కాగిత నుంచి పాటిమీద జంక్షన్ వరకు ఉన్న రహదారి మార్గానికి సంబంధించిన భూములను మ్యాప్ ఆధారంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ ఈ రమేష్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రేపు పోలవరం -అడ్డరోడ్డు నుంచి దార్లపూడి వరకు పోయే రహదారి పనులు కొద్ది రోజుల్లో ప్రారంభం ఇదే కాకుండా అనకాపల్లి చోడవరం రహదారి పనులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. డిఈ నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారు.

## ప్రజలకు తెలిసిన చట్టాలు జగన్‌కు తెలియకపోవడం దౌర్భాగ్యం

అనకాపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



ప్రజలకు తెలిసిన చట్టాలు జగన్ రెడ్డికి తెలియకపోవడం దౌర్భాగ్యమని తెలుగు దేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు అన్నారు. ముఖ్యమంత్రిగా ఐదు సంవత్సరాలు పరిపాలన చేసిన పెద్దమనిషికి ప్రతిపక్ష హోదా ఎంత మంది ఉంటే వస్తుందో శాసనసభ రూల్స్ రెగ్యులేషన్ తెలుసుకోకుండా అహంకారంతో నియంతృత్వ పోకడలతో కౌరవ సభను నడిపి గతంలో ఎన్నడూ లేని విధంగా భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ శాసనసభకు మచ్చ తెచ్చిన వ్యక్తిగా జగన్ రెడ్డి ఘనతకి ఎక్కారని అన్నారు. వైఎస్ఆర్ సీపీ పార్టీకి కేవలం 11 మంది సభ్యులను ఉన్న పార్టీకి శాసనసభ రూల్ నెంబర్ 19 (4) ప్రకారం ప్రతిపక్ష హోదా ఉండదని రూల్స్ తెలియజేస్తున్నప్పటికీ, గతంలో సభలో తన నిర్వాహక అధికార పార్టీ ఎక్కడ విమర్శలు తావిస్తాడనే ఆలోచనతో జగన్ రెడ్డి కొత్త భాష్యాలు చెప్పున్నారని, ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానని, బ్లాక్మెయిల్ రాజకీయాలకు నాంది పలుకుతూ, అసెంబ్లీకి వెళ్లకుండా మొఖం చాటు వేసి మీడియాతో మాట్లాడుతూ, సభ కెళ్లిన మీడియాతో మాట్లాడిన ఒకటేనని చెబుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కి ఎంత సమయం ఇస్తే అంత సమయం ఇస్తే సభకు వస్తానని మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ శాసనసభలో సిపిఐ శాసనసభ్యులు సాంబశివరావు ప్రజా సమస్యలపై మాట్లాడి ప్రభుత్వానికి తెలియజేస్తున్న సమయాన్ని కూడా గుర్తెరగాలని, స్పీకర్ అవకాశం ఇవ్వలేదని గతంలో ఆరోజే శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కూడా వైసీపీ శాసనసభ్యులు సభకు వస్తే సమయాన్ని ఇస్తి సమయం కేటాయిస్తామని స్పష్టంగా చెప్పినా జగన్ రెడ్డి ఒంటెద్దు పోకడలతో మిగతా పదిమంది శాసనసభ్యులు సభకు వెళ్లాలని భావిస్తున్న ఆ నియోజకవర్గ సమస్యలు చెబుదామని ఆలోచనతో వస్తే సభకు వెళ్లనీకుండా వారిని కూడా అడ్డుకోవడం జగన్ రెడ్డి నీచ మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భోగిలింగేశ్వర దేవస్థానం ఛైర్మన్ కాండ్రేగుల సత్య నారాయణ, బీజేపీ నాయకులు బొడ్డేడ అప్పల నరసయ్య పాల్గొన్నారు.

## పిఎం కిసాన్ లబ్ది పొందాలంటే

### ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలి- వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్

నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మండలంలో వున్న రైతులు అందరూ ప్రత్యేక గుర్తింపు కోసం ఆర్ఎస్‌కేలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ సూచించారు. మండలంలో సుమారు 12750 పి ఎం కిసాన్ లబ్ధిదారులు ఉన్నాయని, ఇప్పటి వరకు 18విడతలు ద్వారా అందుకున్నారని, తదుపరి 19వ విడత చేకురాలి అంటే ఈ గుర్తింపు కార్డు ఉండాల్సిందేనని నమోదు సందర్భంగా రైతులకు తెలియజేశారు. కావునా రైతులు అందరూ నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఇందుకు అనుగుణముగా ఆర్ ఏస్ కే సిబ్బందికి సూచించారు. ఇందులో భాగముగా ఆర్ఏస్ కే సిబ్బంది రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేస్తున్నారు. వాటిని వివిధ ఆర్ఎస్‌కెలలో నమోదు ప్రక్రియ నీ ముందుగా పర్యవేక్షించారు. రైతులు అందరికీ త్వరిత గతిన పూర్తి చేయాలని ఆ విధంగా సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సంతూర్ ఉమెన్ స్కాలర్ షిప్‌కు ఎంపిక..!

నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త




సంతూర్ ఉమెన్ స్కాలర్‌షిప్ (2024-25) కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న 22 మంది విద్యార్థినిలు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డా.ఎం.శివయ్య మంగళవారం తెలిపారు. వీరికి ఒక్కొక్కరికి 24 వేలు చొప్పున వారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో జమవడం జరిగిందని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థు లకు ఇదొక గొప్ప అవకాశం అని తెలియజేశారు. ఈ స్కాలర్‌షిప్ కోసం పనిచేసిన అధ్యాపకులు వెంకటేశ్వర రావు, గణేష్‌లను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం







నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాకలో దుర్గాదేవి అమ్మవారి ఆలయ పదవ వార్షికోత్సవం ఘనంగా జరిగింది ఈ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించు కున్నారు. పురహితులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కొప్పిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. సామాజికవేత్త నవర నూకరాజు శర్మను ఆలయ కమిటీ పెద్దలు సత్కరించారు.

## గ్రామ దేవత తలుపులమ్మ తల్లి పండగలు

గొలుగొండ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



గ్రామదేవత శ్రీ తలుపులమ్మ తల్లి పండగలు పలు గ్రామాల్లో మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏటి గైరంపేట, పుత్తడి గైర్యం పేట, గుండుపాల గ్రామాల్లో అమ్మ వారి పండగ మహెూత్సవం నిర్వహిం చారు. గ్రామ దేవత కావడం ఏడాదికి ఒక రోజు జరిగే ఈ పండగలో గ్రామ దేవతకు మొక్కులు తీర్చేందుకు గుడులు వద్ద బారులు తీరారు. అమ్మవారికి ముక్కులు సమర్పించి తీర్చాలంటూ వేడుకుం టారు. గ్రామాల్లో భారీ విద్యుత్ దీపాలంకరణతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు తీర్థాలు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల ప్రజలతోపాటు బంధువులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

## గాదె శ్రీనివాసుల నాయుడు విజయానికి ఉపాధ్యాయులు ప్రచారం

నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్ని కల్లో పిఆర్‌టియు మిత్ర సంఘాల అభ్య ర్థిగా పోటీ చేస్తున్న డా.గాదే శ్రీనివాసులు నాయుడుకు మద్దతుగా పిఆర్‌టియు ఎస్. రాయవరం బృందం మండలంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొ న్నారు. ఎన్నికల ప్రచారంలో ఉపాధ్యాయుల నుండి అనూహ్య అనుకూల ప్రతిస్పందన చూస్తున్నామని సమన్వయకర్త సత్యనారాయణ తెలియజేశారు. ఉపా ధ్యాయుల సమస్యలకు పరిష్కారం విద్యారంగంలో పలు సంస్కరణలుకు నాంది పలకాలన్న శ్రీని వాసులు నాయుడు అవసరం ఎంతైనా ఉందని ఎన్నికల ప్రచారంలో ఉపాధ్యాయులు వారి ఆంతర్యాన్ని వెల్లడిం చారు. మరి ముఖ్యంగా మహిళలకు చైల్డ్ కేర్ లీవ్‌ను తమ ఉద్యోగ జీవిత కాలంలో ఏ సమయంలోనైనా వినియోగించుకునేలా ఒక కొత్త విధానాన్ని తీసుకొస్తామనడం, ఉపాధ్యాయుల హెల్త్ కార్డులు దేశం మొత్తం మీద అన్ని అన్ని ఆసుపత్రులు అనుమతించేటట్టు కొత్త విధానాన్ని నాయుడు ఎజెండాలో చేర్చ డం శుభ పరిణామం అని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ప్రధానో పాధ్యాయులు బంగారు శ్రీను, ప్రకాష్, నాగేశ్వరరావు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీ షర్టు పంపిణీ

నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మాఘ పౌర్ణమి జాతర సందర్భంగా ఎస్.రాయ వరం మండలం రేవు పోలవరం సముద్ర తీరం వద్ద పుణ్య స్నానాలు ఆచరించే సందర్భంలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఉండేటట్లు పోలీసులు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారు. అందులో భాగంగా జెడి కలెక్షన్స్ ఎస్.రాయవరం అడ్డరోడ్డుకు చెందిన వ్యాపారి జగదీష్ గజ ఈతగాలకు టీ షర్టు అందజేశారు. వీటిని సీఐ లడ్డు రామకృష్ణ చేతుల మీదుగా గజ ఈతగాళ్లకు పంపిణీ చేశారు. ఎస్సై విభీషణరావు, కానిస్టేబుల్ శ్రీను, అడ్డరోడ్డుకు చెందిన గుర్రం సూర్యారావు, జనసేన నాయకులు పప్పల శివ, కొవిరి మహేష్‌లు ఉన్నారు.

## మహిళా సంఘాలు ఖాతా నుండి రూ. 16 లక్షలు మళ్ళింపు.. ఏ.పి.యం.

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకు నుండి మహిళా సంఘాలకు తెలియకుండా ఏవిధమైన డాక్యుమెంటు లేకుండా రూ. 40 లక్షలు వారిఖాతా తో నగదుని వేసిన విషయంపై విచారణ పూర్తి అవుతుండగా మరో కొత్త పద్ధతి వెలుగులోకి వచ్చింది. 10 తేదీన రాజవొమ్మంగి వెలుగు కార్యాలయంలో విచారణ కు వచ్చిన ఏ. పి. డి. దేగలయ్యకు శరభవరం పంచాయితీ వనకరాయి గ్రామానికి చెందిన భవాని గ్రూపు మహిళలు తమకు జరిగిన అన్యాయంను తెలిపారు భవాని గ్రూపు బ్యాంకు ఖాతా నెంబర్ 049913100095936 నుండి గత ఏడాది జూలై 31 తేదీన రూ. 7.90 లక్షలు, ఆగస్టు 29 తేదీన రూ.8.20 లక్షలు నగదుని వేరే ఖాతాకు మల్లించారని బ్యాంకు వివరాలను ఇచ్చారని ఏ. పి. యం. రామాంజనేయులు మంగళవారం వెలుగు కార్యాలయంలో పాత్రికేయులకు తెలిపారు. రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకు ద్వారా 33 వి. ఓ లు పరిధిలో 558 ఎస్. హెచ్. జి లు బ్యాంకు లావాదీవీలు చేస్తున్నారు. ఈ ఏడాది 338 సంఘాలకు రూ. 21 కోట్ల 18 లక్షల 60 వేలు బ్యాంకు లింకేజి రుణాలను ఇచ్చారని ఏ.పి.యం అన్నారు. 2023 సం. ఏప్రిల్ నుండి ఇప్పటి వరకూ రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకు ద్వారా ఇచ్చిన రుణాలపై స్టేట్ మెంట్లు తీసుకొంటున్నామని ఏ.పి.యం వెల్లడించారు. బ్యాంకులో జరుగుతున్న అన్యాయంపై గిరిజన మహిళలు ఆధారాలుతో చెబుతున్నా యూనియన్ బ్యాంకు జిల్లా ఉన్నతస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదనేఆరోపణలు వినిపిస్తున్నాయి.

## గిరిజన చట్టాలకు కూటమి ప్రభుత్వం కట్టుబడే ఉంది..

చింతపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

గిరిజన హక్కులు, చట్టాలను పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో టీడీపీ మండలాధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్ర రావు అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. ఈసందర్భంగా టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలు, ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో జీవో నంబరు-3 పునరుద్ధరించి ఆదివాసీ యువతకు శతశాతం ఉపాధ్యాయ పోస్టులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 1/70 భూబదలాయింపు చట్టాన్ని సవరించే ఆలోచన కూటమి ప్రభుత్వానికిలేదన్నారు. వైసీపీ నాయ కులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఆదివాసీలు నమ్మరాదన్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు మాట్లాడుతూ భూబదలాయిపు చట్టాన్ని పటిష్టం చేసేందుకు పేసా కమిటీ ఎన్నికలు నిర్వహించిన ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుంద న్నారు. గత ఐదేళ్లు గిరిజన ప్రాంతంలో పాటించిన వైసీపీ ప్రభుత్వం గిరిజన హక్కులను అన్యకులాలకు దారాచత్తం చేసేం దుకు బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు కేబినెట్ తీర్మాణం చేసిందన్నారు. నాటి ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంద రవిబాబు, కమిటీ సభ్యుడు, మత్స్యరాస విశ్వేశ్వరరాజు షెడ్యుల్ ప్రాంతాల్లో గిరిజనేతరులకు 15సెంట్లు స్థలం కేటాయించా లని ప్రభుత్వానికి సిఫారసు చేసి భూబదలాయింపు చట్టానికి తూట్లుపొడిచారన్నారు. నాడు భూబదలాయింపు చట్టానికి వ్యతిరేకంగా పనిచేసిన నేతలు ప్రస్తుతం ఒకరు ఎమ్మెల్సీగా, మరొకరు ఎమ్మెల్యేగావున్నారన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు శాసన సభకు వెళ్లకుండగా ప్రజా సమస్యలను గాలికివదిలేసి గ్రామాల్లో కూటమి ప్రభుత్వంపై బురదజల్లేందుకు అసత్య ప్రచారు. చేస్తూ రాజకీయం చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకుల అసత్య ప్రచారాన్ని "నిజనులు విశ్వసించరాదని ఆయన పిలుపుని చ్చారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పెదిరెడ్ల బేశావుడు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఆరడ వీరబాబు, నాయకులు నాగంనాయుడు, వెంకట రమణ పాల్గొన్నారు.

## నేడు టిడిపి కార్యాలయం ప్రారంభం .. రాష్ట్ర హెూం మంత్రి అనిత రాక..!

నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



నక్కపల్లి మండల కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో నిర్మించిన టిడిపి పార్టీ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించనున్నారు. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు కొప్పిశెట్టి వెంకటేష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత బుధవారం మండలంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు మండలంలోని రేబాక గ్రామంలో అత్యంత వైభవంగా నిర్మించిన గూడుపమ్మ తల్లి నూతన మందిరాన్ని సందర్శించిన ఉన్నారని అనంతరం అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులు జయప్రదం చేయాలని వెంకటేష్ పిలుపునిచ్చారు.

## సముద్ర తీరంలో కట్టుదిట్టమైన భద్రత ప్రజలు సహకరించాలి: సీఐ కుమార స్వామి

నక్కపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



మాఘ పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానాలు ఆచరించే భక్తుల కోసం స్నానాలు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను సీఐ కే. కుమార స్వామి మంగళవారం సాయంత్రం పరిశీలించి తీరప్రాంతాల గ్రామ నాయకులు యువకులతోని మాట్లాడారు. పుణ్యస్నానాలు ఆచరించేటప్పుడు సముద్రం లోపలికి వెళ్ళవద్దని ఒడ్డునే పూజా కార్యక్రమాలు నిర్వహించుకొని స్నానాల ఆచరించాలని, తీరానికి వాహనాలతో రాకూడదని, కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే ఉంచాలని ఈ విధంగా ప్రత్యేకమైన బోర్డులు ఏర్పాటు చేశారు. మహిళలకు వస్త్రాలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ప్రజలందరూ సహకరించాలని గ్రామాల్లో మైకులు ద్వారా ప్రచారం నిర్వహించారు ఆయనతోపాటు ఎస్సై సన్నీ బాబు ఉన్నారు.

## 1/70 భు బదలాయింపు చట్టం మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదు..

పాడేరు,ఫిబ్రవరి11,ప్రభాతవార్త



1/70 భు బదలాయింపు చట్టం మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని అయితే వైసిపి గిరిజనులను మభ్యపెట్టే పనిలో ఉందని వాటిని గిరిజన ప్రజలు నమ్మవద్దని గిరిజన సహకార సంస్థ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బిర్రా నాగరాజు కోరారు. గిరిజనులతో టిడిపికి అవినాభావ సంబంధం ఉందని సిఏం చంద్రబాబుకు గిరిజనులంటే ఎంతో ప్రేమౌందన్నారు. 1/70 చట్టాన్ని పరిరక్షిస్తామని ఎందులి ఎటువంటి సందేహాలకు తావులేదన్నారు. ఆదివాసీ చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబ ఉందన్నారు. 1/70 పై గిరిజన ప్రజలు ఆందోళన చెందనవసరం లేదన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజనుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని జిసిసి డైరెక్టర్ నాగరాజు అన్నారు. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంధని కాపునా అపోహలను నమ్మవద్దని గిరిజన సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని బొర్రా నాగరాజు పేర్కొన్నారు.

## 1/70చట్టం పటిష్టంగా అమలు చేస్తాం..

### గిరిజన ప్రాంత ప్రజలను మభ్యపెట్టే విధంగా వ్యవహరిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు -మాజీ మంత్రి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి11,ప్రభాతవార్త



1/70చట్టాన్ని కూటమి ప్రభుత్వము పటిష్టంగా అమలు చేస్తుందని, వైసిపి పార్టీ ప్రలోభాలకు ఆదివాసులు గురికావద్దని మాజీ మంత్రి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొ న్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నియో జకవర్గ కేంద్రంలో తణుకు నియోజకవర్గ శాసన సభ్యులు క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక విలేకర్ల సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతంలో 1/70చట్టాన్ని కూటమి ప్రభుత్వము పటిష్టంగా అమలు చేస్తుందని వైసిపి పార్టీ ప్రలోభాలకు ఆదివాసులు ఎవ్వరు లొనుకవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఆదివాసీ హక్కులను ఎవ్వరు భంగం కలిగించిన పార్టీ పదవులకు రాజీనామా చేసి ఉద్యమిస్తం అన్నాను. 1917 నుంచి 1959 దాక చేసిన చట్ట సవరణలు అన్ని ఆదివాసీ ప్రాంతంలో సర్వ హక్కులు అడివాసులదే అని స్పష్టం చేసి ఉన్నాయి అని 1960 సం,, శ్రీకాకుళం రైతంగా సాయుధ పోరాటం భూమి కోసం జరిగిన ఉద్యమంలో అనేకమంది పోరాట త్యాగ ఫలితమే 1/70చట్టం అని ఆదివాసీ ప్రాంతంలో గిరిజన నేతరులతో పాటు ప్రభుత్వము కూడా గిరిజన నేతరే అని సమతా జడ్జి మెంట్లో సుప్రీం కోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఏజెన్సీలో బస్ డిపో, హాస్పిటల్స్‌తో పాటు ఏర్పాటు చేశాం అని మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీ అని అలాగే వైసిపి ప్రభుత్వ హయంలో విదేశి అంబేద్కర్ విద్యను బెస్ట్ అవైలబుల్ స్కూల్ సిట్స్ రద్దు చేసారని ట్రైకర్ ద్వారా అనేక సబ్సిడీ ఋణాలు పీవీటీజీ ఇతర కులాలకు ఇవ్వవలసి ఉన్నప్పటకి ఒక్కరికీ కూడా ఇవ్వలేని చేతకాని పరిపాలన వైసిపి ప్రభుత్వము దే అని ఆదివాసీ ప్రాంతంలో అభివృద్ధి సంక్షేమం ఉపాధి ఉద్యోగ అవకాశాలు కూటమి ప్రభుత్వందే అని అసెంబ్లీకి వెళ్ళని వైసిపి ఎంఎల్ఏ లను గెలిపించడం ఆదివాసుల దురదృష్టం అని వైసిపి మోసపూరిత అబద్ధపు వలలో పడవద్దని ఆదివాసీ ప్రజానీకానికి కోరుతున్నామని గిరిజన నేతరులకు సెంటున్నార భూమి పట్ట ఇవ్వాలి అని నాడు వైసిపి నిర్ణయించలేదా అని అది ఆదివాసీ హక్కుల చట్ట వ్యతిరేకం క్షాదా అని వైసిపి పై శ్రావణ్ ఆగ్రహం వ్యక్తం చేసారు తణుకు నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నేటి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు యధావిధిగా కొనసాగుతాయి : కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి11, ప్రభాతవార్త

ఈ నెల 12న నిర్వహించవలసిన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను యధావిధిగా కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 11వ తేదీన రద్దు చేసిన ప్రాక్టికల్ పరీక్షను తిరిగి ఎప్పుడు నిర్వహించేది ప్రకటిస్తామని చెప్పారు.

## నులిపురుగుల మాత్రను తల్లి వేయడంతో గొంతులో అడ్డం పడి చిన్నారి మృతి

### రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి

పాడేరు,ఫిబ్రవరి11, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా, మారేడుమిల్లి (మం) తాడేపల్లిలో అంగన్వాడీ సెంటర్‌లో అన్నం తిన్న వెంటనే నులి పురుగుల మాత్రను తల్లి వేయడంతో, గొంతులో అడ్డం పడి చిన్నారి మృతి చెందడం బాధాకరం-- ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన చనిపోయిన నాలుగేళ్ల చిన్నారి కత్తుల రస్మిత.. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంతుందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమశాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి హామీ ఇచ్చారు. చిన్నారి మృతి పై దర్యాప్తు చేసి, అంగన్వాడీ టీచర్, ఆయా, సూపర్ వైజర్ లను సస్పెండ్ చేయడం జరిగింది. తదుపరి సమగ్ర విచారణకు పోలీస్ అధికారులకు మంత్రి సంధ్యారాణి ఆదేశించారు.

**చిన్నారి మృతి బాధాకరం .. ఎఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్త, సూపర్వైజర్ సస్పెన్సన్**

**ఐటిడిఏ నుండి ఆర్థిక సహాయం..జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

మారేడుమిల్లి మండలం తాడేపల్లి అంగన్వాడీ కేంద్రంలో నులిపురుగుల్ మాత్ర మింగిన చిన్నారి కత్తుల రశ్మిత (5) మృతి చెందడం చాలా బాధాకరమని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆవేదన వ్యక్తపరిచారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సుమారు 92 శాతం మందికి నులి పురుగుల నివారణ నిమిత్తం అల్బెండజోల్ మాత్రలు వేయించడం జరిగిందని, మిగిలిన వారికి ఈ నెల 17న మాప్ అప్ కార్యక్రమంలో వేయాల్సి ఉందని కలెక్టర్ స్పష్టం చేసారు. ఐతే సోమవారం అందు బాటులో లేనందున రష్మితకు మంగళవారం అల్బెండజోల్ మాత్ర ముక్కను చిన్నారి తల్లి ద్వారా వేయించడం జరిగిందని, మాత్ర మింగిన అర గంటలోనే చిన్నారికి వాంతులు సంభవించి అప్పటికే తీసుకున్న ఆహారం శ్వాశ నాళాలకు చేరి ఊపిరి ఆడక మరణం సంభవించిందని కలెక్టర్ వివరించారు. మాత్రను జాతీయ నులి పురుగుల దినోత్సవం అయిన సోమవారం లేదా మాప్ అప్ రోజైన 17న వేయాల్సి ఉండగా మంగళవారం వేయడమే కాకుండా ప్రోటోకాల్ కు విరుద్ధంగా చిన్నరి తల్లి ద్వారా వేయించడాన్ని తప్పు పట్టిన కలెక్టర్ సంబంధిత ఎఎన్ఎం కె. చేలాయమ్మ, ఆశా వర్కర్ డి. సీతమ్మ అంగన్వాడీ వర్కర్ టి. నాగమణి, సూపర్వైజర్ పి. చిన్న సీతలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా మారేడుమిల్లి మెడికల్ అధికారులు డా. హరి కృష్ణ, డా. రాణి శిరీషలకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అందరు వైద్యాధికారులకు, సిడిపిఒలకు, సూపర్వైజర్లకు, అంగన్వాడి వర్కర్లకు, ఎఎన్ఎంలకు, ఆశా వర్కర్లకు విధి నిర్వహణలో అత్యంత జాగ్రత్త వహించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హెచ్చరించారు. ఐటిడిఎ నుండి రశ్మిత కుటుంభానికి ఆర్థిక సహాయం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## పాముకాటుతో బైక్ మెకానిక్ మృతి..?

కొయ్యూరు ఫిబ్రవరి11 ప్రభాతవార్త

మండలంలోని మంప పంచాయతీ చిక్కుడుపాడు గ్రామానికి చెందిన తూబె రాజబాబు (26) అనే యువకుడు గత రెండు రోజుల క్రితం పాము కాటుకు గురై ఆదివారం రాత్రి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిసింది. యువకుడు తూబె రాజబాబు బైక్ మెకానిక్ వర్క్ చేస్తున్నట్టు తెలిసింది. రెండు రోజుల క్రితం రాత్రి గ్రామానికి దరిలో బహిర్భూమి కై వెళ్లిన రాజబాబు పాము కాటుకు గురై, తొలుత నాటు వైద్యం పొంది ధీమాగా ఉండి, అటుపై సీరియస్ అవడంతో బంధువులు విశాఖ కేజీహెచ్ కు తరలించినప్పటికీ ఫలితం లేక ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచినట్టు తెలిసింది.

## 1/70 చట్టం రద్దు చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదు -కలెక్టర్ దినేష్ కుమార్



పాడేరు, ఫిబ్రవరి11,ప్రభాతవార్త

1/70 చట్టం రద్దు చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఎ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. గిరిజన చట్టాలను అమలు చేసేందుకు జిల్లా కలెక్టర్ చట్టాలను, హక్కులను పరిరక్షిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రకటించారని పేర్కొన్నారు. 1/70 చట్టాన్ని రద్దు చేస్తారనే అపోహలను గిరిజనులు నమ్మవద్దన్నారు. గిరిజన సంఘాల నేతలు, జెఏసి నేతలతో మంగళవారం కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన హక్కులకు భంగం కలగకుండా గిరిజన చట్టాలను పక్కాగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు. గిరిజన సంఘాల నేతల అభిప్రాయాలను సావధానంగా విని వాటికి వివరణ ఇచ్చారు. గిరిజన సంఘాల వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లామని దాని మీద ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేసారని చెప్పారు. మంగళవారం ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేశారని చెప్పారు.గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి 1/70 చట్టం మార్చే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని వెల్లడించారని అన్నారు. జిల్లాలో 600 ఎల్ ?? ఆర్ కేసులు ఉన్నాయని మూడు,నాలుగు నెలలో పరిష్కరిస్తామన్నారు. గిరిజన హక్కులు, చట్టాలు పరిరక్షణకు ఐటిడిఏ లలో ట్రైబల్ కౌన్సిల్ ఏర్పాటు చేస్తామన్నారు. తాహశీల్దారుల వద్ద అపరిష్కృ తంగా ఉన్న కేసులపై సమీక్షిస్తామన్నారు. గిరిజన ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి జరగడం లేదని స్పీకర్ వ్యాఖ్యానించారని చట్టం రద్దు చేయాలని అనలేదని వివరణ ఇచ్చారు. 1/70 చట్టం తీసేస్తామని స్పీకర్ చెప్పలేదని అన్నారని చెప్పారు. నిర్వహిస్తామన్నారు. అసదీకర ఆక్రమణలపై గిరిజనుల ఆదాయం పెంచడానికి సమావేశం ఉపాధి అవకాశాలు కల్పనకు పర్యాటకులు గిరిజన హోంస్టేలలో బస చేసేవిధంగా ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. సేవా రంగంలో తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం పొందడానికి అవకాశం ఉందన్నారు. గిరిజనేతరులు వీడియోలు పెట్టి ఏదో మాట్లాడితే గిరిజన ప్రాంతంలో చెల్లుబాటు కాదన్నారు. గిరిజన ప్రాంతంలో సర్వ హక్కులు గిరిజనులకే చెందుతాయన్నారు. గిరిజన సంక్షేమ ఎస్ డిసిలను నియమించాలని ఎస్ డి సి (గిరిజన సంక్షేమ) విభాగాన్ని బలోపేతం చేస్తామన్నారు.గిరిజన సంఘాల నేతలు అప్పల నర్స, రామారావు దొర, తడబరికి సురేష్ తదితరులు11 మాట్లాడుతూ గిరిజన సంఘాల నేతల వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లినందుకు జిల్లా కలెక్టరుకు కృతజ్ఞతలు తెలియజేసారు. గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు ఎంతమంది ఉన్నారో వివరాలు సేకరించాలని కోరారు. తామరపల్లి, యూ.సిడిపాలెంలో నకిలీ కుల ధృవ పత్రాలతో సర్పంచ్ పదవులకు పోటీ చేసారని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. పాడేరు ఏజెన్సీ కార్యాలయంలో సిబ్బంది కొరత వలన సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అనంతగిరి హైడ్రో పవర్ ప్రాజెక్టుపై కలెక్టర్ దృష్టి పెట్టాలన్నారు. గిరిజనేతరులు ఓటును మైదాన ప్రాంతాలకు బదలాయించాలని కోరారు. ఈ సమావేశంలో గిరిజన సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు ప్రకటనతో 48 గంటల బంద్ విరమణ

### 24 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో 1/70 చట్టం అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలి

పాడేరు,ఫిబ్రవరి11, ప్రభాతవార్త

1/70 చట్టాన్ని సవరించాలని స్పీకర్ అయ్యన పాత్రుడు వ్యాఖ్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి మరియు జిల్లా కలెక్టర్ స్పష్టమైన ప్రకటన చేయడంతో 48 గంట రాష్ట్ర మన్యం బంద్ విరమిస్తున్నట్లు ఆదివాసీ అఖిలపక్ష రాజకీయ, ప్రజా సంఘాల వేదిక ప్రకటించింది. అంటే ఈ నెల 12వ తేదీ( బుధవారం) మన్యం బంద్ విరమించినట్లు ప్రకటించారు1/70 చట్టం సవరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని, పకడ్బందీగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి ఎక్స్ లో పోస్ట్ చేసారు. గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కూడా మీడియా సమక్షంలో 1/70 చట్టం సవరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని ప్రకటించారు.ప్రభుత్వ ప్రకటనను జిల్లా కలెక్టర్ ఆదివాసీ అఖిలపక్ష రాజకీయ, ప్రజా సంఘాల వేదిక నాయకులను చర్చలకు ఆహ్వానించి ప్రభుత్వ వైఖరిని తెలియజేసిన మీడియా సమక్షంలో ప్రకటించారు. ఆదివాసీ అఖిలపక్ష రాజకీయ, ప్రజా సంఘాల వేదిక నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రకటనను స్వీకరిస్తున్నాం. కానీ రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పష్టమైన విధాన నిర్ణయాన్ని 24 నుండి ప్రభుత్వం నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో 1/70 చట్టం అమలుపై చర్చించాలని, ప్రభుత్వం 1/70 చట్టం సవరణ చేయాలన్న అయ్యన పాత్రుడు వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు .ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ మంత్రి ప్రకటనను స్వీకరిస్తున్నామని కానీ మరోవైపు 1/70 చట్టాన్ని ఉల్లంగిస్తూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ను నవయుగ కంపెనీ కేటాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. సి ఎంజి.ఓ నెం.3 పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించింది. 24 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఏజెన్సీ ఆదివాసీలకు 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ చట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. బంద్ సందర్భంగా పోలీసులు గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని నాయకులు కోరారు. నాన్ షెడ్యూల్డ్ గిరిజన గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని, భవిష్యత్ లో 1/70 చట్టం జోలికొస్తే తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవలసి వస్తుందని ప్రభుత్వానికి నాయకులు హెచ్చరిక జారీ చేశారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని ఆదివాసీ సంఘాలతో త్వరలో సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే ఎం. విశ్వేశ్వరరాజు, గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనరస, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, దండకారణ్య ఎంప్లాయిస్ ఆర్గనైజేషన్ కేంద్ర కమిటీ సభ్యులు సమర్ది మాణిక్యం, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ , ఆదివాసీ కాఫీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.లక్కు,ఆదివాసీ సేన కన్వీనర్ మంచు రాజబాబు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు వంతల నాగేశ్వరరావు, పెద్దబాయలు జెడ్పీటీసీ కూడ బొంజుబాబు, మాజీ ఎంపిపి సల్లంగి మహేష్ ,మహిళ సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1/70 చట్టంపై గిరిజనులు తప్పు దోవ పట్టిస్తున్న వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు..

పాడేరు,ఫిబ్రవరి11,ప్రభాతవార్త



5 షెడ్యూల్లో 1/70 చట్టాన్ని అంశంను తెరపై తీసుకువచ్చి గిరిజనులను తప్పు దోవ పట్టిస్తున్న వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలకు కార్యకర్తలకు బుద్ధి చెప్పే రోజులు వస్తున్నాయని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. వైసిపి తెలుగుదేశం పార్టీ మీద తప్పుడు ప్రచారాలు గిరిజన చట్టాల గురించి చెప్తున్నారని వైయస్సార్ ప్రభుత్వం 2019లో వచ్చిన తర్వాత గిరిజనులకు ఏమి అభివృద్ధి చేశాలో చెప్పాలని కొట్టగుళ్లి సుబ్బారావు ప్రశ్నించారు. ప్రజలు శాంతియుతంగా ఆలోచించి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు గిరిజన పట్ల అభివృద్ధి సంక్షేమం గిరిజనులకు ఎంత మేలు జరిగిందో కొట్టగుళ్ల సుబ్బారావు తెలియజేశారు. జీవో నెంబర్ 3 అమలు చేసి గిరిజనులకు విద్య ఉద్యోగం కల్పించిందన్నారు.జీవో నెంబర్ 3 రద్దు చేసినటువంటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఉన్న 151 ఎమ్మెల్యేలు నోరు మెదపంది ఈరోజు గిరిజనుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారు. మరి అప్పుడు నోర్లు లేవని ఇప్పుడు ఎందుకు సవతి ప్రేమ చూపిస్తున్నారు. గిరిజన ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించాలి. అప్పటి ఉన్న ఎన్టీ రామారావు గిరిజనులకు 1985, 1986 స్పెషల్ డిఎస్సీ గిరిజనులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చినటువంటి కనిపించలేదా సుమారుగా తెలిసి హాయంలో 12 నుంచి 14 డీఎస్సీలు తీశారని అయన గుర్తు చేశారు. అందులో 8 డిఎస్సీలు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజనులకు తీయడం జరిగిందని స్పెషల్ డిఎస్సి. తెలుగుదేశం పార్టీ గిరిజనులకు అభివృద్ధి చేసినటువంటి సంక్షేమం 43 సంవత్సరాల్లో అనేకం ఉన్నాయన్నారు. గిరిజనులకు అభివృద్ధి చేయటానికి తెలుగుదేశం పార్టీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టినా వంటివి వైఎస్సార్సీపీ నాయకులకు కనబడటం లేదా తమ స్వార్థ ప్రయోజనాలతో గిరిజనులకు తప్పు దోవ పట్టి 1/70 చట్టంపై రాజకీయం చేస్తున్నది మీరు తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గిరిజనుల పట్ల గౌరవిస్తూ గిరిజనులకు అభివృద్ధి చేసిది ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. వైయస్సార్సీపి నాయకులు పతనం తప్పదని గిరిజన గ్రామాల్లో మీకు మనుగడ ఉండదని ఇకపై తెలుగుదేశం పార్టీపై నాయకులపై బురద జల్లితే ఖబర్దార్ అని రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్లి సుబ్బారావు హెచ్చరించారు.

## స్పీకర్ వ్యాఖ్యలపై మన్యం బంద్ ప్రశాంతం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



1/70 చట్టంపై అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలపై ఆదివాసి సంఘాలు తలపెట్టిన రెండు రోజుల బంద్ లో భాగంగా మంగళవారం బంద్ ప్రశాంతంగా ముగిసింది. రాజవొమ్మంగి మండల కేంద్రంలో దుకాణాలు బంద్కు స్వచ్ఛందంగా వ్యాపారులు మూసి వేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆదివాసి సంఘ ఐక్యవేదిక నాయకులు వంతు బాలకృష్ణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో టూరిజం, హోటల్స్ అభివృద్ధి జరగాలంటే 1/70 చట్టంలో మార్పులు అవసరమని వ్యాఖ్యానించడం దారుణమని ఆరోపించారు. గిరిజనులు మనుగడకు కీలకమైన చట్టం పై రాజకీయ వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని బాలకృష్ణ డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని అన్నారు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ లో అయ్యన్నపాత్రుడు పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదుని సి.ఐ సన్యాసినాయుడికి ఆదివాసీ నేతలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆదివాసి నాయకులు వంతు బాలకృష్ణ, సింగిరెడ్డి అచ్చారావు, కొండ్ల సూరిబాబు, తాము సూరిబాబు, కుంజం జగన్నాథం, చీడి శివ, ఆకా శ్రీనుబాబు, ఆకా ఆదినారాయణ, బొడ్డు వెంకటరమణ, పుట్ట రామరాజు, వజ్రపు అప్పారావు, ఆదివాసీయులు పాల్గొన్నారు. జడ్డంగి గ్రామంలో ఆదివాసీ సేన నేత దళ్ల రాంబాబు, సర్పంచ్ కొంగర మురళీ కృష్ణ ఆధ్వర్యంలో స్పీకర్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జడ్డంగి పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్సై ఎస్. ఐ శివ కుమార్ కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సర్పంచులు కె. మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు, ఆదివాసీ నేతలు దళ్ల రాంబాబు, దబ్బా దివాకర్, పొదుగు లక్ష్మీలోతా దుర్గ, మోదేవి వెంకటేశ్వర్లు, కానేం బాల్జి, బచ్చలి జేబీ, మంత్రిప్రగఢ రామారావు, తాటికొండ సత్తిబాబు, యువకులు పాల్గొన్నారు...



## మన్యం బంద్ విజయవంతం..

### నిర్మానుష్యంగా మారిన మన్యం రహదారులు.. స్తంభించిన ప్రజా జీవనం

పాడేరు,ఫిబ్రవరి11,ప్రభాతవార్త

1/70 భూ బదలాయింపు చట్టం సవరణ చేయాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా వైసిపి, ఆదివాసీ అఖిల పక్ష ప్రజా సంఘాల వేదిక ఈ నెల 11,12వ తేదీల్లో మన్యం బంద్ కు పిలుపు నిచ్చిన నేపథ్యంలో తొలి రోజు మంగళవారం మన్యం బంద్ విజయవంతంగా ముగిసింది..మన్యం బంద్ విజయవంతానికి మంగళవారం తెల్లవారు జామునుంచే పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు ఎమ్మెల్యే, ఆదివాసీ అఖిల పక్ష ప్రజా సంఘాల వేదిక ప్రతినిధులు చేరుకుని పాడేరు డిపో నుంచి ఆర్టీసీ బస్సులు బయటకు రాకుండా నిరోదించారు.చలి మంచులో రోడ్డుపై ఉండి ఎటువంటి వాహనాలు రాకపోకలు జరగకుంగా నివారించారు.అలాగే పాడేరు పట్టణంలో అన్ని దుకాణాలు, షాపులు,హోటళ్ళు,టీ దుకాణాల,పెట్రోల్ బంకులు,విద్యా సంస్థలు సైతం మూసివేసి బంద్ మద్దతు పలికారు. బంద్లో ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పాడేరు డిఎస్పీ సహబజ్ అహ్మద్ ఆద్వర్యంలో పాడేరు సిఐ దీనబంధు భారీ బందోబస్తు ను ఏర్పాటు చేసారు.అలాగే బంద్ ను డ్రోన్ కెమెరాతో పోలీస్ అధికారులు బందోబస్తును పర్యవేక్షిస్తూ ప్రశాంతంగా బంద్ నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద,వంతాడపల్లి చెక్ పోస్టు వద్ద, గొందూరు,పాడేరు మెయిన్ రోడ్డులో వాహనాలు రాకపోకలను బంద్ నిర్వాహకులు రోడ్డుకు అడ్డంగా నిల్చొని జై ఆదివాసీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు.బంద్ సందర్భంగా రోడ్లు,అంబేద్కర్ జంక్షన్,కాంప్లెక్సు బోసుపోయాయి.మన్యం బంద్ విజయవంతానికి వైసిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు పాడేరు ఎమ్మెల్యే మత్స్య రాసవిశ్వేశ్వరరాజు,జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర,ఎమ్మెల్సీ కుంభా రవి బాబు,వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు మాజీ ఎంపీ గోడ్డేటి మాధవి,జి సి సి మాజీ ఛైర్పర్సన్ స్వాతి రాణి, ఆదివాసీ అఖిల పక్ష ప్రజా సంఘాల వేదిక ప్రతినిధులు,గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, పి.అప్పలనర్స,డీ ఎల్. ఓ.కేంద్ర కమిటీ సభ్యులు సమర్ది మాణిక్యం,గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధా కృష్ణ,ఆదివాసీ సేన చుంచు రాజబాబు,ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రతినిధి వంతాల నాగేశ్వర రావు,డీ ఎల్ ఓ ప్రతినిధి కొండపల్లి కాంతారావు,ఎస్ ఎఫ్ ఐ జీవన్ కృష్ణ,వై సీ పీ నాయకులు సీదరీ మంగ్లన్న దొర, డా.తెడబరికి సురేష్ కుమార్, కూడా సుబ్రమణ్యం,పాంగి నాగరాజు,శరభ సూర్యనారాయణ,బురా మహేష్,మినుములు కన్నా పాత్రుడు,కురుస పార్వతమ్మ,గిడ్డి విజయలక్ష్మి,సూరిబాబు, గిరిజన సంఘం రాష్ట్ర ప్రతినిధులు కీల్లో సురేంద్ర,సిపిఎం నాయకులు ఎల్.సుందర్ రావు,సిపిఐ జిల్లా అధ్యక్షులు సత్య నారాయణ, నాయకులు అమర్ పాల్గొనీ రెండు రోజులు బంద్ మొదటి రోజు జయప్రదం చేసేందుకు కృషి చేసారు.ఎక్కడ్డ ఎటువంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు పాడేరు జిల్లా కేంద్రంలో పోలీసు బలగాలను మొహరింపజేసారు.

## 1/ 70 చట్టానికి జోలికొస్తే ఖబడ్దార్ : రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు

డుంబ్రిగుడ రూరల్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన పాత్రుడు 1/70 చట్టంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నిరాశనగ మంగళవారం డుంబ్రిగుడ మండల కేంద్రం జాతీయ రహదారిలో అఖిలపక్ష సిపిఎం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, గిరిజన సంఘం, ఉద్యోగుల సంఘ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరాశన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రవిబాబు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో కనిజా సంపద దోచుకోవడానికి టిడిపి ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేసి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులకు అండగా ఉన్న 1/70 చట్టం జోలికి వస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. రెండు రోజులు బందును ప్రజలందరూ విజయవంతం చేయాలనివారు కోరారు. వైసిపి సీనియర్ నాయకులు బాక సింహాచలం, కృష్ణారావు,గణపతి, సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు,చిరంజీవి, మండల పార్టీ అధ్యక్షుడు పరశురాం,సిపిఎం నాయకులు పోతురాజు, సురేష్, గిరిజన సంఘం నాయకులు సూర్యనారాయణ,మాజీ జెడ్పిటిసి శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.



## 1/70 సవరించే ఆలోచన ప్రభుత్వానికి లేదు

### ఆందోళన, అపోహలు వద్దు... జిసిసి మాజీచైర్మన్ ఎంవివి ప్రసాద్

కొయ్యూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఆదివాసి చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, 1/70 యాక్టును సవరించే ఆలోచన ప్రభుత్వానికి ఏమాత్రం లేదని, దీనిపై అనవసర ఆందోళనలు, అపోహలు వద్దని జిసిసి మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎంవివిప్రసాద్ స్పష్టం చేశారు. జీవో నెంబర్3 టిడిపి తీసుకు వచ్చిందని, ఈ జీవోతో గిరిజనులకు గిరిజన ప్రాంతాల్లో 100% ఉద్యోగాలు కల్పన వీలైందని, అయితే ఈ జీవో గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ జివోను మరలా పునరుద్ధరణ చేసి గిరిజనులకు అండగా ఉంటామని సీఎం చంద్రబాబు హామి ఇచ్చారన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం, చట్టాలను గౌరవిస్తామని కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు హాని తలపెట్టే ఏ పని చేయమని సీఎం హామి ఇచ్చారన్నారు.గిరిజన సోదరులంతా సంయమనంతో ఆలోచన చేయాలని, ఆందోళన చెందవద్దని ప్రసాద్ కోరారు. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలియపరిచారు.



## మొదటి రోజు బంద్ విజయవంతం

హుకుంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త


అసెంబ్లీ సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా వామపక్షాల సంయుక్తంగా11,12, నిర్వహించ తలపెట్టిన బంద్ మొదటి రోజు మంగళవారం విజయవంతమైంది. మంగళవారం ఉదయము 5 గంటల నుండే మండల కేంద్రంలో రోడ్లపై కర్రలు అడ్డంగా పెట్టి వాహనాలు నిలుపుదల చేశారు. వర్తకులు స్వచ్ఛందంగా షాపులను హెూటల్లు , దుకాణాలు మూసివేసి బందుకు సహకరించారు. గిరిజన సంఘం, సిపిఎం , వైయస్సార్ సిపి, సంయుక్తంగా నిర్వహించే ఈ బందుకు మండలం నలుమూలల నుంచి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని బందుకు సహకరించారు. ఎమ్మెల్సీ కుంభ రవిబాబు మాట్లాడుతూ 1/70 చట్టాన్ని సవరిస్తే సహించేది లేదని, గిరిజనుల కవచంగా ఉన్న చట్టం జోలికొస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. గిరిజన ప్రాంతంలో ఉన్న బాక్సైట్ నిక్షేపాల పై తెలుగుదేశం ప్రభుత్వం కన్ను పడిందని వాటిని దోచుకోవడానికి తెలుగు దేశం ప్రభుత్వం నాయకుడు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆడిస్తున్న నాటకమని తెలిపారు. ఇప్పటికైనా గిరిజనుల జోలికి వస్తే ప్రభుత్వాలే కూలిపోతాయని హెచ్చరించారు. అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కూడా రాజుబాబు, వైస్ ఎంపీపీ సూడుపల్లి కొండలరావు, ఆదివాసి మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ హైమావతి, సిపిఎం నాయకులు కృష్ణారావు ,సోమన్న ,లక్ష్మణరావు, రామారావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మన్యం బంద్ వి.ఆర్.పురంలో విజయవంతం

వి.ఆర్.పురం,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త




1/70 చట్టం పట్ల అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తు, ఆదివాసీ జెఎసి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బంద్ వి.ఆర్.పురం మండలంలో విజయవంతమైంది. గిరిజన సంఘాలు నిర్వహించిన బంద్లో సిపిఎం శ్రేణులు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. బంద్ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ,ప్రవేటు,స్వచ్ఛంద సంస్థల కార్యాలయాలు, వ్యాపార కేంద్రాలు మూత పడ్డాయి. బస్సులు, ఆటో, మ్యాజిక్ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గిరిజన సంఘాలు చేపట్టిన బంద్లో గిరిజనేతర నాయకులు, సామాన్య ప్రజలు సైతం ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కారం.లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులు సున్నం.రాజులు, గిరిజన సంఘం జిల్లా నాయకులు, సిపిఎం మండల కార్యాదర్శి పులి.సంతోష్ కుమార్, ఆదివాసీ జెఎసి నాయకులు సోయం.చిన్నబాబు, కుంజా.నాగిరెడ్డి, సోడె.మల్లయ్య, పిట్టా.రామారావు, చిక్కాల.బాలు, తుట్టం.బాబూరావు, కారం.సత్తిబాబు, వేటగాని. సూరిబాబు, సారా.పాండురాజు, సిపిఎం నాయకులు వడ్లాది.రమేష్, పంకు.సత్తిబాబు, గుండిపుడి.లక్ష్మణ్ రావు, కమ్మచిచ్చు.సత్తిబాబు, చీరపు.తాతబాబు, చల్లా.హజ్రత్ తదితరులు పాల్గొన్నారు.



## కూనవరం మండలంలో బంద్ విజయవంతం..!

కూనవరం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

1/70 భూ బదలాయింపు చట్టాన్ని సవరించాలన్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివాసి సంఘాలు తలపెట్టిన రెండు రోజుల బంద్ తొలి రోజు మంగళవారం అల్లూరి జిల్లా కూనవరం మండలంలో విజయవంతమైంది. ఈ బంద్ పిలుపుతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. బస్సులు, ఆటోల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. అన్ని వ్యాపార, విద్యాసంస్థలు, వాణిజ్య బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు పూర్తిగా మూతపడ్డాయి. బంద్కు వైఎస్ఆర్సిపి, సిపిఎం, సిపిఐ పార్టీలు తమ మద్దతును ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు కుంజా అనీల్, ఎంపీపీ ఉపాధ్యక్షులు కొమరం పెంటయ్య, బొర్రయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు ఆవుల మరియాదాస్, గుజ్జా బాబు, సిపిఎం నాయకులు మేకల నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు గుజ్జా మోహనరావు, తదితరులు పాల్గొన్నారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు విస్తృత బందోబస్తు నిర్వహించారు.



## రాష్ట్రవ్యాప్త మన్యం బందు విజయవంతం..

చింతపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు 1/70 భూ బదలాయింపు చట్టంపై చేసిన వ్యాఖ్యలను నిరసనగా 48 గంటల బందుకు వైసిపి, అఖిలపక్షం ప్రజా సంఘాలు బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మొదటి రోజు అయిన మంగళవారం చింతపల్లిలో మన్యం బందు విజయవంతంగా, ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నాలుగు గంటల నుండి స్థానిక పాత బస్టాండ్, హనుమాన్ జంక్షన్, లోతు గడ్డ జంక్షన్, రింతడ జంక్షన్, అన్నవరం, లోతు గడ్డ ఆదివాసి ప్రజా సంఘాల ప్రతినిధులు వాహనాలు రాకపోకలను అడ్డుకున్నారు. చింతపల్లి మండల కేంద్రంతో పాటు, మండలంలోని అన్ని వర్గాల వ్యాపారస్తులు బందుకు సంఘీభావం తెలిపారు. దీంతో అన్ని దుకాణాలు మూతపడ్డాయి. ప్రభుత్వ వాహనాలన్నీ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో నిలిపివేశారు. దీంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు యధావిధిగా కొనసాగాయి. స్థానిక హనుమాన్ జంక్షన్ కూడలిలో వైసిపి మరియు అఖిలపక్ష ప్రజా సంఘాల నాయకులు పాల్గొని గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, గిరిజన చట్టాల జోలికి వస్తే ఊరుకునేది లేదని, ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలని,1/70 భూ బదలాయింపు చట్టంపై స్పీకర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేశారు. బంద్ లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చింతపల్లి ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా ఆదేశానుసారం చింతపల్లి సీఐ ఎం. వినోద్ బాబు ఆధ్వర్యంలో, ఎస్సై వెంకటరావు మరియు పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తూ పటిష్టంగా భద్రత ఏర్పాట్లను చేశారు దీంతో బందు ప్రశాంతంగా విజయవంతంగా మొదటి రోజు ముగిసింది. స్థానిక జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీపీ కోరబు అనూష దేవి, సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, చౌడేపల్లి సర్పంచ్ లలిత, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్, సిపిఎం మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్, మండల కార్యదర్శి సాగిన చిరంజీవి, ఎర్రబొమ్మల ఎంపీటీసీ సిగ్గే సత్తిబాబు, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గిరిజనులు పాల్గొన్నారు.

## చింతపల్లి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్గా డా.ఇంద్ర ప్రియాంక బాధ్యతల స్వీకరణ

చింతపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

చింతపల్లి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్గా ఇంద్ర ప్రియాంక బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లుగా ఇదే హాస్పిటల్లో జనరల్ వైద్యాధికారిణిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూపరింటెండెంట్గా బాధ్యతలు తీసుకున్న తను అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. అలాగే వైద్యాధికారులందరూ రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. సమస్య తలెత్తినప్పుడు తనకు నేరుగా తెలియజేస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇంతవరకు ఇక్కడ సూపరింటెంట్గా విధులు నిర్వర్తించిన జి. ప్రభావతి చిన్న పిల్లల వైద్య నిపుణురాలుగా సేవలందిస్తారని తెలిపారు. అలాగే రోగులు కూడా అందిస్తున్న వైద్య సేవలపై అవగాహన కలిగి ఆసుపత్రి సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. పత్రిక విలేకరులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తే ఇంకా మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆ దిశగా సహాయ సహకారాలు అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.


వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, BANDARI PHILO DELPHINE W/O BANDARI ROBERT previously called PHILO DELPHINA FRANCIS R/O 6-129/4/2, SRI NILAYAM PENDURTHI, VIZAG now changed my name from PHILO DELPHINA FRANCIS to BANDARI PHILO DELPHINE Henceforth I will be called as BANDARI PHILO DELPHINE for all purposes. (Ro.No.42328)

★ I, ROKKAM VISALAKSHI W/O ROKKAM VENKATESH (LATE) previously called ROKKAM VISHA LAXMI R/O 36-6-6, GANGANNA NAGAR, KANCHARAPALEM, VIZAG now changed my name from ROKKAM VISHA LAXMI to ROKKAM VISALAKSHI Henceforth I will be called as ROKKAM VISALAKSHI for all purposes. (Ro.No.42321)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



కెనరా బ్యాంక్ Canara Bank | మధురవాడ బ్రాంచ్ (5211) విశాఖపట్నం జిల్లా, ఫోన్: 8331019152

బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారు మా బ్యాంకు శాఖనందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినప్పటికీ, నోటీసులు పంపినప్పటికీ, వారు తమ బాకీలు చెల్లించలేదు. కావున ఈ పత్రికాప్రకటన ద్వారా దిగువ ఖాతాదారులకి తెలియజేయునది ఏమనగా తేది 28.02.2025 మధ్యాహ్నం 1.00 గంటలోపుగా బకాయి సొమ్ము, వడ్డీ & ఇతర ఖర్చులను కలిపి మొత్తంను బ్యాంక్కు చెల్లించి మీరు తాకట్టుగా ఉంచిన బంగారపు వస్తువులను విడిపించుకొనవచ్చును లేని యెడల సదరు బంగారు నగలను మా బ్యాంకు శాఖ ఆవరణలో తేది. 28.02.2025 శుక్రవారం సా॥ 04:00 గం॥లకు బహిరంగ వేలము వేసి మీ పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 180020633747 | దాడి చైతన్య కుమార్, తండ్రి: డి. సూరిఅప్పారావు, MIG 285, పోతినమల్లయ్యపాలెం-530041 | 13.00 గ్రాములు |

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనువారు 28.02.2025 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "కెనరా బ్యాంక్, మధురవాడ బ్రాంచ్" పేరున కెనరా బ్యాంక్ డి.డి. తీయవలెను. (2) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (3) మరిన్ని వివరములకు బ్రాంచ్ను సంప్రదించండి. ఫోన్: 8331019152.

తేది: 11.02.2025, ప్రదేశం: మధురవాడ సం/- బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంక్



యూకో బ్యాంక్ | బాలాచెరువు బ్రాంచ్ (1588) సెక్టార్-3, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ టౌన్షిప్, విశాఖపట్నం-530032. ఇ-మెయిల్ : balach@ucobank.co.in. ఫోన్ : 0891-2518560 / 2519121

(రూల్-8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా యూకో బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 8తో చదివే సదరు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలు : 1) శ్రీ పూసర్ల మురళీ, తండ్రి. అప్పలరాజు, 2) శ్రీమతి పూసర్ల పద్మ, భర్త. శ్రీ పూసర్ల మురళీ, చిరునామా : MIG-396, డి.నెం.18-51-2, APHB కాలనీ, పెదగంట్యాడ, గాజువాక, విశాఖపట్నం వారు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం తేది.29.08.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.3,96,282.94 పై (అక్షరాల మూడు లక్షల తొంభై ఆరు వేల రెండు వందల ఎనభై రెండు రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) (తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్, మొ॥వి తేది.29.04.2024 వరకు లెక్కించబడినవి మాత్రమే, మిగిలిన వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మరియు వర్తించే ఇతర ఛార్జీలు తేది.30.04.2024 నుండి వర్తింపచేయాలి) ఈ నోటీసు స్వీకరించిన తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా తేది.23.09.2024 న డిమాండ్ నోటీసును జారీచేసినారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత మరియు హామీదారులు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద తనకు లభించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తులను తేది.06.02.2025 న దిగువ సంతకందారు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీత ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదని సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలు యూకో బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత మరియు హామీదారులు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలు గమనించగలరు.

బ్యాంకుకు తనఖా ఉంచబడిన స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం, జివిఎంసి యొక్క పరిధి, పెదగంట్యాడ గ్రామం వద్ద గల APHB కాలనీ, డి.నెం.18-51-2, సర్వే నెం.102 ప్రకారం మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.MIG-396. హద్దులు : తూర్పు : APHB ఓపెన్ స్పేస్/ఓపెన్ టు స్కై, దక్షిణం : ఫ్లాట్ నెం.MIG-399, పడమర : ఓపెన్ టు స్కై / నడక దారి, ఉత్తరం : ఫ్లాట్ నెం.MIG-395.

దస్తావేజుల వివరములు : శ్రీ పూసర్ల మురళీ గారి పేరున ఉన్న ఒరిజినల్ అమ్మకం దస్తావేజు నెం.2512/2016, తేది.08.09.2016 ఎస్ఆర్ఓ-పెదగంట్యాడ ప్రకారం ఎమ్ఓటిడి దస్తావేజు నెం.2563/2016, తేది.16.09.2016

తేది : 06.02.2025 ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి యూకో బ్యాంక్



పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: మెస్సర్స్ కమల్ కాఫీ వర్క్స్ (శ్రీ యస్. కమల్ కుమార్ - మేనేజింగ్ పార్టనర్, శ్రీ యస్. రామారావు - పార్టనర్ మరియు శ్రీమతి యస్. హరిణి - పార్టనర్) వారిని నోటీసులో ఉదహరించబడిన టర్మ్ లోన్ అకౌంట్ నెం. 046200IN00000018 క్రింద రూ.73,26,037.86 (అక్షరాల డబ్బై మూడు లక్షల ఇరవై ఆరు వేల ముప్పై ఏడు రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే) మరియు టర్మ్ లోన్ GECL అకౌంట్ నెం. 046200IL00000144 క్రింద రూ. 1,27,188.50 (అక్షరాల లక్ష ఇరవై ఏడు వేల నూట ఎనభై ఎనిమిది రూపాయలు మరియు యాభై పైసలు మాత్రమే) కలిపి మొత్తం చెల్లించవలసిన బకాయి తేది 30.09.2024 నాటికి రూ. 74,53,226.36 (అక్షరాల డబ్బై నాలుగు లక్షల యాభై మూడు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయలు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే) (ప్రిన్సిపల్ + వడ్డీ) మరియు తేది. 01.10.2024 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులతో కలుపుకొని మొత్తమును నోటీసు తేది/నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 01.10.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది (తేది. 30.09.2024న నిరర్థక ఖాతాగా పరిగణించబడింది).

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని 06-02-2025 వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సబ్ సెక్షన్ (8), సెక్షన్ 13 చట్ట ప్రకారము ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి/ఆస్తుల విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి తేది. 30.09.2024 నాటికి రూ. 74,53,226.36 (అక్షరాల డబ్బై నాలుగు లక్షల యాభై మూడు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయలు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే) (ప్రిన్సిపల్ + వడ్డీ) మరియు తేది. 01.10.2024 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు కలుపుకొని మొత్తమునకు లోబడివుంటాయి.

తనఖాపెట్టిన ఆస్తి వివరములు:

సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1776/2017 ప్రకారం యస్. కమల్కుమార్ పేరున గల ఆస్తి: శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, కాశీబుగ్గ యస్ఆర్ఓ, చినంచల పంచాయతీ, గోదావరిపురం గ్రామం, యస్.నెం.87 భాగంలో ఎ. 4.00 సెంట్లు స్థలంతో అందులోని ఫ్యాక్టరీ షెడ్. హద్దులు: తూర్పు: సుదియా ఇందిరకు ఈ రోజు అమ్మిన భూమి, దక్షిణం: తమ్మినాన ముకుందరావు, సీతన్న & పైడి విశ్వనాథం తదితరుల యొక్క భూమి (మాసవారి), పడమర: రోడ్డు, ఉత్తరం: కాశి దండాసి, బమ్మిడి పుండరీరావు, గోవిందరావు, చిన్నారావు మొదలగు వారి యొక్క భూమి (మాసవారి).

తేది: 06.02.2025 ప్రదేశం: విశాఖపట్నం సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి పంజాబ్ నేషనల్ బ్యాంక్



శ్రీకాకుళం వార్త

## ఫలించిన కేంద్ర, రాష్ట్ర మంత్రుల కృషి

### శ్రీకాకుళంకు ఐదు కోట్లు, కుప్పంకు ఐదు కోట్లు -కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద నిధులు విడుదల

శ్రీకాకుళం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



రాష్ట్రానికి నిధులు తీసుకుని రావడంలో కేంద్ర, రాష్ట్ర మంత్రుల కృషి సమన్వయం, చొరవ అన్నివి ఫలించాయి. కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమిష్టి కృషి ఫలితంగా ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు రాష్ట్రానికి నిధులు ఇచ్చేందుకు సమ్మతించారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ పరిణామం సానుకూల ఫలితాలకు సంకేతికగా నిలుస్తుందని, జిల్లా అభివృద్ధికి దోహదం అవుతుందని సంబంధిత వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. సోమవారం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతినిదులు, యూఎన్‌డీఎస్ కన్సల్‌టెన్సీ ప్రతినిధులు, యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ అథారిటీ కింద ఈ నిధులతో పలు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించనున్నారు. ఈ మేరకు గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో విజయవాడలో భేటి అయి ఇందుకు సంబంధించిన చర్చలు జరిపారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అవసరమైన ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. శ్రీకాకళం జిల్లాతో పాటు కుప్పం నియోజకవర్గానికి నిధులు అందనున్నాయి. ఇప్పటికే సీఎస్ఆర్ కింద ఇటీవల కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు చొరవతో 50లక్షల రూపాయలు విలువ చేసే కృత్రిమ పరికరాలను దివ్యాంగులకు అందించే కార్యక్రమానికి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది. ఇదే క్రమంలో సీఎస్ఆర్ ఫండ్‌ను కేంద్ర మంత్రి అలానే రాష్ట్ర మంత్రి చొరవ చూపి తీసుకుని రావడంతో జిల్లా ప్రగతి మరింత పురోగమించనుంది. ప్రధానంగా నీటి వనరుల అభివృద్ధి, సామాజిక అభివృద్ధి పనులు, వైద్య సదుపాయాల సౌకర్యం, మానవ వనరుల అభివృద్ధికి సంబంధించిన పనులకు ఈ నిధులు వెచ్చించనున్నారు. నిధులు మంజూరుపై జిల్లా ప్రజలు హార్షం వ్యక్తం చేశారు.

## యుద్ధ విమానం నడిపిన కేంద్ర మంత్రి



శ్రీకాకుళం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఏరో ఇండియా 2025లో యుద్ధ విమానాన్ని మంగళవారం నడిపారు. దాని అనుభవం గురించి పంచుకున్నారు. ఏరో ఇండియా 2025 సందర్భంగా యుద్ధ విమానం నడపడం మర్చిపోలేని అనుభూతిని కలిగించిందని అన్నారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్) స్వదేశంలో గర్వంగా రూపొందించిన హెచ్‌జేటీ-36 యశస్ జెట్ విమానంలో ప్రయాణించే అరుదైన అవకాశం లభించిందని ఆయన తెలిపారు. విమానయాన మరియు రక్షణ రంగంలో భారతదేశం సాధిస్తున్న అభివృద్ధికి ఈ స్వదేశీ విమానం నిదర్శనమని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆత్మనిర్బర్ భారత్ లక్ష్య సాధనలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త శిఖరాలను చేరుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

## ప్యార్ బజార్ సెలక్షన్

టెక్కలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఈ వాలంటైన్స్‌డేని మరింత ప్రత్యేకంగా చేసేందుకు గాను ప్యార్ బజార్ పేరుతో కొత్త స్టోర్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు అమెజాన్ డాట్ ఇన్ ప్రతినిధి చెప్పారు. కొత్త స్టోర్ ఫ్రంట్ అయిన అమెజాన్ బజార్‌లో ఈ స్టోర్ బజార్ ఫ్యాషన్, గృహాలంకరణ, వంటగది ఉత్పత్తులు మరియు ఫోన్ యాక్సెసరీలపై భారీ తగ్గింపులను ఆఫర్ చేస్తుందన్నారు. చక్కని రొమాంటిక్ డేట్‌ను సొబగులు అద్దేందుకు మెరిసే జ్యువెలరీ మొదలుకుని, వీడే అలంకరణకు వ్యక్తిగత అభిరుచిని తెలియజెప్పే మనసును హత్తుకునే గృహాలంకరణ సామాగ్రి వరకు మీరు ప్రేమించే వారితో కోరుకునే చక్కని వాలెంటైన్స్ డే కోసం కావల్సినవన్ని అమెజాన్ బజార్ వారి ప్రత్యేకంగా రూపొందించిన ప్యార్ బజార్ విభాగంలో లభిస్తాయన్నారు.

## నూతన వేదిక ప్రారంభం

ఎచ్చెర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

విస్తృతమైన శ్రేణి బహుమతుల కోసం నూతన వేదిక ద్వారా వివిధ రకాల ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు అమెజాన్ డాట్ ఇన్‌లో ప్రత్యేకంగా రూపొందించిన వాలెంటైన్స్‌డే స్టోర్‌లో తాజా పూలు మొదలుకుని, ఎప్పటికీ నచ్చే చాక్లెట్లు, స్టైలిష్ యాక్సెసరీలు, మైమరపించే ట్రీట్స్, మధురస్మృతులను చిరకాలం నిలిపి ఉంచగలిగేందుకు ఉపయోగించేందుక మనసారా ఇచ్చే బహుమతుల వరకు విస్తృతశ్రేణి సామాగ్రిలు ఉన్నాయని అన్నారు.

## ఆదివాసీ గిరిజన ప్రాంత భూహక్కు 1/70 చట్టాన్ని ప్రభుత్వం పరిరక్షించాలి

కొత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త






ఆదివాసీ గిరిజన ప్రాంత భూహక్కు అయిన 1/70 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిరక్షించాలని గొట్టిపల్లి ఆదివాసీ గిరిజన సంఘం పేర్కొంది. మంగళవారం మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతం గొట్టిపల్లిలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మన్యం బంద్‌లో భాగంగా గొట్టిపల్లి ఆదివాసీ గిరిజన సంఘం నిరసన ప్రదర్శన గావించారు. ఇటీవల రాష్ట్ర శాసనసభా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలన్న వ్యాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని గొట్టిపల్లి ఆదివాసీ గిరిజన సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంత అభివృద్ధికి తోడ్పడకుండా, గిరిజన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం నేరుగా గిరిజనులకు దన్నుగా ఉన్న 1/70 చట్టాన్ని సవరించాలన్న వ్యాఖ్యల్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం వెంటనే వెనిక్కి తీసుకోవాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కొరవడిన తరుణంలో ఆమాత్రంగా ఉన్న కొండల్ని, ఆడవుల్ని వారికి ఆధారంగా ఉన్న హక్కుని పూర్తిగా ప్రభుత్వం తీసేసుకుంటే 1/70 సవరిస్తే గిరిజనులు ఎటువంటి ఆదరణ లేకుండా పూర్తిగా నిరాధారణకు గురవుతారని అప్పన్న అన్నారు. ఇప్పటికే ఆ పరిస్థితి గిరిజన ప్రాంతాల్లో వచ్చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాలయ అయ్యన్నపాత్రుడు 1/70 చట్టానికి వ్యతిరేకంగా అన్న మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేదంటే జిల్లా వ్యాప్త ఉద్యమానికి సమాయత్తం కావాల్సి ఉంటుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిపల్లి గిరిజనులు గేదెల ధర్మారావు, పాలక శ్రీను, ఆరిక సూర్యం, నిమ్మక సంతోష్, ఆరిక సావిత్రమ్మ, గేదెల తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హడలెత్తిస్తోన్న పుచ్చకాయల ధరలు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

నోరూరించే పుచ్చకాయ అంటే అందరికీ ఇష్టమే. కానీ పూర్తిగా సీజన్ అందుకోకుండానే పుచ్చకాయ ధరలు హడలెత్తిస్తున్నాయి. గత ఏడాది టన్ను పుచ్చకాయ రూ.15వేలు ఉండగా సీజన్ వచ్చే సరికి రూ.20వేలు పలికిందని వ్యాపారులు అంటున్నారు. అందుకే మార్కెట్ కిలో రూ.30లు విక్రయించాల్సి వస్తుందని వ్యాపారులు అంటున్నారు. ప్రారంభంలోనే ఇంత ధర ఉంటే సీజన్ వచ్చే సరికి ఎంత ధర ఉంటుందో వ్యాపారులు చెప్పలేమంటున్నారు. ఈ యేడాది శ్రీకాకుళం జిల్లాలో పుచ్చకాయ సాగ ఉచాలా తక్కువగా ఉంది. ఎక్కువగా ఈ పంట సాగు చేస్తున్న విశాఖ, పశ్చిమ, తూర్పుగోదావరి, కడప, చిత్తూరు జిల్లా నుంచి పంట ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడం వల్ల ధర పెరుగుదలకు కారణంగా పలువురు పేర్కొంటున్నారు. ఎంతో దూరంగా ఉన్న ఇతర జిల్లాల నుంచి పుచ్చకాయలు దిగుమతి అవుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. కొనుగోలు ధరకు అదనంగా సరుకు రవాణా కలవడంతో ఖర్చు కలిపి వినియోగదారుల నుంచి విక్రయదారులు వసూలు చేస్తున్నారు.

## ఉరి పోసుకుని మరణించిన ఉపాధ్యాయిని



కంచిలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

కంచిలి మండలం కె.బి.నౌగాం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కుమారి సుశ్మిత పాత్ర (44) సోమవారం రాత్రి ఉరి పోసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు, కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు మేరకు గ్రామానికి చెందిన మృతురాలి భర్త దేవేంద్రబ్రహ్మ ఒడిశాలో ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు సుమన్ బ్రహ్మ విశాఖలో ఇంటర్మీడియెట్ చదువుతున్నారు. సూరజ్ బ్రహ్మ 3వ తరగతి స్థానికంగా ఉన్న డీజీపురం ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. మరో 20 రోజుల్లో తన పెద్ద కుమారుడు ఇంటర్ పరీక్షలు రాయాల్సి ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో తల్లి ఆత్మహత్య సుమన్ బ్రహ్మకు తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. కుటుంబ కలహాల కారణంగానే ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. భర్త ఒరిస్సా రాష్ట్రంలోని పురియా సాహీలో ప్రభుత్వ ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు. సోమవారం సాయంత్రం స్కూల్ నుంచి వచ్చి సుమారు 4 గంటల సమయంలో కుమారి సుశ్మిత పాత్ర ఇంట్లో బెడ్ రూమ్‌లో ఫ్యాన్‌కి చీరతో ఉరి వేసుకుని మృతి చెంది ఉంది. ఒరిస్సా పాఠశాల నుంచి ఇంటికి 4.30 గంటల సమయంలో భర్త చేరి చూసేసరికి ఇంటికి లోపల నుంచి తలుపులు వేసి ఉండడంతో ఇంటి చుట్టూ పరిశీలించిన పిదప తలుపును విరగొట్టి చూడగా లోపల ఫ్యాన్‌కి చీరతో ఉరి వేసుకుని మృతి చెందింది. అక్కడికి 15 నిమిషాలలో స్థానికంగా చదువుతున్న తన కుమారుడు ఇంటి వద్దకు చేరుకున్నాడు. ఫ్యాన్‌కు వేలాడుతున్న తల్లిని చూసి బోరున విలపించాడు. ఇద్దరు ఉపాధ్యాయులుగా సమాజంలో మంచి పరిస్థితిలో ఉన్నప్పటికీ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. వ్యక్తిగత ఈగోల, వేరే కారణాల అన్న విషయం పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది

## ఉద్దానం కలలకు పుట్టినిల్లు

### -ఘనంగా ముగిసిన ఉభయ రాష్ట్రాల నాటిక పోటీలు



కవిటి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఆహ్లాదకర వాతావరణం, పచ్చని ప్రకృతి సోయగాలు మరో కోనసీమను తలపించే ఈ ఉద్దాన ప్రాంతం కలలకు పుట్టినిల్లుగా మారిందని హైకోర్టు అడ్వకేట్, విశ్రాంతి డీఎస్పీ ఎస్.వి. ప్రసాదరావు అన్నారు. మండలంలోని బోరివంక గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర శర్మ స్మారక కళా వేదికలో కళింగ సీమ కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బల్లెడ అనసూయమ్మ స్మారక ఉభయ రాష్ట్రాల ఆహ్వానిత నాటికపోటీలు ఘనంగా ముగిసాయి. మూడు రోజులుగా జరుగుతున్న ఈ నాటిక పోటీల్లో ఉభయ రాష్ట్రాలకు చెందిన ఆరు నాటికలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సోమవారి అర్ధరాత్రి బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు అడ్వకేట్, విశ్రాంతి డీఎస్పీ ప్రసాదరావు మాట్లాడుతూ గత దశాబ్దాలుగా ఈ ఉద్దాన ప్రాంతంలో ఎన్నో నాటక పరిషత్తులు నిర్వహించారని ఎంతో మంది కళాకారులకు పుట్టినిల్లుగా మారిన ఈ ప్రాంతంలో అన్ని రంగాల్లో నిష్ణాతులైన కళాకారులు ఉన్నారని అన్నారు. కార్యక్రమం నిర్వాహకులు, కళింగ సీమ కళాపీఠం అధ్యక్షులు లక్ష్మణమూర్తి మాస్టారు మాట్లాడుతూ బల్లెడ అనసూయమ్మ స్మారక ఆహ్వానిత ఉభయ రాష్ట్రాల నాటిక పోటీలు గత మూడు రోజులుగా నిర్వహించేందుకు అందరి సమిష్టి కృషితోనే విజయవంతం అయ్యిందని అన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరర బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ ప్రదర్శనగా అభియన ఆర్ట్స్ గుంటూరు వారి ఇంద్ర ప్రస్తం నాటిక నిలిచింది. ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా తెలుగు కళా సమితి విశాఖపట్నం వారి నిశ్శబ్ధమా నీ ఖరీదు ఎంత నిలవగా జ్యూరీ విభాగంలో తృతీయ బహుమతిని అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి చిరుగు మేఘం నాటిక ఎంపికైంది. వ్యక్తిగత బహుమతుల్లో ఉత్తమ నటుడు నిశ్శబ్ధమా నీ ఖరీదెంత నాటికలో పీవీ వరప్రసాద్, ఉత్తమ నటి జనరల్ బోగి నాటికలో సావిత్రమ్మ పాత్రధారి సురభి ప్రభావతి, ఉత్తమ విలన్ నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత నాటికలో పల్లవి పాత్రధారి డి.హేమ, ఉత్తమ క్యారెక్టర్ నటుడు ఇంద్రప్రస్థం నాటికలో సర్వేశ్వరరావు పాత్రధారి ఎన్.రవీంద్రరెడ్డి, ఉత్తమ రచన విభాగంలో జనరల్ భోగి నాటిక పీటీ మాధవ్, ఉత్తమ దర్శకత్వం విభాగంలో ఇంద్రప్రస్థం నాటిక దర్శకుడు ఎన్.రవీంద్రరెడ్డి, ఉత్తమ సంగీతం విభాగంలో ఇంద్రప్రస్తం నాటిక పి.లీలామోహన్, ఉత్తమ ఆహార్యంలో భాగంగా నిశ్శబ్దమా నీ ఖరీదెంత నాటికకు గాను ఎస్.రమణ, ఉత్తమ రంగాలంకరణ విభాగంలో ఇంద్రప్రస్తం నాటిక ఎం.భీమకుమార్‌తో పాటు మరో ఐదు వ్యక్తిగత బహుమతులను పలువురు నటులు దక్కించుకున్నారు. వీరందరికీ ముఖ్య అతిథులు ఆత్మీయ అతిథులు మెంటోలను, నగదు పారితోషకాలను అందజేశారు. స్థానిక సర్పంచ్ బెందాళం శ్రీరామ్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వీఆర్వోల సంఘ సభ్యులు వజ్జ బాలకృష్ణ, దుద్ది సతీష్‌కుమార్, బార్ల చినబాబు, మాదిన రామారావు, పూడి నేతాజీ, టీవీ రమణ, బెందాళం విజయ్‌కృష్ణ, బొడ్డ జయరాం, నల్లాన వేణుగోపాల్, బల్లెడ తేజేశ్వరరావు, బల్లెడ జయప్రకాష్, బల్లెడ శ్రీపతి, పూడి ప్రసాదరావు, బొరివంక యువత, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న పాఠశాల సముదాయాలు పక్కాగా నిర్వహించాలి

కవిటి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు ఈ నెల 15న శనివారం రెండవపూట పాఠశాల సముదాయాలు పక్కాగా నిర్వహించాలని విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు అన్నారు. ప్రైమరీ మరియు స్కూల్ అసిస్టెంట్‌లకు విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు తగ సూచనలు నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇవ్వనున్నట్లు తెలిపారు. మండల విద్యాశాఖాధికారి ధనుంజయ మజ్జి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సనపల రామకృష్ణ, బెందాళం మల్లేశ్వరరావు, శివరాంప్రసాద్ పాడి, నౌమితా కుమారిసాహు, జి.శాంతి మరియు బండారు సుమలత పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై పోటీ పరీక్ష

పాలకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు మంగళవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోటీ పరీక్షలను నిర్వహించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులు నియమాలు పాటించడంపై అవగాహన కల్పించేందుకు ప్రశ్నాపత్రాన్ని ఇచ్చి పోటీ పరీక్షలు నిర్వహించారు. పాలకొండ డిపో మేనేజర్ పట్నాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా రోడ్డు భద్రత నిబంధనలను తెలుసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బందితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యాకమిటీ ఛైర్మన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయగౌరికి మద్ధతుగా మన్యంలో యూటిఎఫ్ విస్తృత ప్రచారం



కొత్తూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఈ నెల 27న జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో పీడీఎఫ్ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరిని గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం కోరెడ్ల విజయగౌరికి మద్ధతుగా భామిని మండలంలోని పెద్ద దిమిలి, బాలేరు, భామిని, బత్తిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కెజిబివి భామిని, ఎపిఎస్ డబ్ల్యు ఈఆర్ఎస్, భామిని ఎపి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల, ఎపి మోడల్ స్కూల్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పర్యటించి ఆయన ప్రసంగించారు. నిస్వార్థమైన సేవలతో నిరంతర పోరాటాలతో నిష్కల్మషమైన కృషితో న్యాయపరమైన డిమాండ్ల సాధనకై శ్రమించే కుటుంబ నేపథ్యమున్న కోరెడ్ల విజయగౌరిని గెలిపించి శాసనమండలికి పంపాలని ఆయన పలువురిని అభ్యర్థించారు. అలాగే రాష్ట్ర కౌన్సిలర్ దండు ప్రకాశరావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో శ్రమిస్తున్న ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బలపర్చిన పీడీఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరిని గెలిపించాలని కోరుతూ ప్రసంగించారు. ఇప్పటి వరకు శాసనమండలికి పద్నాలుగు మందిని పీడీఎఫ్ తరపున శాసనమండలికి ఎంపిక చేయడం జరిగిందని, వారి ప్రసంగాలలో గుర్తు చేశారు. నిజాయితీ నిబద్ధతలతో కూడిన సేవలందించి సత్ఫలితాలను అందజేయుటకై తపిస్తున్న కోరెడ్ల విజయగౌరిని పెద్ద మెజార్టీతో గెలిపించాలని యుటిఎఫ్ నేతలంతా కోరారు. ఈ పర్యటనలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఈ తిరుపతిరావు, కర్రక ప్రసాద్, జిల్లా కౌన్సిలర్లు కె.క్రాంతికుమార్, పి.లుడతాచిన్, సిహెచ్ మార్కో, ఎస్.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 1/70 చట్టంపై వైసీపీ అబద్ధపు దుష్ప్రచారం

సీతంపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వ హయాంలో జీవో నెంబర్ 3 రద్దు అయిన విషయం వైసీపీ ప్రభుత్వానికి తెలియనిది కాదని వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా సుప్రీమ్ కోర్టులో పునరుద్దరించాలని కేసు వేయని పరిస్థితి వైసీపీ ప్రభుత్వం కాదా అని పాలకొండ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పడాల భూదేవి ఆరోపించారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం గిరిజనుల పక్షాన నిలుస్తుందని 1/70 చట్ట మార్పులు ఎటువంటి సందేహాలు అవసరం లేదన్నారు. ఈ చట్టం యధావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేసారు. గిరిజన ప్రాంతాలలో రహదారుల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జీఓ నెంబర్ 3 పునరుద్దరణకు కట్టుబడి ఉన్నామన్నారు. పంచాయతీరాజ్ షెడ్యూల్ ఏరియా విస్తరణ చట్టాన్ని షెడ్యూల్ గిరిజన ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ బలంగా అమలు చేసిందని అదే విధంగా గ్రామసభలకు పూర్తి అధికారాలు కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని భూదేవి అన్నారు. ముఖ్యంగా గిరిజన చట్టాలను, రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీ టీడీపీ అని ఆమె అన్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పర్చాలని ఉద్దేశ్యంతో పీసా ఎన్నికలు నిర్వహించి ఆదివాసీలకు పూర్తి అధికారాలు కట్టబెట్టడం జరిగిందన్నారు.



## టెన్త్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

సీతంపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఐటీడీఏ ఉపవిద్యాశాఖ అధికారి కె.ఆర్.పి.కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం ముత్యాలు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బోధనా సామర్థ్యం ఏ మేరకు ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాల నుంచి 28 మంది విద్యార్థినులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అదే విధంగా విద్యార్థులకు అందజేస్తున్న మెనూ పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మాన్ని ప్రతిఒక్కరు అనుసరించాలి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ధర్మాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని ఇస్కాన్ సంస్థనకు చెందిన ముఖ్య వక్త ధీరసంత గోస్వామి మహరాజ్ అన్నారు. స్థానిక సురంగిరాజా మైదానంలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. యూరఫ్ దేశాల నుంచి 30 మంది ఇస్కాన్ భక్తులు, విదేశీ మహిళలు హాజరయ్యారు. నగర సంకీర్తన, భజన చేపట్టారు. అనంతరం ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం జరిగింది. హారేకృష్ణ, హారేరామ నినాదాలతో మారుమ్రోగింది. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

పాలకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



పట్టణంలో గాని, పల్లె ప్రాంతాల్లో గాని ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినా, నాటుసారా విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఫణేంద్రబాబు హెచ్చరించారు. వ్యసనాలకు లోనై యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. యువతను సన్మార్గంలో పెట్టేందుకు తమ వంతుగా బెల్ట్‌షాపులపైన నాటుసారా విక్రయాలపైన దృష్టి సారించామని అన్నారు. వీటిని నిరోధించడానికి చర్య చేపడుతున్నామని అన్నారు. గతంలో ఈ వ్యక్తులు ముద్దాయిలు కావడం వలన వీరు మరల నడవకుండా ఎమ్మార్వో దగ్గర లక్ష రూపాయల పూచికత్తుతో బైండోవర్ చేయడం జరిగిందన్నారు.

## పారిశుధ్య నిర్వహణకు చర్యలు



పాలకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

పట్టణంలో పారిశుధ్య పనులు నిర్వహణకు చర్యలు చేపడుతున్నట్లు నగర పంచాయతీ ఛైర్మన్ పల్ల ప్రతాప్, కమిషనర్ సర్వేశ్వరరావులు మంగళవారం తెలిపారు. ఇంద్రనగర్ కాలనీలో ఛైర్మన్, కమిషనర్‌లు మురుగు కాలువలను పరిసరాలను పరిశీలించారు. సీపీఎం బృందం సోమవారం ఈ ప్రాంతంలో పర్యటించి పారిశుధ్యం పరమ అధ్వాన్నంగా ఉందని తెలిపిన విషయం పత్రికల్లో రావడంపై స్పందించారు. ఛైర్మన్ పల్ల ప్రతాప్ కమిషనర్ సర్వేశ్వరరావులు ఇందిరానగర్ కాలనీ, తదితర ప్రాంతాల్లో పర్యటించారు. కాలువ పూర్తిగా అధ్వాన్నంగా ఉండడంతో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి దావాల రమణారావు కూడా పిలిచి మాట్లాడారు. తక్షణమే పనులు చేపడతామని చెప్పారు. జెసిబితో పనులు చేయిస్తానని తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని ఛైర్మన్ సూచించారు. వీరితో పాటు వార్డు కౌన్సిలర్ అడప బాబాజీ నాయుడు ఉన్నారు.

## ఖైదీల పట్ల అప్రమత్తంగా ఉండండి

పాలకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



రిమాండ్‌లో ఉన్న ఖైదీల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా సబ్ జైల్ అధికారి కె.మోహనరావు, జైలు సూపరింటెండెంట్ బి.జోగులుకు సూచించారు. మంగళవారం నాడు పాలకొండ సబ్‌జైలును ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. ఖైదీలను రిమాండ్ కోసం సబ్‌జైలు అడ్మిట్ అవుతున్నప్పుడు అలాగే జైలు నుంచి కోర్టు వాయిదాల కోసం సబ్ జైలు నుంచి బయటకు వచ్చి తిరిగి జైలుకు వెళ్లినప్పుడు ఖైదీలను నిశితంగా తనిఖీ చేసి లోపలకు తీసుకుని రావాలని సిబ్బందికి సూచించారు. సబ్‌జైలులో పరిసరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జైల్‌లో అన్ని విభాగాల రికార్డులు పరిశీలన చేశారు. రిమాండ్ ఖైదీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలు అందజేయాలని అన్నారు. హెడ్‌వార్డర్ పి.చంద్రరావు, ఏఎస్పై ఎ.శ్రీనివాసరావులతో పాటు డీపీటి నాయుడు నాగరాజు, సత్యారావునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఈఎంఆర్ఎస్ ప్రవేశ పరీక్ష వాయిదా

సీతంపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశానికి నిర్వహించవల్సిన ప్రవేశ పరీక్ష పరిపాలన సౌలభ్యం విద్యా సలహా కమిటీ సిఫార్సుల మేరకు వాయిదా వేయడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యశ్వంత్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భామిని, మెళియాపుట్టి ఈఎంఆర్ఎస్ పాఠశాలలో 6వ తరగతిలో ఈ విద్యా సంవత్సరం ప్రవేశానికి ఈ నెల 25న నిర్వహించవల్సిన ప్రవేశ పరీక్ష మార్చి 2 తేదీకి వాయిదా వేయడం జరిగిందన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు గమనించాలని కోరారు.

## నేరాల దర్యాప్తులో సీసీ కెమెరాలు కీలక భూమిక

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



నేరాల దర్యాప్తులో సీసీ కెమెరాలు ముఖ్య భూమిక పోషిస్తాయని కాశీబుగ్గ డిఎస్పీ వి.వి.అప్పారావు అన్నారు. ఆయన లొద్దపుట్టి జాతీయ రహదారి జంక్షన్, ధర్మపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలిం చారు. రూరల్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో ప్రజాభాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. సూచనలు, సలహాలు అందించారు. చేర్పులు, మార్పులు చేశారు. చైన్ స్నాచింగ్, బైక్ చోరీలు వంటి దొంగతనాలు సీసీ కెమెరాల ఆధారంగా నేరాలు అదుపు చేయవచ్చని చెప్పారు. ఈ పర్యటనలో రూరల్ ఎస్సై శ్రీనివాసరావు పాల్గొన్నారు

**CHANGE OF NAME**

I, **APURI CHANDRAYYA** (NEW NAME) S/o APURI CHINNAYYA, Previously called **YEPURI CHANDRAYYA** (OLD NAME) resident of DOOR No.4-36, EKA VEEDHI, GEDDALAPADU Village, KANCHILI (PO), KANCHILI Mandal, Srikakulam Dist, A.P. State. Now changed my name from **YEPUYRI CHANDRAYYA** (old name) to **APURI CHANDRAYYA** (NEW NAME). Hence forth we will be called as **APURI CHANDRAYYA** (CANDIDATE NAME), **APURI CHINNAYYA** (FATHER NAME) **APURI ATHAMMA** (MOTHER NAME) & **APURI PARVATHI** (WIFE NAME) (Now Name) for all purpose

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank
సర్కిల్ శాస్త్రా సెంటర్, డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: మెస్సర్స్ కమల్ కాఫీ వర్క్స్ (శ్రీ యస్. కమల్ కుమార్ - మేనేజింగ్ పార్టనర్, శ్రీ యస్. రామారావు - పార్టనర్ మరియు శ్రీమతి యస్. హరిణి - పార్టనర్)** వారిని నోటీసులో ఉదహరించబడిన టర్మ్ లోన్ అకౌంట్ నెం. 046200IN00000018 క్రింద **రూ.73,26,037.86 (అక్షరాల డెబ్బై మూడు లక్షల ఇరవై ఆరు వేల ముప్పై ఏడు రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే)** మరియు టర్మ్ లోన్ GECL అకౌంట్ నెం. 046200IL00000144 క్రింద **రూ. 1,27,188.50 (అక్షరాల లక్ష ఇరవై ఏడు వేల నూట ఎనభై ఎనిమిది రూపాయలు మరియు యాభై పైసలు మాత్రమే)** కలిపి మొత్తం చెల్లించవలసిన బకాయి **తేది 30.09.2024 నాటికి రూ. 74,53,226.36 (అక్షరాల డెబ్బై నాలుగు లక్షల యాభై మూడు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయలు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే)** (ప్రిన్సిపల్ + వడ్డీ) మరియు తేది. 01.10.2024 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులతో కలుపుకొని మొత్తమును నోటీసు తేది/నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **01.10.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది** (తేది. 30.09.2024న నిరర్థక ఖాతాగా పరిగణించబడింది).

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **06-02-2025 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సబ్ సెక్షన్ (8), సెక్షన్ 13 చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు/హామీదారులు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ
[illegible]
ఆస్తి/ఆస్తుల విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారికి తేది. 30.09.2024 నాటికి **రూ. 74,53,226.36 (అక్షరాల డెబ్బై నాలుగు లక్షల యాభై మూడు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయలు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే)** (ప్రిన్సిపల్ + వడ్డీ) మరియు తేది. 01.10.2024 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు కలుపుకొని మొత్తమునకు లోబడివుంటాయి.

**తనఖాపెట్టిన ఆస్తి వివరములు:**

**సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1776/2017** ప్రకారం యస్. కమల్‌కుమార్ పేరున గల ఆస్తి: శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, కాశీబుగ్గ యస్ఆర్‌ఓ, చినంచల పంచాయతీ, గోదావరిపురం గ్రామం, యస్.నెం.87 భాగంలో ఎ. 4.00 సెంట్లు స్థలంతో అందులోని ఫ్యాక్టరీ షెడ్. హద్దులు: **తూర్పు:** సుడియా ఇందిరకు ఈ రోజు అమ్మిన భూమి, **దక్షిణం:** తమ్మినాన ముకుందరావు, సీతన్న & పైడి విశ్వనాథం తదితరుల యొక్క భూమి (మానవారి), **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** కాశీ దండాసి, దమ్మిడి పుండరీరావు, గోవిందరావు, చిన్నారావు మొదలగు వారి యొక్క భూమి (మానవారి).

తేది: 06.02.2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

# సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దారుణ హత్య

తెర్లాం (ఉమ్మడి విజయనగరం జిల్లా) ఫిబ్రవరి 11 ప్రభాతవార్త





ఉమ్మడి విజయనగరం జిల్లా తెర్లాం మండలంలోని నెమలాం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కొనారి ప్రసాద్ (28) సోమవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన కేవలం మండలంలోనే కాకుండా జిల్లా అంతా సంచలనం సృష్టించింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ప్రసాద్ బెంగుళూరులో బి.బి.ఎం కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. పెళ్ళి చూపులు నిమిత్తం ప్రసాద్ ఈనెల 7వ తేదీన స్వగ్రామం వచ్చాడు. సోమవారం తన మామయ్య ఊరైన బూరిపేట వెళ్లి వస్తుండగా దుండగులు కర్రలతో కొట్టి, రోడ్డు పక్కన ఉన్న పిల్ల కాలువలో రాయికి తలను బలంగా మోది చంపేశారు. శవాన్ని ఎస్.బూర్జవలస నెమలాం రోడ్డులో పడేశారు. సమాచారం తెలుసుకున్న డిఎస్పీ భవ్య రెడ్డి, సీఐ నారాయణ రావు, స్థానిక ఎస్.ఐ సాగర్‌బాబు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. విజయనగరం నుంచి క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ తెప్పించి దర్యాప్తును వేగవంతం చేశారు. కానీ మంగళవారం సాయంత్రం వరకూ ఎలాంటి ఆధారాలు దొరకలేదు. ఈ సంఘటనపై సిఐ. నారాయణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం బాడంగి సిహెచ్‌సికి తరలించారు. కాగా మృతుడికి తల్లి అప్పమ్మ, తండ్రి సన్యాసి, తమ్ముడు అచ్యుతరావు ఉన్నారు.

# మన్యం బంద్‌కు వైసిపి పూర్తి మద్దతు : మాజీ డిప్యూటసీఎం

కురుపాం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



గిరిసీమలలో బుధవారం జరగనున్న మన్యం బంద్‌కు వైసిపి పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు 1/70 చట్టం గిరిజనులకు గుండె లాంటిదని దీనిని తొలగించడానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆమె అన్నారు. గిరిజన, ఆదివాసీ సంఘాలు తలపెట్టిన బంద్‌లో తాను గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో జరగనున్న మన్యం బంద్‌లో పాల్గొంటారని ఆమె అన్నారు. కాబట్టి గిరిజనులు పలు సంఘాల నాయకులు వైసిపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

## బంద్ జయప్రదం చేయండి : సిపిఎం నాయకులు

మన్యం బంద్‌కు వా ్యపారస్తులు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని కోరుతూ సిపిఎం నాయకులు కోరారు. మంగళవారం కురుపాం మండల కేంద్రంలో జల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు ఆధ్వర్యంలో గిరిజన సంఘం నాయకులు ఎం.శ్రీనివాసరావు, పి.తిరుపతిరావు, కె.సీతారాం తదితరులు కరపత్రాలు పంపిణీ చేసి బంద్‌కు సహకరించి జయప్రదం చేయాలని కోరారు.

# ఈ పంటల నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి : వ్యవసాయశాఖ ఏడి

చీపురుపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



పంటలను సాగు చేసుకునే ప్రతి రైతు ప్రభుత్వం అమలు జరుపుతున్న ఈ పంట నమోదులో తప్పని సరిగా వారి పేర్లను సాగు చేసే వ్యవసాయ రకాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ ఏడి ఎస్.కోటేశ్వరరావు తెలిపారు. మంగళశారం చీపురుపల్లి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటికి ఈ పంట నమోదు కార్యక్రమం శరవేగంగా జరుపుతున్నామన్నారు. రైతులు వారీగా వారు సాగు చేసుకుంటున్న వరి మొక్కజొన్న పెసలు మినుములు తదితర పంటలకు సంబందించి ఈ పంట నమోదులో వివరాలను సేకరించి భద్రపరుస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పంటలు నమోదు చేసుకోవడం వల్ల రైతులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సౌకర్యాలకు రైతులు అర్హత పొందుతారన్నారు. ఫిబ్రవరి 15 నాటికి ఈ పంట నమోదు కార్యక్రమం డివిజన్ పరిధిలో పూర్తి కానున్నదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రత్యేకించి మొక్కజొన్న, ఆయిల్ ఫాం సాగు చేసుకునే రైతులకు బింద సేద్యం, తుంపర సేద్యం ద్వారా ప్రభుత్వ రాయితీలపైన పైపులను స్ప్రేయింగ్ పరికరాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మైక్రో ఇరిగేషన్ పేర్లు నమోదు చేసుకోవాల్సిన రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డుతో పాటు లింకు అయిన ఫోన్ నెంబర్లు, భూమికి సంబందించిన ఆధారాలు అయిన వన్.బి.పాసుపుస్తకాలను రైతు సేవా కేంద్రాలలో సమర్పించి మైక్రో ఇరిగేషన్ పథకం కోసం పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన వివరించారు.

# జగన్ కలలు కనడం మానుకోవాలి

రామభద్రపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



కలలు కనడం జగన్ మానుకోవాలని కాంగ్రెస్‌కు పట్టిన గతే వైసిపి పడుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు అన్నారు. విశ్వాస విలువలుపై జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాజకీయాలను భ్రష్టు పట్టించే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్మోహన్‌రెడ్డి నోటంటా నీతి వ్యాఖ్యాలు పలకడం హస్యాస్పందంగా ఉందని విమర్శించారు. మళ్ళీ రాష్ట్రంలో 30 ఏళ్ళు ఉంటానని జగన్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన చంద్రబాబునాయుడు సహకరంతో ఎంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు.

# రతన్ టాటా, అబ్దుల్ కలాం విగ్రహాలు ఆవిష్కరణ

గరివిడి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



సహాయ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక, గౌరవాధ్యక్షుడు వాకాడ శ్రీను ఏర్పాటు చేసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, టాటా గ్రూపుల అధినేత రతన్ టాటాల విగ్రహాలను గరివిడిలో ఆవిష్కరించారు. కలాం విగ్రహాన్ని విశ్రాంతి ఎస్.బి.ఐ ఎం.సి.హెచ్ పాపయ్య ఆవిష్కరించగా, తెలంగాణకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అమరా వేణు, రతన్ టాటా విగ్రహాన్ని ఆవిష్కరించారు. దేశానికి వారు చేసిన చిరస్మరణీయ సేవలకు గుర్తుగా కలాం, టాటాలు విగ్రహాలు నెలకొల్పామని నిర్వాహకులు తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.ఎస్ పరిశ్రమ యూనిట్ హెడ్ వాకాడ గోపి, సహాయ్ సంస్థ అధ్యక్షుడు వి.శ్రీను, కొండపాలెం మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర హ్యూమన్ రైట్ ఇన్‌చార్జిగా అచ్చయ్యనాయుడు

గజపతినగరం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



గజపతినగరానికి చెందిన సామిరెడ్డి అచ్చయ్య నాయుడును ఉత్తరా ంధ్ర హ్యూమన్ రైట్స్ ఇన్‌చార్జిగా నియమించారు. ఇండో హ్యూమన్ రైట్ కేర్ జాతీయ సంస్థ ఛైర్మన్ ఈ మేరకు తన నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు అచ్చయ్య నాయుడు మంగళవారం తెలిపారు. ఈ సంస్థ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పని చేస్తుందన్నారు. అచ్చయ్యనాయుడు గడచిన పార్లమెంటు ఎన్నికల్లో సమాజ్‌వాజ్ పార్టీ అభ్యర్థిగా విజయనగరం పార్లమెంటు నుంచి పోటీ చేశారు. తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అచ్చయ్య నాయుడుకి ఈ పదవి దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# రాజన్నదొర చౌకబారు విమర్శలు మానుకోవాలి

పాచిపెంట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



చౌకబారు విమర్శలు మానుకుని నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని టీడీపీ పార్టీ రాష్ట్ర కార్య దర్శి ముఖీ సూర్యనారాయణ ప్రతిపక్ష నాయకుడైన మాజీ ఉప ముఖ్యమంత్రి పి.రాజన్నదొరను కోరారు. మండలంలో మంగళవారం పి.కోనవలస గ్రామం టీడీపీ నాయకులు కొట్యాడ సత్యనారాయణ ఇంటి వద్ద విలేకర సమావేశం నిర్వహించారు. నాలుగుసార్లు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మీరు చేయని అభివృద్ధి ఈ ఏడు నెలల్లో జరిగినందని ముఖి సూర్యనారాయణ ఆరోపణలు చేశారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని ప్రతిపక్ష నాయకులు సహకరించాలి తప్ప అభివృద్ధిపై ఓర్వలేక ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు. ఇటీవల జరిగిన శంబర జాతర రాష్ట్రమంతా హర్షించే విధంగా జరపామన్నారు. మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పాంచాలి సర్పంచ్ జి.యుగంధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మంత్రి సంధ్యారాణి అభివృద్ధిని శరవేగంగా జరిపిస్తున్నారన్నారు. ప్రజలు కోసం వారి సమస్యలు పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారని గుర్తు చేశారన్నారు. 1/70 చట్టంలో ప్రభుత్వం ఎటువంటి మార్పులు చేయదని, ప్రజలను తప్పుదోవ పట్టించడం పనిగా రాజన్నదొర కంకణం కట్టుకున్నారని విమర్శించారు. వీరితో పాటు పాచిపెంట ఎంపిటిసి ఉమామహేశ్వరరావు, మోసూరు కనక, మతల బరాం, కె.సత్యనారాయణ, పూసర్ల నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్యామలాంబ సిరిమాను చెట్టుకు ఉపవాస పూజలు

సాలూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



సాలూరు పట్టణ ప్రజల చల్లని తల్లి అరాధ్య దైవత శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండుగ ఈ ఏడాది మే నెలలో 18,19,20 తేదీలలో పెద్దలు కమిటీ సభ్యులు నిర్ణయించడం అందరికీ విదితమే.. అందులో భాగంగా సిరిమాను చెట్టుకు ఉపవాస పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం పట్టణంలో ఉన్న ఆర్‌సిఎం పరిసర ప్రాంతంలో ఉన్న సిరిమాను చెట్టుకు ఆలయ దర్మకర్త యువరాజు విక్రమ చంద్ర సన్యాసిరాజు ఆధ్వర్యంలో పూజారి ధనుంజయరావు అలాగే కమిటీ సభ్యుడు మహిళా భక్తులు సిరిమాను చెట్టుకు ఆరాధన చేసి ఉపవాస పూజలు నిర్వహించారు. శ్రీశ్యామలాంబ ఉత్స వ కమిటీ అధ్యక్షుడు అక్యాన అప్పారావు, కార్యదర్శి నిమ్మాది చిట్టి, మండల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీరు సమస్య రాకుండా చూడాలి

దత్తిరాజేరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త




ఎండలు అధికంగా ఉన్నందున గ్రామాల్లో తాగునీరు సమస్య రాకుండా అధికారులు బాద్యతగా పని చేయాలని ఎంపిడివో వై.వి రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గేదెల సింహాద్రప్పల నాయుడు అధ్యక్షతన సాధారణ సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సర్వసభ్యసమావేశాన్ని తూతూ మంత్రంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు అందరూ అధికారులతో సమన్వయంతో కలిసి పని చేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి జరుగుతాయన్నారు. అలాగే తాగునీటి సమస్య రాకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపి మిత్తిరెడ్డి రమేస్‌నాయుడు, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, అధికారులు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# స్పీకర్ అయ్యన్న వాఖ్యలు వెనక్కి తీసుకోవాలి :ఆదివాసీలు డిమాండ్

శృంగవరపుకోట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా రెండు రోజుల పాటు ఆదివాసీలు చేపట్టిన మన్యం బంద్ మొదటి రోజు మంగళవారం ప్రశాంతంగా జరిగింది. 1/70 యాక్ట్ భూ బదలాయింపు చట్టాన్ని సవరణ చేయాలని ఇటీవల స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. దీంతో ఆదివాసీలు అయ్యన్న చేసిన వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివాసీలు రెండు రోజుల పాటు బంద్ ప్రకటించారు. ఆదివాసీలు మంగళవారం తలపెట్టిన బంద్ కారణంగా విజయనగరం, విశాఖ తదతర జిల్లాల నుంచి అల్లూరి, సీతారామరాజు జిల్లా అరుకు, పాడేరు తదితర ఏజెన్సీ ప్రాంతాలకు నిత్యం వెళ్ళే టూరిస్ట్, ఆర్టీసీ బస్సులు, వ్యాపార సరుకుల రవాణా వాహనాలు, గూడ్స్, మోటారు సైకిల్ వాహనాలతో సైతం మండలంలోని బొడ్డవర ప్రాంతంలో నిలిచిపోయాయి. అరుకు ఏజెన్సీ బొడ్డవర ప్రాంత సమీపం నుంచి ప్రారంభం కావడంతో ఆదివాసీలు మన్యం బంద్ చేపట్టడంతో ఏజెన్సీలకు వెళ్లే అన్ని వాహనాలను ఆదివాసీలు అడ్డుకున్నారు. దీంతో ఏజెన్సీకు వెళ్ళే వాహనాలు వెనుదిరిగాయి. చేపట్టిన మన్యం బంద్ కార్యక్రమంలో ఆదివాసీలు, పలు పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు తదితరులు పాల్గన్నారు. మొత్తం మీద ఆదివాసీలు చేపట్టిన మొదటి రోజు మన్యం బంద్ ప్రశాంతంగా ముగిసింది.

# ఈ నెల చివరికల్లా పశుగణన పూర్తి చేయాలి

లక్కవరపుకోట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



జిల్లాలో గల 1092 గ్రామాలూ వార్డులలో జాతీయ పశుగణన సర్వే పూర్తి చేయాలని దీని కోసం 68 మంది సూపర్‌వైజర్లు పని చేస్తున్నారని జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ వై.వి. రమణ తెలిపారు. మంగళవారం ఎల్.కోట పశు వైద్య శాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాడి రైతులకు అందుతున్న సేవలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని వేగవంతం చేసి ఈ నెలాఖరులోపు పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలో 512683 హౌస్ హోల్డ్స్ ఉండగా 471204 మంది సర్వే పూర్తయిందన్నారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచితంగా చేసిన పశువుల బీమాకి సంబందించి 3725 పశువులు మృతి చెందగా వాటికి 11 కోట్ల 15లక్షల 37500 రైతులు ఖాతాల్లో వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మన జిల్లాలో బర్డ్‌ఫ్లూ కేసులు లేవని భయపడోవద్దన్నారు. చనిపోయిన కోళ్లను తినవద్దని వాటిని భూమిలో పాతి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల .కోట పశువైద్యురాలు గాయత్రి పాల్గొన్నారు.

# గరుగుబిల్లిలో పారిశుద్ధ్య పనులు షురూ

మెరకముడిదాం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మండలంలోని గరుగుబిల్లిలో సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు ఆధ్వర్యంలో కాలువ పూడికతీతలు ముమ్మరంగా సాగుతున్నాయి. నిన్నమొన్నటి వరకు సిసిరోడ్లు నిర్మాణం, ఇప్పుడు పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపడుతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా సర్పంచ్ కొనియాడుతున్నారు. ఈ కాలువ పూడికచేత పనుల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గణేష్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న సాగుపై రైతులకు అవగాహన

గుర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



డాక్టర్ రెడ్డిస్ పౌండేషన్ ఆధ్వర్యంలో జిరోటిల్లేజ్ మొక్కజొన్న సాగుపై మండలంలో కెల్ల గ్రామంలో మొక్కజొన్న రైతులకు అవగాహన కార్యక్రమం నినర్వహించడం జరిగింది. పంట లాభాలను రైతులకు సంస్థ ప్రతినిదులు వివరించారు. రెడ్డిస్ పౌండేషన్ వారు అందించిన డబ్ల్ మీన్ మార్మర్ మొక్కజొన్న సాగు తమకు చాలా బాగా ఉపయోగపడిందని, ఎకరాకు ఆరు నుంచి ఏడు వేలు వరకు పెట్టుబడి తగ్గిందని రైతులు తెలిపారు. అనంతరం పౌండేషన్ వారు రైతులకు జీవన ఎరువులు అందించారు. సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు, జయరావు, అచ్యుతరావు, శంకరరావు, తిరుపతి, పాల్గొన్నారు.

# రామతీర్థంలో ఘనంగా సుందరకాండ హవనం, పూర్ణాహుతి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్ధం రామస్వామి వారి దేవస్థానంలో మంగళవారం పుష్యమి నక్షత్రాన్ని పురస్కరించుకుని అర్చకులు యాగశాలలో సుందరకాండ హవనం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. యాగశాలలో గత నెల 15 నుంచి జరుగుతున్న సుందర కాండ హవనం పుష ్యమి నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం వరకు నిర్వహించారు. ఈ సందర్బంగా యాగశాలలో రామాయణంలో పట్టాభిషేకసర్గ హవనం చేసిన పూర్ణాహుతి నిర్వహించారు. దేవస్థానం ఇఒ వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాన్ని అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, అర్చకులు గొడవర్తి నరసింహాచార్యులు, ఖండవిల్లి కిరణ్‌కుమార్,పాణంగిపల్లి ప్రసాద్, పవన్‌కుమార్, రామగోపాల్ నిర్వహించారు. జనసేన నాయకుడు =, డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ హాజరయ్యారు. భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా దీన్‌దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

గజపతినగరం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ సిద్ధాంతకర్త, కర్మయోగి పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ 57వ వర్ధంతి స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్ మండల పార్టీ అద్యఒఉడు బాస్కరరావు, పలువురు నాయకులు దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ సరిది దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ చిన్న వయస్సు నుంచి ఆర్‌ఎస్‌ఎస్‌లో పనిచేశారన్నారు. అనంతరం జనసంఘ్‌లో చేరి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ మరణంతం పార్టీ బాధ్యతలు బుజాన వేసుకుని విజయపథనంలో నడపించారన్నారు. ఈ క్యాక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు వేమకోటి బాస్కరరావు, జిల్లా కార్యదర్శి మండపాక బారతి, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

# పదోతరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

పార్వతీపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



పార్వతీపురం ఐటిడిఎ పరిధిలోని పదోతరగతి చదివే విద్యార్థులందరూ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణతను సాధించాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. మంగళవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో పదోతరగతి పరీక్షలు నిర్వహణపై పివో సమీక్షించారు. పదోతరగతి పబ్లిక్ పరీక్షలలో అందరూ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా సంబందత ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సి,డి గ్రేడ్ విద్యార్థుల పట్ల సబ్జెక్టు టీచర్స్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, తర్ఫీఉ ఇచ్చి వారిని బి.గ్రేడ్ లోనికి తీసుకురావాలని ఆదేశించారు. పాఠశాలల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాని ప్రతి 40 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు అడాప్ట్ చేసుకుని నిరంతరం వారి ప్రవర్తన పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి మాట్లాడుతూ పదోతరగతి పబ్లిక్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణతతో పాటు విద్యార్థులు ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ సి.హెచ్.మోహనరాయుడు, కురుపాం, గుమ్మలక్ష్మీపురం సహాయ గిరిజన సంక్షేమ అధికారులు కోసల చంద్రబాబు, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ దర్శనానికి మూడవ వారం తగ్గని భక్తజనం

మక్కువ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



పోలమాంబ అమ్మవారి మూడవ వారం జాతరకు రెండవ వారం అమ్మవారి ఆలయాలను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు కాస్త తగ్గినప్పటికీ మూడో మంగళవారం మాత్రం భక్తజనంతో ఆలయాలు కిటకిటలాడాయి. చదురుగుడి, వనంగుడిల వద్ద భక్తుల అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణధికారి వి.వి.సూర్యనారాయణ భక్తులు రద్దీ దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేపట్టారు. మక్కువ ఎస్.ఐ వెంకటరమణ నేతృత్వంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# నాసాకు నారాయణ స్కూల్ విద్యార్దులు ఎంపిక

బొబ్బిలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :




నాసాకు ఎంపికైన నారాయణ పాటశాలు విద్యార్దులు.అంతరిక్షంలో మానవజీవన విధానం పై ప్రోజెక్టులోకు ప్రధమ స్థానం సాదించిన బొబ్బిలి నారాయణ పాఠశాల విద్యార్దులు .ఎజిఎం శివం తెలియజేసారు. నిత్యశ్రీచందన హర్షిణి,(9వతరగతి), లేఖ్యశ్రీ(80, లోహిత్‌లక్ష్మీనారాయణ, లక్ష్మీశ్రీనివాస, (7) డిజిఎం హనుమంతరావు, ఆర్ఐ రాజేస్, కోఆర్డినేటరు వెంకట అభినందించారు.భవిష్యత్‌లో మర్నిఆవిస్కరణలు సాదించేయందుకు ఉపాధ్యాయులు తోడుకావాలని, విద్యార్దులు కృషితో ఉన్నత స్థానం పొందాలని అన్నారు.

# ప్రతి ఒక్కరు గుండె పరిరక్షణపై దృష్టి సారించాలి

## సిహెచ్‌సి ప్రధాన వైద్యుడు డాక్టర్ వినోద్‌కుమార్ లాల్వాణి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరు గుండె పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని నెల్లిమర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యుడు డాక్టర్ వినోద్‌కుమార్ లాల్వాణి అన్నారు. 'స్టెమి ...గుండె భరోసా' పోస్టర్ లోని అంశాలపై ఆయన ఆసుపత్రిలోని రోగులకు , వారి కుటుంబీకులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గుండె సమస్య వచ్చిన వారు వెంటనే ఆసుపత్రిలో చేరితే 45వేల రూపాయిల విలువైన ఇంజక్షన్‌ను ఉచితంగా వేసి, ప్రాణాపాయాన్ని తప్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఛాతి నొప్పి , ఎడమ భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, గుండె దడ,స్పృహ కోల్పోవడం తదితర లక్షణాలు గుండె సమస్య స్పష్టం చేస్తాయని ఆయన తెలిపారు. ఈ లక్షణాలతో బాధపడేవారు 108 వాహనం ద్వారా ఆసుపత్రికి గంటలోపే చేరుకుంటే ప్రయోజనం ఉంటుందని అన్నారు.ప్రతి ఒక్కరు ప్రతి రోజు వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలని, అలాగే వయసును బట్టి ఆహార అలవాట్లు మార్చుకోవాలని ఆయన సూచించారు. ప్రతి రోజు నడక చేస్తే ప్రయోజనం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిల్లో కోట్లాది రూపాయిలను ఖర్చు చేసి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలను కల్పిస్తున్నదని, ఆరోగ్య పరంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తున్నదని వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని డాక్టర్ వినోద్‌కుమార్ లాల్వాణి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, రోగులు, వారి కుటుంబీకులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పరదేశి మాంబ పరస

వేపాడ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



చినగుడిపాల గ్రామంలో రెండు రోజులపాటు నిర్వహించిన శ్రీ పదేశిమాంబ తీర్థ మహోత్స వం అత్యంత వైభవంగా ముగిసింది. స్థానిక సర్పంచ్ ఉత్స వ కమిటీ అధ్యక్షుడు బోజంకి రామునాయుడు ఆధ్వర్యంలో సోమ,మంగళవారాల్లోనూ నిర్వహించిన ఈ పరసకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపి వారి మొక్కులను చెల్లించుకున్నారు. అలాగే మంగళవారం నిర్వహించిన జిల్లాస్థాయి ఎడ్ల పరుగు పోటీలు ఉత్సా హంగా సాగడంతో పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తిలకించడం విశేషం. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన ఎడ్ల జతల యజమానులకు వేలాది రూపాయలు నగదు బహుమతులు మాజీ డీసీసీబీ ఛైర్మన్ వివి చినరమునాయుడు, సర్పంచ్ బి.రామునాయుడు, ఉప సర్పంచ్‌లు లండ దేముడు, కండేపల్లి పెదనాయుడు, గ్రామ పెద్దలు చేతుల మీదుగా అందజేశారు.

# ఇళ్ల జియోటాగింగ్ సకాలంలో పూర్తిచేయాలి

నెల్లిమర్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



మండలంలోని రామతీర్ధం, తంగుడుబిల్లి గ్రామ సచివాలయాలను ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆయా సచివాలయాల్లోని రికార్డులను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పనుల స్థాయిపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. ఉద్యోగులు విధులకు సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రజలకు సత్వరంగా సేవలు అందించాలని అన్నారు. ఇళ్ల జియోటాగింగ్ త్వరిత గతిన పూర్తి చేయాలని, మిస్సింగ్ సిటిజన్ డేటా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీల కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# 4కోట్లు చెస్ బకాయు ఉన్నాయి.. కార్యదర్శి

బొబ్బిలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

జిల్లాలో 4కోట్లు సెస్స్ బకాయులు ఉన్నాయని జిల్లా గ్రంధాలయ కార్యదర్శి బోనులక్ష్మితెలియజేసారు. మంగళవారం స్థానిక గ్రంధాలయం పరిశీలినకు విచ్చేసిన ఆమే విల్కేర్లతో మాట్లాడుతూ జిల్లా 41 గ్రంధాలయలు ఉన్నాయని అన్నారు.నాలుగు శాఖలు కంప్యూటరీకరణ చెందాయని అన్నారు.ప్రతీ గ్రంధాలయంకు ఒక కంప్యూటరు, ఖ్యానరు అందజేయవలసి ఉందని అన్నారు.25 సొంత భవనాలు, 9అద్దె భవనాలు ఉన్నాయని అన్నారు.7 బిల్డింగులు పూర్కిగాలేవని అన్నారు. చెస్స్ సాలూరు 44లక్షలు, నెలిమర్ల,34,పర్వాతీపురం 10 లక్షలు చెల్లించాలని అన్నారు. చెస్‌బకాయులు చెల్లిస్తే భవనాలు పూర్తినిర్మాణాలు జరుగుతాయని అన్నారు. జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీ చెస్ చెల్లించడంలో ప్రధమస్దాయంలో ఉందని అన్నారు.

# పైరసీకారులకు 'తండేల్' హెచ్చరిక

కొంతమంది తెలిసి, మరికొంత మందికి తెలియక పైరసీ చేస్తున్నారు. క్రిమినల్ కేసు ఫైల్ అయితే, వెనక్కి తీసుకోలేము. యువత ఇందులో ఇరుక్కొవద్దు. ఈరోజు ప్రతిదీ ట్రాక్ చేయొచ్చు. మా సినిమా క్లిప్ ఒక్కటి ప్లే చేసినా కేసు పెడతాం: నిర్మాత బన్నీవాసు



నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందిన మూవీ తండేల్. ప్రెస్ మీట్‌లో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీ అందరి సహకారంతో తండేల్ సినిమా పెద్ద సూపర్ హిట్ అయింది. మా టీమ్ అంతా కలిసి ఆంధ్రాలో సక్సెస్ టూర్ చేస్తున్నారు. ప్రజల నుంచి చాలా అద్భుతమైనటువంటి స్పందన వస్తుంది. ఇవాళ కలవడానికి ముఖ్య ఉద్దేశం పైరసీ. నిర్మాతలు, ఫిల్మ్ ఛాంబర్, ఓటీటీ చర్యల వల్ల కొన్ని సంవత్సరాలుగా సినిమా పైరసీ ఆగింది. అయితే రెండు నెలల నుంచి మళ్లీ పైరసీ రాక్షసి పడగ విప్పి నాట్యం ఆడుతోంది. మొన్న దిల్ రాజు సినిమాని ఇలాగే ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. చాలా ప్రయత్నాలు చేసి, లింక్‌లు తొలగించాం. పైరసీపై పోరాటం చేసేందుకు ఫిల్మ్ ఛాంబర్‌లో సెల్‌ఏర్పాటు చేశాం. వాళ్లు పగలూ రాత్రి పైరసీ నియంత్రణకు పనిచేస్తూ ఉంటారు. సమస్య ఏంటంటే, చాలా మంచి ప్రింట్ ఎక్కువగా వచ్చేస్తోంది. వాట్సప్ గ్రూపుల్లో లింకులను ఫార్వర్డ్ చేస్తున్నారు. ఇలా చేస్తున్న వాట్సప్, టెలిగ్రామ్ గ్రూప్‌ల అడ్మిన్‌లను గుర్తించాం. వారిని సమాచారాన్ని సైబర్ క్రైమ్ దృష్టికి తీసుకెళ్లాం. వారందరినీ అరెస్ట్ చేయిస్తాం. వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్ అడ్మిన్‌లకు ఇదే నా హెచ్చరిక. అడ్మిన్లు జాగ్రత్తగా ఉండండి. మీరు జైలు వెళ్లే అవకాశం ఉంది. మేము పట్టుదలతో ఉన్నామన్నారు.

వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్ అడ్మిన్‌లకు ఇదే నా హెచ్చరిక. అడ్మిన్లు జాగ్రత్తగా ఉండండి. మీరు జైలు వెళ్లే అవకాశం ఉంది. మేము పట్టుదలతో ఉన్నాం. పైరసీ పెద్దక్రైమ్. ఇప్పుడు సైబర్ సెల్స్ బాగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు మిమ్మల్ని పట్టుకోవడం కూడా తేలిక. ఆర్టీసీ బస్సుల్లో సినిమా పైరసీ ప్రింట్ ప్రదర్శించడం డ్రైవర్ అమాయకత్వం అన్నారు నిర్మాత అల్లు అరవింద్.

# 'లైలా' ప్రీ రిలీజ్ ఈవెంట్ సక్సెస్

మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ లైలా ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. లేటెస్ట్‌గా విడుదలైన ట్రైలర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ మెగా మాస్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. మెగా స్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. మెగా మాస్ ప్రీరిలీజ్ ఈవెంట్ మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇలాంటి ఈవెంట్స్‌కి రావడం వల్ల ఇక్కడున్న ఎనర్జీ నాకు ఎంతో ఉత్సాహం ఇస్తుంది. ఇంత ఎనర్జీ ఇచ్చిన అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. విశ్వక్ సేన్ ఫంక్షన్ కి వెళ్తున్నావా? అని అడిగారు. ఏం ఎందుకు వెళ్ళకూడదు? అతను మన మనిషి కాదు.. బాలకృష్ణ.. అప్పుడప్పుడు తారక్ అంటాడు. అంటే మనుషులంటే వేరే వాళ్ళ మీద అభిమానం ప్రేమ ఉండకూడదా? మా ఇంట్లోనే మా అబ్బాయికి సూర్య అంటే చాలా ఇష్టం. అంత మాత్రాన వాడి ఫంక్షన్‌కి నేను వెళ్ళకూడదా? విశ్వక్‌కి ఈ ప్రశ్న అడగడం నేను చూశాను. దానికి విశ్వక్ చాలా చక్కని సమాధానం చెప్పాడు. మా ఇంటికి కాంపౌండ్ ఉంటుంది కానీ సినిమా ఇండస్ట్రీకి కాంపౌండ్ లేదు అన్నాడు. నిజంగా తనని అభినందిస్తున్నాను. అభిమానులు వాల్ పోస్టర్లు చింపుకోవడం నేను చూశాను. నెల్లూరులో మా కజిన్స్ ఒకరు రామరావు గారిని, ఒకరు ఏఎన్ఆర్ అభిమానించి ఒకరిని ఒకరు కొట్టుకునేవారు. హీరోలు బాగానే వుంటారు. అభిమానులు కొట్టుకుంటున్నారనే ఆలోచన ఆ రోజు నుంచే నాకు మొదలైయింది. నేను ఫిల్మ్ యాక్టర్ అయిన తర్వాత హీరోల మధ్య సక్యత సహృద్భావ వాతావరణం ఏర్పాటు చేయా లని బలంగా కోరుకున్నాను. మద్రాస్‌లో హనీ హౌస్‌లో అందరం కలిసి పార్టీలు చేసుకునే వాళ్ళం. ఈ రోజుకి బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున మేమంతా కలసికట్టుగా వుంటాం. బాలయ్య 50 ఇయర్స్ వేడుకకు నేను వెళ్లాను. మా మధ్య ఎలాంటి అరమరికలు లేవు. అందరం కలివిడిగా వుండాలి. పుష్ప 2 పెద్ద హిట్ అయ్యింది. దానికి నేను గర్విస్తాను. ఇండస్ట్రీలో ఒక సినిమా ఆడింది అంటే అందరం ఆనందం పడాలి. ఆ ఆనందం ఇవ్వడానికి ఈ వేడుకకు వచ్చాను. ఇండస్ట్రీ ఒకటే కాంపౌండ్. ఈ సినిమా ట్రైలర్ చూసిన తర్వాత ఎక్కడో అనగారిపోయిన కోరిక గబుక్కున పెళ్ళుబికింది. లైలా గెటప్ లో విశ్వక్ కసక్ లా అనిపిస్తున్నాడు (నవ్వుతూ). విశ్వక్ నిజంగా ఆడపిల్ల అయివుంటే గుండెజారి గల్లంతయ్యేది (నవ్వుతూ). అంతగ్లామర్‌గా వున్నాడు. నేను, నరేష్, రాజేంద్ర ప్రసాద్ లేడి గెటప్స్ వేశాం. ఆ సినిమాలన్నీ హిట్ అయ్యాయి. లైలా కూడా హిట్ గ్యారెంటీ. తప్పకుండ ఈ సినిమాకి ఆడియన్స్ వెళ్తారు. ఎంజాయ్ చేస్తారు. విశ్వక్ మాస్ క్లాస్ ఇటు అమ్మాయిగా అద్భుతంగా చేశాడు. దర్శకుడు రామ్ చాలా ఎంటర్‌ట్రైన్మెంట్ తో తీశాడు. ఈ సినిమా బ్లాక్ బస్టర్. విశ్వక్ చాలా ప్రతిభావంతుడు. తన ఇండస్ట్రీలో జెండా పాతాలి. ఇప్పటికే ప్రూవ్ చేసుకున్నాడు. ఈ సినిమాతో మగవాళ్ళ గుండె ల్లో స్థానం సంపాదించుకుంటాడు. అభిమన్యు సింగ్, పృధ్వీ, ఆకాంక్ష, కామక్షి అందరూ చక్కగా పెర్ఫార్ చేశారు. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. సాహు నిర్మాతగా ఇప్పుడే బ్లాక్ బస్టర్ ఇచ్చిన అనిల్ రావిపూడి దర్శకత్వంలో నేను ఒక సినిమా చేయబోతున్నాను. సినిమా సమ్మర్ లో ప్రారంభం కాబోతోంది. ఇది ఆద్యంతం కామెడీగా వుంటుంది. ఎప్పుడు సెట్స్‌లోకి వెళ్లి నటిస్తానా అనే ఉత్సాహం వుంది. సాహు, గోల్డ్ బాక్స్ కొణిదెల సుస్మిత కలసి ఈ సినిమాని నిర్మిస్తారు. అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. అందరికీ నమస్తే. జై హింద్ అన్నారు. మాస్ కా దాస్ విశ్వక్సేన్ మాట్లాడుతూ, అందరికీ గుడ్ ఈవినింగ్. చిరంజీవి ఈ సినిమా ట్రైలర్ చూసిన తర్వాత ఆయన కళ్ళలో ఒక ఆర్టిస్ట్ ఆనందంగా ఫీలవ్వడం కనిపించింది. అది నాకు ఫస్ట్ అవార్డ్, రివార్డ్. మా నాన్న చిరంజీవికి పెద్ద ఫ్యాన్. రాజకీయాల్లో ఆయన అనుచ రునిగా వున్నప్పుడు మా కారు ఎవరో కాల్చేశారు. అది న్యూస్‌గా వచ్చింది. మేము భయంలో వున్నాం. డాడీ ఫోన్ రింగ్ అయితే నేను లిఫ్ట్ చేశాను. హాలో ఎవరు అంటే నేను చిరంజీవి అనే వాయిస్ వినిపించింది. వెంటనే డాడీకి ఫోన్ ఇచ్చాను. అప్పుడు అనిపించింది మా కారు కాలిపోవడం మంచి పని అయ్యిందని.(నవ్వుతూ) కారు కాలిపోయిందనే దిగులుమర్చిపోయి చిరంజీవి కాల్ చేశారని సెలబ్రేట్ చేసుకున్నాం.అదొక మెమరబుల్ మూమెంట్. నా సినిమాకి ఆయన సపోర్ట్ చేయడానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ కథ నాదగ్గరకి తీసుకొచ్చింది సాహు. ఇది నా కెరీర్‌లో స్పెషల్ మూవీ.



జియా శంకర్

నయా లుక్



# 'సంక్రాంతికి వస్తున్నాం' విక్టరీ వేడుక

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్‌మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్‌బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, అత్యధిక వసూళ్ళు సాధించిన మొదటి తెలుగు రిజినల్ చిత్రంగా చరిత్ర సృష్టించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపధ్యంలో చిత్ర యూనిట్ విక్టరీ వేడుకని నిర్వహించింది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు ఈ వేడుకకు అతిధి గా హాజరయ్యారు. డైరెక్టర్ హరీష్ శంకర్, వశిష్ట, వంశీపైడిపల్లి స్పెషల్ గెస్ట్‌లుగా హాజరయ్యారు. ఈ వేడుకలో నిర్మాతలు చిత్ర యూనిట్‌తో పాటు ఎగ్జిబిటర్స్ డిస్ట్రిబ్యూటర్స్‌కి షీల్డ్స్ అందించారు. విక్టరీ వేడుకలో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ, అందరికీ థాంక్ యూ. మీరంతా ఈ వేడుకకు రావ డం చాలా సంతోషంగా వుంది. ఇండస్ట్రీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం ని సెలబ్రేట్ చేసుకోవడం ఆనందంగా వుంది. ఓ మంచి దేవుడా.. నేను



అడగకుండానే కలియుగ పాండవులు సినిమా ఇచ్చావు. నేను అడగకుండానే చాలా హిట్లుఇచ్చావు. చంటి లాంటి సినిమా ఇచ్చి పెద్ద బ్లాక్ బస్టర్ చేశావు(నవ్వుతూ) ప్రేమించుకుందాం రా, బొబ్బిలిరాజా, సీతమ్మ వాకిట్లో, గణేష్, లక్ష్మి, తులసి, రాజా ఇలా ఎన్నో ఇచ్చావు. 2000లో మళ్ళీ ఒక ఇండస్ట్రీ హిట్ కలిసుందాంరా ఇచ్చావ్. 2025లో ఏం అడకుండా సైలెంట్‌గా ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చావు. ఇది కలా నిజమా తెలియ డం లేదు. అభిమానులు ప్రేక్షకులు ఇండస్ట్రీలో వున్నవారంతా కోరుకోవడం వలనే ఇది సాధ్యపడిం దని భావిస్తున్నాను. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చిన అందరికీ థాంక్ యూ. ఈ సినిమా బిగినింగ్ నుంచి చాలా ఎంజాయ్ చేశాను. మా గురువు రాఘవేంద్రరావు మంచి ఫ్యామిలీ ఫిల్మ్ చేయ్ పెద్ద హిట్ అవుతుందని చెప్పేవారు.

# 'ఎస్‌వి18' టైటిల్, గ్లింప్స్ అదుర్స్

ది కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈజ్ బ్యాక్ డిఫరెంట్ స్క్రిప్ట్‌లను ఎంచుకుంటూ ఎంటర్టైన్మెంట్‌ని అందించే హీరో శ్రీ విష్ణు ప్రస్తుతం తన ఎస్‌వి18 మూవీ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ సమర్పిస్తోంది. నిను వీడని నీడను నేనే ఫేం కార్తీక్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి ఎస్‌వి18 చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఈ చిత్ర టైటిల్‌ను హిలేరియస్ పోస్టర్, ఆసక్తికరమైన గ్లింప్స్ ద్వారా మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో శ్రీ విష్ణు రిబెలియస్ లుక్‌లో, ఒక చేతిలో మ్యూజిక్ సిస్టం, మరొక చేతిలో దీపావళి క్రాకర్ పట్టుకుని రావడం ఆకట్టుకుంది. 35 ఏళ్ల వయసులో కూడా తాను ఎందుకు ఒంటరిగా ఉన్నాడో హిలేరియస్ గా వివరిస్తూ వెన్నెల కిషోర్ డైలాగ్‌తో టైటిల్ గ్లింప్స్ ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణు వాలెంటైన్స్ డే రోజున ఒక పార్కులోకి మ్యూజిక్ సిస్టమ్, క్రాకర్ కాల్చడం వంటి సన్నివేశాలు అలరిస్తాయి. అతను రెడ్ బెలూన్లు పేల్చడం, అతని చుట్టూ ఉన్న జంటలను అప్సెట్ అవుతారు. ఆసక్తికరంగా, ఇద్దరు వేర్వేరు అమ్మాయిలు అతన్ని ప్రేమిస్తున్నప్పటికీ, అతను ఒంటరిగా ఉండటం, సినిమా టైటిల్ అండ్ సింగిల్ అని రివిల్ అవ్వడం క్యురియాసిటీ పెంచింది. పోస్టర్, గ్లింప్స్, టైటిల్ యుత్ ఫుల్‌గా వున్నాయి. శ్రీ విష్ణు స్టైలిష్ మేకోవర్ ఆకట్టుకుంది. ఈ గ్లింప్స్ హీరోయిన్లు కేతికా శర్మ, ఇవానా పరిచయమయ్యారు. నేపథ్యంలో ఒంటరి వాడిని అనే టైమ్‌లెస్ పాట ఉంది, ఇది సన్నివేశానికి ఒక ఫన్నీ ఎలిమెంట్ ని జోడిస్తుంది. ఆర్ వేల్‌రాజ్ విజువల్స్ కలర్‌ఫుల్‌గా, డైనమిక్‌గా ఉన్నాయి, విశాల్ చంద్ర శేఖర్ సంగీతం ఉత్సాహంగా మరింత పెంచింది. ఈ చిత్రానికి ప్రవీణ్ కెపిల్ ఎడిటింగ్‌ను నిర్వహిస్తుండగా, చంద్రిక గొర్రెపాటి ఆర్ట్ డైరెక్టర్. హిలేరియస్ టైటిల్ గ్లింప్స్‌తో, ఫన్ ఫుల్ రోలర్‌కోస్టర్ రైడ్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది. నటీనటులు: శ్రీవిష్ణు, కేతిక శర్మ, ఇవానా, వెన్నెల కిషోర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: సమర్పణ: అల్లు అరవింద్, రచన, దర్శకత్వం: కార్తీక్ రాజు, నిర్మాతలు: విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి, బ్యానర్లు: గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్, సంగీతం: విశాల్ చంద్ర శేఖర్. డిఓపి: ఆర్ వెల్‌రాజ్,



ఎడిటర్: ప్రవీణ్ కెపిల్, డైలాగ్స్: భాను భోగవరపు అండ్ నందు సవిరిగాన, ఆర్ట్: చంద్రికా గొర్రెపాటి, కాస్ట్యూమ్ డిజైనర్: అయేషా మరియం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అజయ్ గద్దె, డైరెక్షన్ టీం: రామ నరేష్ నున్న, ప్రసన్న నెట్టెం, శంకర్‌కొత్త.

# 'కన్నప్ప' నుంచి శివా శివా శంకరా సాంగ్ విడుదల

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రాన్ని అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మంచు మోహన్ బాబు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ మూవీని ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కన్నప్ప టీం ప్రమోషన్స్‌ను మరింతగా పెంచేసింది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా కన్నప్ప నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ చేతుల మీద ఈ పాటను విడుదల చేశారు. బెంగుళూరులోని శ్రీ శ్రీ రవిశంకర్ ఆశ్రమంలో డా.మోహన్ బాబు, విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్, కన్నడ డిస్ట్రిబ్యూటర్ రాక్‌లైన్ వెంకటేష్, నటి సుమలత, భారతి విష్ణువర్ధన్, సంగీత దర్శకుడు స్టీఫెన్ దేవస్సీ, నటుడు అర్పిత్ రాంకా, రామజోగయ్య శాస్త్రితో సహా కన్నప్ప బృందంతో ఈ పాటను రిలీజ్ చేశారు. 'ఈ చిత్రం భక్తిశ్రద్ధలతో కూడినది, మా మొదటి పాటను శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ ఆవిష్కరించడం నిజంగా మా అదృష్టం' అని కన్నప్ప టీం తెలిపింది. కన్నప్ప నిర్మాత డా. మోహన్ బాబు మాట్లాడుతూ..'శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ ఈ పవిత్ర గీతాన్ని ఆవిష్కరించడం గౌరవంగా భావిస్తున్నాను. కన్నప్ప అనేది శివునితో మమేకం చేయబడిన చిత్రం. ఇదే మా ప్రయాణానికి అపారమైన ఆధ్యాత్మిక విలువను జోడిస్తుంది' అని అన్నారు. 'శివా శివా శంకరా' అంటూ సాగే ఈ పాటను విజయ్ ప్రకాష్ ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ ఆహ్లాదకరమైన బాణీకి.. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం మరింత అందాన్ని తీసుకొచ్చింది. ఇక ప్రభుదేవా కొరియోగ్రఫీ పాటను మరింత అర్థవంతంగా మార్చింది. న్యూజిలాండ్ అందాలను చూసిఆడియెన్స్ అబ్బురపోయేలా ఈలిరికల్ వీడియో ఉంది. ఇక హిందీలో ఈపాటను జావేద్ అలీ పాడగా.. శేఖర్ అస్తిత్వ సాహిత్యాన్ని అందించారు. ఎంతో పాజిటివిటీని పెంచేలా ఉన్న ఈ పాటతో కన్నప్ప మీద ఒక్కసారిగా అంచనాలు పెరిగిపోయాయి. కన్నప్ప సినిమామేకింగ్, క్వాలిటీ ఏ రేంజ్‌లో ఉంటుందో చెప్పేందుకు ఈ ఒక్క పాట చాలు అన్న స్థాయిలో ఉంది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్, శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లకు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతితెలిసిందే. ఈ సినిమాలో డా. మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, బ్రహ్మానందం వంటి మహామహులెందరో నటిస్తున్నారు.




# 'గార్డ్' మీట్ ది ప్రెస్

రాజ్ రెడ్డి చీలం హీరోగా జగపెద్ది దర్శకత్వంలో అను ప్రొడక్షన్స్ బ్యానర్ మీద అనసూయ రెడ్డి నిర్మించిన చిత్రం 'గార్డ్'. రివేంజ్ ఫర్ లవ్ అనేది ఉప శీర్షిక. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 28న రిలీజ్ చేయబోతోన్నారు. సినిమా మొత్తాన్ని ఆస్ట్రేలియాలో షూట్ చేయడం విశేషం. హారర్, థ్రిల్లర్, లవ్ ఎలిమెంట్స్‌తో రాబోతోన్న ఈ చిత్రంలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా చిత్ర యూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో.. విరాజ్ రెడ్డి చీలం మాట్లాడుతూ, 'గార్డ్ మూవీ




కోసం ఇలా మొదటి సారిగా మీడియా ముందుకు వచ్చాను. గార్డ్ కోసం చాలాకష్టపడ్డాం. మీడియా సపోర్ట్ ఉంటేనే ఇండస్ట్రీలో ఏదైనా సాధించగలం. మా టీంను మీడియా సపోర్ట్ చేస్తుందని భావిస్తున్నాను. మా టీజర్ నచ్చితే మాకు సపోర్ట్ చేయండి. మా డైరెక్టర్, టీం ఆస్ట్రేలియాలో ఉంది. రాజేష్ ఎడిటింగ్ చాలా బాగుంటుంది. అవుట్ పుట్ బాగా ఇచ్చాడు. సౌండ్ డిజైనింగ్, మిక్సింగ్ చేసిన బీనా లేడీ బాస్ టైపులో ఉంటారు. పార్థు పోస్టర్లను చక్కడా డిజైన్ చేశారు. సందీప ఈ ప్రాజెక్ట్ కోసం చాలా కష్టపడ్డారు. ప్రణయ్ మా సినిమాకు మంచి మ్యూజిక్ ఇచ్చారు. మంచి లవ్ సాంగ్స్ ఇచ్చారు. సిద్దార్థ్ బీజీఎం గురించి అందరూ మాట్లాడుకుంటారు. జగపెద్ది మా సినిమాకు దర్శకుడు. ఆయన్నుంచి నేను చాలా నేర్చుకున్నాను. ఈ సినిమాలో ఏ ఒక్కరూ కొత్త యాక్టర్ అన్న ఫీలింగ్‌రాదు. మిమి లియోనార్డ్, శిల్పా ఇలా అందరూ అద్భుతంగా నటించారు. అందరి సపోర్ట్ వల్లే ఈ సినిమాను ఇంత బాగా తీయ గలిగాను. చిన్నచిత్రాలను అందరూ సపోర్ట్ చేయండి' అని కోరారు. మ్యూజిక్ డైరెక్టర్ ప్రణయ్ మాట్లాడుతూ, 'గార్డ్ పాటలు అద్భుతంగా ఉంటాయి. కేవలం లవ్‌స్టోరీ మాత్రమే కాకుండా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. మ్యూజిక్ బాగుంటుంది. సాంగ్స్, ఆర్ఆర్ అందరినీ మెప్పిస్తుంది. ఆడియో,సౌండ్‌మిక్సింగ్ కూడా మా స్టూడియోలోనే జరిగింది. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన అనసూయ మేడంకు థాంక్స్. విరాజ్‌లో నటన పట్ల చాలా ప్యాషన్ ఉంది. సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు.నేపథ్య సంగీత దర్శకుడు సిద్దార్థ్ మాట్లాడుతూ, 'గార్డ్ చిత్రానికి నేను ఆర్ఆర్ ఇచ్చాను. ఇలాంటి థ్రిల్లర్ చిత్రాలకు ఆర్ఆర్ చాలా ఇంపార్టెంట్. విరాజ్‌కు అన్ని క్రాఫ్ట్‌ల మీద నాలెడ్జ్ ఉంది. జగా ఈమూవీని ఎంతో చక్కగా తీశారు.

# 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ట్రైలర్ లాంచ్

దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన తిబిళీ ఎంటర్‌టైన్‌మెంట్ వరుసగా హిట్ చిత్రాలను నిర్మిస్తోంది. ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్, ప్రదీప్ రంగనాథన్ కాంబోలో బ్లాక్ బస్టర్ 'లవ్ టుడే' చిత్రం వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఈ కాంబో 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ చిత్రాన్ని కల్పాతి ఎస్. అఘోరం, కల్పాతి ఎస్. గణేష్, కల్పాతి ఎస్. సురేష్ నిర్మించారు. ఒరి దేవుడా సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న అశ్వత్ మరిముత్తు దర్శ కత్వం వహించారు. ఈమూవీ ఫిబ్రవరి 21న రాబోతోంది. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. తెలుగులో ఈ చిత్రాన్ని మైత్రీ మూవీస్ విడుదల చేస్తున్నారు. కోస్తాంధ్రలో పూర్వీ పిక్చర్స్ రిలీజ్ చేస్తున్నారు. ఈ ట్రైలర్‌లో అన్ని రకాల అంశాలను జోడించారు. యూత్‌కి కావాల్సినంత వినో దం, ప్రేమ, రొమాన్స్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇలా అన్నిం టినీ జోడించారు. ఇంజినీరింగ్‌లో 48 బ్యాక్‌లాగ్‌లు పెట్టుకున్న హీరో.. కాలేజీలో పనీ పాటా లేనీ గాలికి తిరిగే ఓ కుర్రాడిగా కనిపించాడు. ప్రేమ, బ్రేకప్, లైఫ్‌లో సెటిల్ అవ్వడం కోసం కష్టపడే తీరు ఇలా అన్నీ చూపించారు. ఫ్యామిలీ ఎమోషన్‌ను కూడా ట్రైలర్‌లో చూపించారు. బాధత్యా రాహిత్యంగా ఉండే కుర్రాడి జీవితంలో వచ్చే సమస్యలు, సవాళ్లను చూపిస్తూ.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఓ ఎంటర్టైనర్ మూవీ అవుతుందని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది. ఈ చిత్రంలో కె.యస్. రవికుమార్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, మిస్కిన్ వంటి స్టార్ డైరెక్టర్లు ముఖ్య పాత్రలను పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన అనౌన్స్‌మెంట్ వీడియో, టీజర్, పాటలు సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇక ఈ ట్రైలర్‌తో సినిమాపై మరింత బజ్ ఏర్పడింది. ఈ మూవీకి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా అర్చన కల్పాతి, అసోసియేట్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా ఐశ్వర్య కల్పాతి పనిచేస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందించగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫర్‌గా పని చేశారు, ప్రదీప్ ఇ. రాఘవ్ ఎడిటర్‌గా, ఎస్.ఎమ్. వెంకట్ మాణిక్యం ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంలో వి.జె. సిద్ధు, హర్షత్ ఖాన్, మరియం జార్జ్, ఇందుమతి మణికందన్, తేనప్పన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఫిబ్రవరి 21న థియేటర్లలో ఈచిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది.





## జాతీయ క్రీడలు: తెలంగాణ ఖాతాలో
# మరో పతకం
### టేబుల్ టెన్నిస్‌లో కాంస్యం

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో తెలంగాణ ఖాతాలో పదో పతకం వచ్చి చేరింది. ఉత్తరాఖండ్ వేదికగా జరిగిన ఈ జాతీయ క్రీడలకు సంబంధించి టేబుల్ టెన్నిస్ విభాగంలోని టీమ్ ఈవెంట్లో తెలంగాణపురుషుల జట్టుకు పోరాడి ఓడి మూడో స్థానంలో సరిపెట్టుకోవడంతో ఎట్టకేలకు కాంస్య పతకం లభించింది. సూరావజ్జుల స్నేహిత్, అలీ మొహమ్మద్, మొహమ్మద్ అలీ, స్వర్ణేందు చౌధురీ, సంతోష్ రమేశ్ కుమార్లతో కూడిన తెలంగాణ జట్టు సెమీఫైనల్లో ఓడిపోయింది. మహారాష్ట్రతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో తెలంగాణ 0-3తో పరాజయం పాలైంది. తొలి మ్యాచ్‌లో స్నేహిత్ 6-11, 7-11, 9-11తో జశ్ మోదీ చేతిలోను, రెండో మ్యాచ్‌లో మొహమ్మద్ అలీ 9-11, 9-11, 6-11తో రీగన్ చేతిలో, మూడో మ్యాచ్‌లో స్వర్ణేందు చౌధురి 12-10, 1-11, 9-11, 3-11తో చిన్మయ సోమయ్య చేతిలో ఓడిపోయారు. కాగా మరో సెమీఫైనల్లో తమిళనాడు 2-3తో పశిమ్చ బెంగాల్ చేతిలో పరాజయం చూవిచూసి కాంస్యంతో సరిపెట్టుకుంది. ఫైనల్లో పశిమ్చ బెంగాల్ 3-0తో మహారాష్ట్రపై నెగ్గి పసిడి పతకం సొంతం చేసుకుంది. మహిళల విభాగంలోనూ పశిమ బెంగాల్ జట్టుకే స్వర్ణ పతకం లభించింది. సుతీర్థ ముఖర్జీ, ఐహిక ముఖర్జీ, పొయ్మంతీ బైస్యా, మోమా దాస్, మోహిత దత్తాలతో కూడిన పశ్చిమ బెంగాల్ ఫైనల్లో 3-0తో మహారాష్ట్రపై గెలిచింది. ఈ జాతీయ క్రీడల్లో ఇప్పటి వరకూ తెలంగాణ 10 పతకాలతో (1 స్వర్ణం, 2 రజతాలు, 7 కాంస్యాలు) 29వ స్థానంలో ఉంది.



## ప్రపంచకప్ ట్రయల్స్‌లో
# మెరిసిన తెలంగాణ షూటర్ ఇషా
### అగ్రస్థానాల్లో రుద్రాంక్ష్, సిఫ్ట్‌కౌర్

**న్యూఢిల్లీ:** కర్ణిసింగ్ షూటింగ్ రేంజ్ వేదికగా జరుగుతున్న షూటింగ్ ప్రపంచ కప్ ట్రయల్స్ 1లో తెలంగాణ యువ షూటర్ ఇషా సింగ్ మెరిసింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ ట్రయల్స్‌లో ఒలింపియన్ ఇషా సత్తాచాటింది. తన గురికి తిరుగులేదని నిరూపిస్తూ ఈ యువ షూటర్ 35 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. పంజాబ్‌కు చెందిన సిమ్రన్ ప్రీత్ కౌర్‌బ్రార్ (36), ఒలింపిక్ డబుల్ మెడలిస్ట్ మనుభాకర్ (31) వరుసగా ఒకటి, మూడు స్థానాలు దక్కిం చుకున్నారు. మరోవైపు పురుషుల 10 మీటర్ల ఎయిర్‌రైఫిల్‌లో మహారాష్ట్ర షూటర్‌రుద్రాంక్ష్ పాటిల్, మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్‌లో సిఫ్ట్‌కౌర్ సమ్రా అగ్రస్థానాల్లో నిలిచారు.

# 'రంజీ'లో.. సౌరాష్ట్ర విఫలం
### 98 పరుగుల తేడాతో గుజరాత్ గెలుపు

**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ నాలుగో క్వార్టర్ ఫైనల్లో సౌరాష్ట్రపై గుజరాత్ ఇన్నింగ్స్ 98 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా సెమీస్‌కు అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో సౌరాష్ట్ర ప్లేయర్లు రెండు ఇన్నింగ్స్‌లో దారుణంగా విఫలమయ్యారు. తొలిఇన్నింగ్స్‌లో చిరాగ్‌జానీ(69), రెండో ఇన్నింగ్స్‌లో హార్విక్ దేశాయ్ (54) మాత్రమే అర్ధ సెంచరీలతో పర్వాలేదనిపించారు. ఈమ్యాచ్‌లో టీమిండియా నయావాల్ చతేశ్వర్ పుజారా రెండు ఇన్నింగ్స్‌ల్లో విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో 26 పరుగులు చేసిన పుజారా, రెండో ఇన్నింగ్స్‌లో 2 పరుగులకే ఔటయ్యాడు. ఇక మంగళవారం తొలుత బ్యాటింగ్ చేసిన సౌరాష్ట్ర 216 పరుగులకే ఆలౌటైంది. చింతన్‌గజా 4, జయ్‌మిత్ పటేల్, సిద్దార్థ్ దేశాయ్‌తలో 2, నగస్వల్లా, రవి బిష్ణోయ్ చెరోవికెట్ పడగొట్టారు. సౌరాష్ట్ర బ్యాటర్లలో చిరాగ్ జానీ హాఫ్ సెంచరీతో పర్వాలేదనిపించగా,




హార్విక్‌దేశాయ్(22), పుజారా, షెల్డన్‌జాక్సన్ (14), వసవద (39నాటౌట్), ధర్మేంద్రజడేజా (22), ఉనద్కత్ (14) రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం బరిలోకిదిగిన గుజరాత్ బ్యాటర్లు చెలరేగి ఆడారు. జయ్మీత్ పటేల్ (103), ఉర్విల్ పటేల్ (140) సెంచరీలతో కదంతొక్కగా, మనన్ హింగ్ రజియా (81) భారీఅర్ధ సెంచరీతో రాణించాడు. వీరికి తోడు రవి బిష్ణోయ్ (45), చింతన్ గజా (39), విశాల్ జేస్వాల్ (28), ప్రియాంక్ పంచల్ (25) ఓమోస్తరు స్కోర్లు చేయడంతో గుజరాత్ తొలి ఇన్నింగ్స్‌లో 511 పరుగుల భారీ స్కోర్ చేసింది. సౌరాష్ట్ర బౌలర్లలో ధర్మేంద్ర జడేజా ఐదు, చిరాగ్ జానీ 4, జయదేశ్ ఉనద్కత్ ఓ వికెట్ పడగొట్టారు. 295 పరుగులు వెనుకపడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన సౌరాష్ట్ర ఈ ఇన్నింగ్స్‌లో ఇంకా దారుణమైన ప్రదర్శన చేసింది. గుజరాత్ బౌలర్లు పిజడేజా (4 వికెట్లు), నగస్వల్లా (3), బిష్ణోయ్ (2), చింతన్ గజా (1) ధాటికి రెండో ఇన్నింగ్స్‌లో 197 పరుగులకే చాప చుట్టేసింది. ఫలితంగా గుజరాత్ ఇన్నింగ్స్ తేడాతో ఘన విజయం సాధించింది. సౌరాష్ట్ర సెకెండ్ ఇన్నింగ్స్‌లో హార్విక్ దేశాయ్ (54) టాప్ స్కోరర్గా నిలిచాడు. చిరాగ్ జానీ (26), షెల్డన్ జాక్సన్ (27), వసవద (11), డిజడేజా (19), ఉనద్కత్ (29) రెండంకెల స్కోర్లు చేశారు. మిగతా మూడు క్వార్టర్ ఫైనల్స్‌లో ముంబై, హర్యానా, విదర్భ, తమిళనాడు.. జమ్మూ అండ్ కశ్మీర్, కేరళ జట్లు తలపడుతున్నాయి.



## అంతర్జాతీయ క్రికెట్‌లో..
# సెంచరీల హీరోలు
### 100 సెంచరీలతో వరల్డ్ హీరో సచిన్
### రెండు, మూడు స్థానాల్లో కోహ్లీ, రోహిత్

**న్యూఢిల్లీ:** భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత్‌ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన మూడో వన్డేలో ఎన్నో రికార్డులను సృష్టించాడు. తన తుఫాన్ వన్డే సెంచరీ ద్వారా అనేక రికార్డులు బద్దలు కొట్టాడు. ద్రవిడ్ రికార్డును అధిగమించిన రోహిత్, 30 ఏళ్ల లోపు అత్యధిక సెంచరీలు చేసిన భారతీయ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన భారతదేశానికి విజయాన్ని అందించింది. రోహిత్ తనవన్డే కెరీర్‌లో 32వసెంచరీ సాధించాడు. అతను అంతర్జాతీయ క్రికెట్‌లో అనేక గొప్ప సెంచరీలు సాధించాడు. భారతదేశం తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన ముగ్గురు భారతీయ బ్యాట్స్‌మెన్ల జాబితాలో రోహిత్ ఒకడిగా చేరాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన భారత్ ప్లేయర్లలో సచిన్ టెండూల్కర్ తన పేరు లిఖించుకున్నాడు. ప్రపంచంలో 100 సెంచరీలు చేసిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ రికార్డును ఇప్పటివరకు ఎవరూ బద్దలు కొట్టలేకపోయారు. సచిన్ టెండూల్కర్ టెస్ట్, వన్డేలలో చాలా గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడాడు. విరాట్ కోహ్లీ 81 సెంచరీలు: ఈ జాబితాలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ రెండవ స్థానంలో ఉన్నాడు. అతను ఇప్పటివరకు తన కెరీర్‌లో భారతదేశం తరపున మొత్తం 81 అంతర్జాతీయ సెంచరీలు సాధించాడు. సచిన్ టెండూల్కర్ అత్యధిక సెంచరీల రికార్డును బద్దలు కొట్టగల ఏకైక బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ. అయితే, గత కొంతకాలంగా కోహ్లీ మంచి ఫామ్‌లో లేడు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు కొట్టిన టీమిండియా జాబితాలో కెప్టెన్ రోహిత్ శర్మ తదుపరి స్థానంలో ఉన్నాడు. ఇప్పటి వరకూ అతడు 49 సెంచరీలు చేశాడు. ఈ జాబితాలో టీమిండియా ప్రస్తుత టెస్ట్, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ మూడో స్థానానికి చేరుకున్నాడు. అతను భారతదేశం తరపున మొత్తం 49 సెంచరీలు చేశాడు. రోహిత్ ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో టెస్టులు, వన్డేలు, టీ20లతో సహా మొత్తం 49 సెంచరీలు సాధించాడు. ప్రత్యేకత ఏమిటంటే రోహిత్ శర్మ కూడా తన కెరీర్‌లో మూడు డబుల్ సెంచరీలు సాధించాడు. భారతదేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్ అతను. అతని ఈ రికార్డును ఎవరూ బద్దలు కొట్టలేకపోయారు.

# గుకేశ్‌కు షాక్
### ఫాబియానో చేతిలో ఓటమి

**న్యూఢిల్లీ:** భారత యువ గ్రాండ్ మాస్టర్, ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్‌కు ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ చెస్ టోర్నీలో షాక్ తగిలింది. వరుసగా రెండో క్వార్టర్స్ మ్యాచ్‌లోనూ అతడు అమెరికా ఆటగాడు ఫాబియానో కరువానా చేతిలో ఓడిపోయాడు. ఈ టోర్నీ బరిలో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో గుకేశ్ 18 ఎత్తుల్లో చిత్తయ్యాడు. టైటిల్ పోరు నుంచి నిష్క్రమించిన గుకేశ్. ఇక చివరి నాలుగు స్థానాల కోసం ఆడనున్నాడు. అంతకు ముందు ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ చెస్ టూర్‌లో క్వాలిఫయర్స్ చివరి మ్యాచ్‌లో స్టార్



ప్లేయర్ మాగ్నస్ కార్లసన్ చేతిలో ఓటమి పాలైనప్పటికీ గుకేశ్ ముందంజ వేశాడు. ఈ టోర్నీ మొత్తంలో 9 మ్యాచ్‌లు ఆడిన గుకేశ్ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోయాడు. ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించని భారత గ్రాండ్‌మాస్టర్ ఏడు మ్యాచ్‌లను డ్రా చేసుకొని మరో రెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలయ్యాడు. ఫలితంగా గుకేశ్ ఖాతాలో 3.5 పాయింట్లు చేరాయి. పది మంది ప్లేయర్లు పాల్గొంటున్న ఈ టోర్నీలో ఎనిమిదో స్థానంలో నిలవడం ద్వారా గుకేశ్ నాకౌట్లో అడుగుపెట్టాడు.

క్వాలిఫయింగ్ దశ ముగిసే సరికి ఫ్రాన్స్ గ్రాండ్‌మాస్టర్ అలిరెజా ఫిరౌజా, ఉజ్బేకిస్తాన్‌కు చెందిన జవోకిర్ సిందరోవ్ చెరో 6.5 పాయింట్లతో తొలి రెండు స్థానాల్లో నిలిచారు. అమెరికా గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరున (6 పాయింట్లు) మూడో స్థానం దక్కించుకోగా మాగ్నస్ కార్లసన్ (నార్వే), హికారు నకమురా (అమెరికా) చెరో 5.5 పాయింట్లతో వరుసగా నాలుగో, ఐదో స్థానాల్లో నిలిచారు. జర్మనీకి చెందిన విన్సెంట్ క్రైమెర్ 4 పాయింట్లతో ఆరవ ప్లేస్ దక్కించుకున్నాడు. ఉజ్బేకిస్తాన్‌కు చెందిన నొదిర్బెక్ అబ్దుసత్తోరోవ్, గుకేశ్ చెరో 3.5 పాయింట్లతో వరుసగా ఏడు, ఎనిమిదోస్థానాల్లో నిలిచారు.

## వాణిజ్యం

# రూ.9లక్షల కోట్లు ఇన్వెస్టర్లకు లాస్!

**ముంబై, ఫిబ్రవరి 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో వరుసగా ఐదో రోజూ సూచీలు భారీ నష్టాలు ఎదుర్కొన్నాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25శాతం టారిఫ్ విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడం, ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులూ ఉండవన్న ప్రకటనలు వాణిజ్య యుద్ధ భయాలను తీవ్రతరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో కూడా అమ్మకాలు వెల్లు వెత్తాయి. ఓ దశలో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర నష్ట పోగా, నిఫ్టీ 23వేల దిగువకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1080.20 పాయింట్ల నష్టంతో 76,293.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 309.80 పాయింట్లు నష్టపోయి 23,071.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 60పైసలు పెరిగి రూ.86.85 వద్ద ముగిసింది. ఒక్క భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లోనే ముగిసాయి. జొమాటో, టాటా స్టీల్, టాటామోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్‌ఇలో నమో దిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.9 లక్షల కోట్లు లావిరైరూ.408 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2932 డాలర్ల వద్ద కొన సాగింది. స్టీల్, అల్యూమినియంపై టారిఫ్ విధించడంతో పాటు రానున్న రెండ్రోజుల్లో తమపై సుంకాలువేస్తున్న వారిపై ప్రతీకార సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు వాణిజ్య భయాలను పెంచుతున్నాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు కొన సాగుతున్నాయి. ఫిబ్రవరి 10న కూడా రూ.2,463 వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయంగా రూపాయి మరింత బలహీన పడుతుండడం కూడా విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలకు ప్రధాన కారణంగా నిలుస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు.




## రాబడులపై భయాలు వద్దు: రాధికా గుప్తా

**ముంబై, ఫిబ్రవరి 11:** అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాల నడుమ స్టాక్ మార్కెట్లు గత కొన్ని రోజులుగా వరుసగా నష్టాల్లోకి జారుకుంటున్నాయి. దీంతో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సిప్‌ల రాబడులపై ఇన్వెస్టర్లలో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ విషయంపై సోషల్ మీడియా వేదికగా చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎడెల్వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా ఇన్వెస్టర్లకు కొన్ని విలువైన సూచనలు చేశారు. సిస్టమాటిక్ వెస్ట్‌మెంట్‌ప్లాన్‌లపై భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. మిడ్, స్మాల్ క్యాప్ సిప్‌లకు కేటాయింపుల్లో సమతౌల్యం పాటించాలని ఎక్స్ వేదికగా ఆమె సూచించారు. మిడ్, స్మాల్ క్యాప్ సిప్‌లలో పెట్టుబడి పెట్టేవారు ముఖ్యంగా ఈ కింద విషయాలను గుర్తుంచుకోవాలని రాధికా గుప్తా తెలిపారు. అందులో మొదటిది మిడ్, స్మాల్‌క్యాప్ సిప్‌లలో అనుగుణంగా ముఖ్యమన్నారు. మొత్తం పెట్టుబడుల్లో 30శాతం ఫ్లెక్సీక్యాప్ ఫండ్లలో పెట్టాలని సూచించింది. మార్కెట్లలో ఉంటే అస్థిరత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గుప్త అన్నారు. దీనికోసం ఓ ఉదాహరణను తెలిపారు. 2006 నుంచి 2013 వరకు రాబడుల్ని ఓసారి గుర్తించేంత ఆసక్తికరమైన రిటర్నులు ఉండవు. స్వల్పకాలంలో వచ్చేమార్కెట్ భయాలను పట్టించుకోవద్దని రాధిక.. సిప్‌లలో లాభాలు రావాలంటే దీర్ఘకాలం మదుపు చేయాలని సూచించారు. ఈ విషయంతో ఎవరూ రావాలంటే దీర్ఘకాలం మదుపు లాభాలు రావాలంటే ఈ విషయంతో ఎవరూ విభేదించలేరు. సిప్‌లలో మంచి రాబడులు రావాలంటే కనీసం 10 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువసంవత్సరాలు సహనంతో వేచిఉండాలి. మానుగత పెట్టుబడుల ప్రణాళిక అనేది సామాన్యులకు ఓ సాధారణ పొదుపు పెట్టుబడి సాధనం అని గుప్త అన్నారు. క్రమశిక్షణతో కూడిన ఈ దీర్ఘకాలిక వ్యూహాలపై దృష్టిసారిం చాలన్నారు. స్వల్పకాలిక ఆందోళనలతో భయపడుతున్నారు.



# రూ.2,600 కోట్ల ఐపిఒకు సడెన్ బ్రేక్..

**ముంబై, ఫిబ్రవరి 11:** ఇటీవలి కాలంలో ఐపీవోల మార్కెట్లో వస్తున్న కంపెనీల సంఖ్య కొంత నెమ్మదించింది. థర్డ్ పార్టీ లాజిస్టిక్స్ ప్రొవైడింగ్ కంపెనీ ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ త్వరలోనే దేశీయ స్టాక్ మార్కెట్లోకి తన ఐపీవోను తీసుకురావాలని ప్లాన్ చేసిన కంపెనీ, అకస్మాత్తుగా యూటర్న్ తీసుకుంది. కంపెనీ తన ఐపీవో ప్రణాళికను వెనక్కి తీసుకోవటంతో పాటు దాదాపు కంపెనీ నుంచి 500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. వాస్తవానికి కంపెనీ ఐపీవో కోసం దరఖాస్తుకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి డిసెంబర్ 2024లోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కంపెనీ తన ఖర్చులను తగ్గించుకోవటానికి ముఖ్య ప్రాధాన్యతను ఇవ్వటంతోనే ఐపీవోకు బ్రేక్ వేసినట్లు తెలుస్తోంది. కానీ కంపెనీ ఇందులో భాగంగా దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించాలని చూస్తోందని వెల్లడైంది. ఈ క్రమంలోనే కంపెనీహెచ్‌ఆర్ ఉద్యోగులకు ఫోన్ చేసి రాజీనామా చేయమని కోరినట్లు తేలింది. గురుగ్రామ్ కేంద్రంగా పని చేస్తున్న కంపెనీ తన ఐపీవో ప్రణాళికలో భాగంగా మూలధన అవసరాల కోసం దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.2,600 కోట్లను సమీకరించేందుకు ఐపీవోను ఫ్లోట్ చేసే ప్రణాళికతో ముందుకు వచ్చింది. కంపెనీ వ్యాపారం




ఇ-కామ్ ఎక్స్‌ప్రెస్ దేశంలో 3,000కి పైగా పిన్ కోడ్‌లను, 1,000 డెలివరీ సెంటర్లను మూసివేసిన సంగతి తెలిసిందే. కంపెనీ 20ప్రధానకేంద్రాల మూసివేత ప్రక్రియ కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా 27,000 కంటే ఎక్కువ పిన్‌కోడ్‌లకు డెలివరీలు చేయగలమని కంపెనీ చెబుతోంది. దీని ద్వారా జనాభాలోదాదాపు 97శాతం మందికిసేవలను అందిస్తున్నట్లు ఈలాజిస్టిక్స్ చెబుతోంది. దేశంలో ఇ-కామర్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న వేళ కంపెనీ సేవలకు డిమాండ్ పెరిగింది. వాస్తవానికి కంపెనీ 2022లో కూడా రూ.4860 కోట్ల ఐపీవోను ప్రారంభించటానికి సెబీ నుంచి అనుమతి పొందింది.

# పిఎఫ్ వడ్డీరేట్లపై కీలక సమీక్ష

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు గుడ్‌న్యూస్. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రావిడెంట్ ఫండ్ వడ్డీరేటు పెంపుపై ఫిబ్రవరి 28న జరగనున్న ఇపిఎఫ్ఒ బోర్డు సమావేశంలో చర్చించనున్నారు. మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. 2025 బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం అనేక ప్రకటనలు, హామీలు ఇచ్చింది. వీటిలో ముఖ్యమైంది రూ.12 లక్షల వరకు వార్షిక ఆదాయంపై పన్ను మినహాయింపు. ఇప్పుడు ప్రభుత్వం త్వరలోనే ఉద్యోగస్థులైన మధ్యతరగతి వారికి మరో గుడ్‌న్యూస్ చెప్పనుంది. పిఎఫ్ వడ్డీరేటును ప్రభుత్వం పెంచుతున్నట్లు అధికారిక వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రభుత్వం ప్రస్తుతం ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడంపై ఫోకస్ పెట్టింది. డిమాండ్, వినియోగాన్ని పెంచడం అవసరం ఉంటుంది. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని పెంచిన తర్వాత ఇప్పుడు పిఎఫ్ వడ్డీరేటును పెంచడాన్ని ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉంది. దీని వల్ల మధ్య తరగతి ఉద్యోగుల పిఎఫ్ పొదుపుపై ఎక్కువ రాబడి వస్తుంది. దీంతో వారు ఇతర ఖర్చులను కూడా పెంచుకోవచ్చు.



# రూ.6వేల కోట్లతో 'అదానీ హెల్త్ సిటీస్'


**ముంబై, ఫిబ్రవరి 11:** అదానీ గ్రూప్ రూ.6,000 కోట్లతో మౌలిక సదుపాయాల ప్రాజెక్టు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ముంబయి, అహ్మదాబాద్‌లో రెండు అత్యాధునిక 1,000 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల ఏర్పాటుకు సిద్ధమవుతున్నట్లు అదానీ గ్రూప్ ప్రదర్శన. మాయో క్లినిక్ సహకారం తీసుకోబోతున్నట్లు చెప్పింది. అన్ని సామాజిక ఆర్థిక నేపథ్యాలు కలిగిన ప్రజలకు సరసమైన, ప్రపంచ స్థాయి వైద్యాన్ని అందించే లక్ష ్యంతో వీటిని ఏర్పాటు చేసింది. నైపుణ్యాభివృద్ధిని అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ. మాయో క్లినిక్తో తమ భాగస్వామ్యం దేశంలో ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను పెంచడానికి సహాయపడుతుంది. అదానీ హెల్త్ సిటీస్ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయడానికి రూపొందించబడుతుందని చెప్పారు. అధిక నాణ్యత కలిగిన ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా పెట్టుకున్నట్లు చెప్పారు.



అదానీ హెల్త్ సిటీస్‌గా పిలుస్తున్న ఈ రెండు ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపస్‌లో 150 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 80 మందికి పైగా రెసిడెంట్ డాక్టర్లు, 40 మందికి పైగా ఫెలోషిప్ డాక్టర్లు పని చేస్తున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ క్యాంపస్‌లో మెడికల్ కాలేజీలతో సహా అధు నాతన వైద్య సదుపాయాలు అందిస్తారని తెలి పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బయో మెడికల్ ఇన్ఫర్మేటిక్స్, వైద్య రీసెర్చ్ వంటి అత్యాధునిక రంగాలపై దృష్టి సారించే ట్రాన్సి షనల్ కేర్ యూనిట్లు, రీసెర్చ్ సెంటర్లు కూడా ఈ క్యాంపస్‌లో ఉంటాయని చెప్పారు. ఆరోగ్య సంరక్షణ, విద్య,

# 10వేల కాగ్నిజెంట్ ఉద్యోగులు రాజీనామా

**ముంబై, ఫిబ్రవరి 11:** కరోనా లాక్ డౌన్ సమయంలో ఎంతో మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఈ ఉద్యోగాల కోత ఐటి పరిశ్రమను కూడా తాకింది. పరిస్థితులు కోవిడ్‌నుండి సాధారణ స్థాయికి వచ్చాక కూడా ఉద్యోగాల కోతలు వెంటాడుతూనే ఉన్నాయని తెలుస్తుంది. అంతేకాదు మరోవైపు గతఏడాది కాలంలో కాగ్నిజెంట్ టెక్నాలజీస్‌లో 10,000మందికి పైగా ఉద్యోగులు వారి ఉద్యోగాలకు రాజీనామా చేసినట్లు వెల్లడైంది. నివేదిక ప్రకారం, అమెరికాకు చెందిన కాగ్నిజెంట్ టెక్నా లజీ డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీని విడిచి పెట్టిన ఉద్యోగుల సంఖ్య 10,700 అని తెలిపింది. మరోవైపు కాగ్నిజెంట్ ఉద్యోగుల సంఖ్యను పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి కాగ్నిజెంట్ ఈ సంవత్సరం అంతా కొత్త ఉద్యోగులను నియమించుకుంటుందని ఓ ముఖ్య ఆర్థిక అధికారి తెలిపారు. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీలో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,36,800. గత 12 నెలల్లో పోల్చి చూస్తే కాగ్నిజెంట్ నుండి రాజీనామా చేసిన వారి సంఖ్య 15.9శాతం. అంతేకాదు కంపెనీ యుటిలైజేషన్ రేటు 2శాతం పాయింట్లు తగ్గి 82శాతానికి చేరుకుంది. అయితే, 2024 అంతటా యుటిలైజేషన్ మెరుగుదలలు బలంగా ఉన్నాయని యాజమాన్యం హైలైట్ చేసింది. కాగ్నిజెంట్ సీఈఓ రవి కుమార్ మాట్లాడుతూ, గతంలో కంపెనీని విడిచి పెట్టిన చాలా మంది ఉద్యోగులు తిరిగి కంపెనీకి వస్తున్నారని అన్నారు. గత ఏడాది 2024లోనే కాగ్నిజెంట్‌ను విడిచి పెట్టిన దాదాపు 13,000 మంది ఉద్యోగులు తిరిగి కంపెనీలో చేరారని ఆయన పేర్కొన్నారు. మరో 10,000 మంది కాగ్నిజెంట్‌లో మళ్ళీ చేరడానికి ఆసక్తిగా ఉన్నారని ఆయన చెప్పారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.